
భారతదేశ చరిత్ర

1. చారిత్రక ఆధారములు



1. భారతదేశ చరిత్రకు ముఖ్య ఆధారములు ఏవి ? **(1 . లిఖిత లేక వాఙ్మయ ఆధారములు 2. అలిఖిత లేక పురావస్తు ఆధారములు)**
2. ఆర్యుల తొలి చరిత్రను తెలుసుకొనుటకు ముఖ్య ఆధారము ఏది ? **(ఋగ్వేదము)**
3. చారిత్రక ప్రాధాన్యము గల గ్రంథములలో ముఖ్యమైనది ఏది? **(కౌటిల్యుని అర్థశాస్త్రము)**
4. భారతీయ చరిత్ర - సంస్కృతిని గూర్చి తెలుసుకొనుటకు సహాయపడిన ఆధారములలో రెండవ స్థానమును ఆక్రమించినది ఏమిటి ? **(పురావస్తు ఆధారములు)**
5. పురావస్తు ఆధారములను ఎన్ని రకాలుగా విభజించవచ్చు? అవి ఏవి? **(3 రకములు, అవి 1 శాసనములు 2 నాణెములు 3 చిహ్నములు లేక శిధిలములు)**
6. భారతదేశ చరిత్రకు ఆధారములయిన పురావస్తు ఆధారములలో ముఖ్యమైన శాసనములు ఏ భాషలయందు గలవు ? **(బ్రాహ్మీలిపి, ఖరోష్ఠిలిపి, పాళీభాష, సంస్కృతము, తమిళము, తెలుగు)**
7. చారిత్రక ఆధారములయిన శాసనములు ఎన్నిరకములు ? అవి ఏవి? **(రెండు అవి 1 స్వదేశీ శాసనములు 2 విదేశీ శాసనములు)**
8. స్వదేశీ శాసనములలో ప్రాచీనమయినవి ఏవి ? **(అశోకుని శిలా శాసనములు)**

9. శాసనముల వలె చరిత్రకు అమూల్యమయిన మరొక ఆధారములనదగినవి ఏవి ? (నాణెములు)

10. భారతదేశములో ఎవరితో నాణెముల యుగము ఆరంభమయినది ? (ఇండో బాక్ట్రియన్ గ్రీకు రాజులతో)

11. వేద కాలమున ఉపయోగించిన నాణెము లేవి ? (నిష్క, శతమాన, సువర్ణ, కార్షపన)

12. భారతదేశ చరిత్రకు ఆధారములయిన సుప్రసిద్ధ ఇతిహాసము లేవి ? (మహాభారతము, రామాయణము)

13. ఆర్యులు మన దేశమునకు ఎట్లు వలస వచ్చినారో తెలియజేయు శాసనము ఏది ? (బోగజ్ కోయీ శాసనము)

14. పురావస్తు సముదాయకములు ఏవి(భవన శిధిలములు, వాడిన పాత్ర సామగ్రులు, ఆయుధములు, శిల్పములు, చిత్రలేఖనము)

15. దక్షిణ భారతదేశమున ఆర్యుల సంస్కృతి వ్యాపించిన విధమును తెలియజేసినది ఏది ? (రామాయణము)

16. శాసనములను ముఖ్యముగా వేటిపైన చెక్కుదురు ? (రాళ్ళు, స్థంభములు, రాగి, ఇత్తడి లోహములు, గుహలపైన)

17. శాసనములు సాధారణముగా ఏ విషయములపై యుండెను ? (విజయ యాత్రలు, సంస్కరణలు మొ॥వి)

18. పూర్వం రాజులచే ముద్రింపబడిన నాణెములకు ఏఏ లోహములను ఉపయోగించినారు ? (బంగారము, వెండి, రాగి)

19. మొట్టమొదటగా నాణెముల ముద్రణ భారతదేశములో ఎప్పటి నుంచి వచ్చెను ? (అశోకుని తరువాత నుండి)

20. నాణెములను బట్టి ఏ కాలమునకు ఆ నాణెములు చెందినవో ఎలా చెప్పుదురు ? (నాణెముపై ఉన్న భాష, లిపి, స్వరూపములను బట్టి)

21. నాణెము యొక్క స్వరూపము, లోహము, కళను బట్టి ఏమి తెలుసుకోవచ్చును ? (ఆనాటి ఆర్థిక పరిస్థితులు)

22. చరిత్ర యొక్క పూర్వ యుగమును ఏ విధముగా కనుగొనుట జరిగినది? (పురావస్తు సంపదను బట్టి)

23. ఏఏ పీటకములను త్రిపీటకములు అందురు ? (వినయ, సుత్త, అభిదమ్మ)

24. ముద్రారాక్షసము అనే నాటకము ఎవరిచే రచించబడెను ? (విశాఖదత్తుడు)

25. భారతదేశము వివిధ జాతుల చోద్యమైన ప్రదర్శనశాల అని ఏ చరిత్రకారుడు అన్నాడు (వి.ఎ. స్మిత్)

26. రెండవ చంద్రగుప్తుని కాలంలో భారతదేశాన్ని సందర్శించి చైనా యాత్రికుడు ఎవరు ? (ఫాహియాన్)

27. విష్ణు పురాణము ఏ రాజుల చరిత్రను తెలియజేయును (మౌర్య)

28. కళింగ చక్రవర్తి అయిన ఖారవేలుని విజయములను సూచించు శాసనము (హతిగుంఫా శాసనము)

29. వేద సాహిత్యంలో ప్రఖ్యాతి గాంచిన నాలుగు వేదములు (ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణవేదము)

30. భారతదేశాన్ని ఏ పర్వత శ్రేణులు ఉత్తర, దక్షిణ భారతములుగా విభజించినవి ? (వింధ్య)

2. చరిత్ర పూర్వ యుగము (క్రీ.పూ.3000 వరకు)

1. చారిత్రక యుగము అనగా ఏమి? (మానవుడు లిపి కనిపెట్టిన తరువాతి కాలం)

2. చరిత్ర పూర్వ యుగం అంటే ఏమిటి ? (మానవుడు లిపి కనిపెట్టటానికి ముందున్న కాలం)

3. చారిత్రక యుగం అని ఏ కాలాన్ని అంటారు? (5000 క్రీ.పూ. నుండి నేటి వరకు)

4. పూర్వ చారిత్రక యుగం అని ఏ కాలాన్ని అంటారు ? (క్రీ.పూ. 5000 సంవత్సరముల ముందున్న కాలం)

5. భారతదేశ చరిత్రలో సింధు నాగరికతకు ముందున్న కాలాన్ని ఏమందురు. ? (చరిత్ర పూర్వయుగం)

6. భారతదేశ చరిత్రలో సింధు నాగరికతకు తరవాత కాలాన్ని ఏమందురు? (చారిత్రక యుగం)

7. చరిత్ర పూర్వయుగమును ఎన్ని రకములుగా విభజించుట జరిగినది ? (శిలాయుగము, లోహయుగము)

8. శిలా యుగమును మరల ఏ విధముగా అభివర్ణించిరి ? (పాతరాతియుగము, సూక్ష్మరాతియుగం, నవీన శిలాయుగం)

9. శిలా యుగము అంటే ఎమిటి ? (మానవుడు రాతి పనిముట్లు వాడిన కాలం)

10. పాతరాతి యుగమునకు సంబంధించిన నిదర్శనం ఎక్కడ కనపడినది? (కర్నూలు, రాయఘడ్ నందలి సింగ్యపూర్ గుహలలో)

11. పాతరాతియుగమునకు సంబంధించినవారు ఏ జాతికి చెందినవారు (నీగ్రో జాతివారు)

12. పాత రాతి యుగంలో మానవుడు వాడిన పనిముట్లు ఏవి ? (గులకరాళ్ళు, రాతి గొడ్డళ్ళు, గీకుడు రాళ్ళు)

13. పాతరాతి యుగంలో మానవుని ఆహారమేమిటి ? (పండ్లు, కాయలు, కందమూలాలు, పక్షులమాంసము)

14. ప్రాచీన శిలాయుగం అని ఏ కాలాన్ని అంటారు ? **(క్రీ.పూ. 50,000 - క్రీ.పూ. 25,000)**

15. నవీన శిలాయుగం అని ఏ కాలాన్ని అంటారు ? **(క్రీ.పూ. 8000 - 500)**

16. లోహయుగం అని ఏకాలాన్ని అంటారు ? **(క్రీ.పూ. 5000 - 500)**

17. రాగి, కంచుయుగం అని ఏకాలాన్ని అంటారు ? **(క్రీ.పూ. 5000-1000)**

18. మధ్యశిలాయుగం అని ఏకాలాన్ని అంటారు ? **(క్రీ.పూ. 10,000 - 8000)**

19. సూక్ష్మరాతియుగమునకు గల మరొక పేరు ఏమిటి ? **(మధ్యశిలాయుగం)**

20. మధ్యరాతి యుగములో మానవుడు ఉపయోగించిన పరికరములు ఏవి?

(మొనతేలిన రాతి ముక్కలను, ఎముకలకు, కర్రలకు అమర్చి గొడ్డళ్ళుగా, ఈటెలుగా ఉపయోగించుట)

21. మధ్యరాతియుగ ప్రజల ఆభరణములేవి ? **(దంతములు, గవ్వలతో చేసిన పూసలు)**

22. మత విశ్వాసములు మొట్టమొదటి సారిగా ఎప్పుడు ఏర్పడినవి అని చెప్పుదురు ? **(మధ్యశిలాయుగ కాలమున)**

23. నవీన శిలాయుగమునకు గల మరొక పేరు ఏమి ? **(కొత్త రాతియుగము)**

24. పితృదేవతారాధన ఏ కాలమునందు ప్రారంభమైనది ? **(కొత్తరాతి యుగ కాలము)**

25. లోహ యుగమునకు గల మరియొక పేరు ఏమిటి ? **(తామ్రశిలాయుగము)**

26. తామ్రశిలాయుగ స్థావరములు ఎక్కడ లభించినవి ?

(తీహర్(రాజస్తాన్), నగ్ద(చెంబల్ నదీ ప్రాంతము), నవదలోలి(నర్మదా నదివద్ద), నాసిక్, గోదావరిప్రాంతము)

27. మానవుడు జంతువులను మచ్చిక చేయడం ఎప్పుడు ప్రారంభించాడు? **(మధ్యరాతియుగంలో)**

28. మానవుడు ప్రప్రథమంగా మచ్చిక చేసిన జంతువు ఏది ? **(కుక్క)**

29. నవీన శాలా యుగంలో మానవుడు ఉపయోగించిన పనిముట్లు ఏవి?**(నునుపుగా, పదునుగా నాగరికంగా ఉన్న రాతి పనిముట్లు)**

30. నేటి మానవుని నాగరికతా లక్షణాలన్నీ ఎప్పుడు ప్రారంభమైనవి ? **(నవీన శిలాయుగంలో)**

31. మానవుడు వ్యవసాయం చేయటం, వస్త్రాలను నేయటం, కుమ్మరిసారెపై కుండలు చేయటం ఎప్పుడు ప్రారంభించాడు? **(నవీన శిలాయుగంలో)**

32. మానవుడు రాతి పనిముట్లకు బదులు లోహంతో చేసిన పనిముట్లను ఎక్కువగా వాడిన కాలం ఏది?**(లోహయుగం)**

33. మానవుడు మొట్టమొదట ఉపయోగించిన లోహమేది ? **(రాగి)**

34. ఏ లోహం వాడుకతో మానవ నాగరికత ఉచ్ఛదశకు చేరింది ? **(ఇనుము)**

35. దక్షిణ భారతదేశంలోని నవీన శిలాయుగం మానవులు మరణించిన వారికి పెద్ద పెద్ద బండలతో నిర్మించిన సమాధులను ఏ మందురు? **(రాక్షస గుళ్ళు)**

36. భారత దేశంలో మానవుని ఉనికిని సూచించే అతి పురాతన ప్రాంతమేది? **(శివాలిక్ పర్వత ప్రాంతము)**

37. మానవుడు లోహ పరికరాలను మొట్టమొదటగా ఏపని చేసేందుకు ఉపయోగించాడు ? **(అడవులు నరకటానికి)**

38. నవీన శిలాయుగం నిర్మాతలైన మానవులు ఏ జాతికి చెందినవారు ? **(ఆస్ట్రలాయిడ్)**

39. మానవుడు మచ్చిక చేసిన జంతువుల వరుస క్రమం ఏది? **(కుక్క, మేక, ఆవు,ఎద్దు,గాడిద, గుర్రం)**

40. ప్రాచీన శిలాయుగంలో మానవుడు పనిముట్లను తయారు చేసేందుకు ఉపయోగించిన రాయి ఏది? **(క్వార్ట్‌జైట్)**

41. ప్రాచీన శిలాయుగపు పనిముట్లు లభ్యమైన ప్రాంతం ఏది ? **(పాకిస్తాన్‌లోని సోన్ నదీలోయ ప్రాంతం)**

42. అతి ప్రాచీన శిలాయుగం సాధారణంగా ఏ యుగానికి చెందినదిగా భూగోళ శాస్త్రవేత్తలు భావిస్తారు? **(మంచు యుగం)**

43. ప్రాచీన, మధ్య, నవీనశిలాయుగపు నాటి అవశేషాలు ఒకే చోట సేకరించబడినది ఎక్కడ ? **(వింధ్య పర్వత శ్రేణులలోని భేలన్ లోయ)**

44. యజమాని మరణానంతరం అతడితోపాటు పెంపుడు కుక్కను కూడ పాతిపెట్టినట్లుగా దొరికిన సమాధులు ఏ కాలం నాటివి ? **(నవీన శిలా యుగం)**

45. నవీన శిలాయుగంలో ధాన్యం పండించారనడానికి చిహ్నాలు ఎక్కడ లభ్యమైనాయి ? **(అలహాబాద్ ప్రాంతం)**

46. ఆంధ్రప్రదేశ్‌లో నవీన శిలాయుగపు నాగరికతకు సంబంధించిన పనిముట్లు దొరికిన సుప్రసిద్ధ స్థలాల ఏవి? **(పిక్లీహిల్, ఉట్నూర్)**

47. ప్రాచీన శిలాయుగపు మానవుడు ఏ జాతివాడు ? **(నీగ్రిటోజాతి)**

48. మధ్యయుగపు మానవుడు ఏ జాతికి చెందినవాడు ? **(హెవెంట్ జాతి)**

49. మానవుడు స్థిర జీవనం ప్రారంభించిన కాలం ఏది? **(నవీన శిలాయుగం)**

50. నవీన శిలాయుగపు మానవుడు ఏ జాతివాడు ? **(ద్రావిడ జాతి)**

51. ఆదిమ మానవుడు విపరీతంగా దేనికి భయపడేవాడు? **(ఉరుములు, మెరుపులకు)**

52. మానవుని జీవన గమనంలో విప్లవాత్మకమైన తొలి మలుపు ఏది ? **(నిప్పును కనుగొనడం)**

53. భారతదేశంలో మొదట నివసించిన ఆదిమ మానవులు ఎవరు ? **(నీగ్రిటోలు)**

54. ఉత్తర భారతదేశములో నవీన శిలాయుగము అనంతరము వాడుకలోనికి వచ్చిన లోహముల ఏవి? **(రాగి, తరవాత ఇనుము.)**

55. నవీన శిలాయుగపు గొడ్డళ్ళు లభ్యమైన బూర్జహమ్ ఎక్కడ కలదు ? **(కాశ్మీర్ లోయలో శ్రీనగర్ కు 40 కి.మీ. దూరంలో)**

56. మెడిటరేనియన్‌జాతికి చెందినవారు ఎవరు ? **(ద్రావిడులు)**

57. భారతదేశములో దేవాలయ నిర్మాణానికి పునాదులు వేసిన వారెవరు ? **(ద్రావిడులు)**

58. పురావస్తు శాఖను రూపొందించిన వ్యక్తి ఎవరు ? **(లార్డ్ కర్జన్)**

59. ద్రావిడ నాగరికత ప్రధానంగా ఏ నాగరికత ? **(పట్టణ నాగరికత)**

60 ద్రావిడ కుటుంబంలో పెద్ద ఎవరు ? **(తల్లి)**

61. ద్రావిడుల ప్రధాన వృత్తి ఏది ? **(వ్యవసాయము)**

62. భారతదేశానికి నిజమైన నాగరికత, సంస్కృతి ఎవరిద్వారా లభించాయని భావిస్తున్నారు? **(ద్రావిడులు)**

63. ద్రావిడ భాషలు అనగా ఏవి ? **(తెలుగు,కన్నడ, తమిళ, మళయాళ భాషలు)**

64. మన దేశమునకు వలస వచ్చిన జాతులలో నాగరీకులు ఎవరు ? **(ద్రావిడులు)**

65. ద్రావిడులు ప్రథమ నివాస స్థలము ఏదని ప్రధానంగా భావించబడుచున్నది? **(మధ్యధరా సముద్ర ప్రాంతము)**

66. ద్రావిడులు దేనియందు కడు నేర్పరులుగా భావించబడుచున్నారు ? **(నౌకా నిర్మాణము)**

67. ద్రావిడుల ముఖ్య ఎగుమతులు లేవి ? **(నూలుబట్టలు, కలప, చందనము)**

68. ద్రావిడులు ఏఏదేశములతో వర్తక వాణిజ్యములు నడిపేవారు ? **(ఈజిప్టు, రోమ్, పర్షియా, బాబిలోనియా)**

69. ద్రావిడుల ముఖ్య పరిశ్రమలు ఏవి ? **(చేనేత పరిశ్రమ, కుండలు చేయుట)**

70. ద్రావిడులు ఎలా నివసించేవారు ? **(తెగలుగా)**

71. ద్రావిడుల ముఖ్య దుస్తులేవి ? **(ధోవతి, తలపాగ,లేక ఉత్తరీయము, శాలువా)**

72. ద్రావిడుల ముఖ్య ఆయుధము లేవి ? **(కత్తి, ఈటె, బాణము)**

73. ద్రావిడుల శిల్ప కళకు నిదర్శనము లేవి? **(ఆ కాలపు మట్టిపాత్రలపై గల కళ)**

74. ద్రావిడుల ప్రధాన దైవములు ఎవరు ? **(ఆదిశక్తి, శివుడు, భూతములు)**

75. దేవతల తృప్తి కొరకు నరబలులిచ్చెడి ఆచారమే సంస్కృతి యందు గలదు ? **(ద్రావిడ సంస్కృతి)**

76. ద్రావిడ భాష యొక్క లిపి ఏదేశం నందు ఉద్భవించినదని చరిత్రకారుల అభిప్రాయం ? **(సుమేరు)**

77. ద్రావిడ భాషలకు ఏ భాషలకు సంబంధము కలదు ? **(సింధియా)**

78. నేడు మన మతమునందు గల పెక్కు లక్షణములు ఎవరివని చెప్పవచ్చు ? **(ద్రావిడులు)**

79. హిందూమతం ఏఏ సంస్కృతుల సమ్మేళనం ? **(ఆర్య, ద్రావిడ)**

80. ద్రావిడ చిహ్నములు ఎక్కడ కన్పించినవని పండితుల అభిప్రాయము? **(వేదకాలపు సంస్కృతములో)**

3. సింధు నాగరికత యుగము (క్రీపూ.3000 - 1500)

1. మన దేశంలో అతిపురాతన నాగరికత ఏది ? **(సింధు నాగరికత)**
2. సింధూ నాగరికత ఏ కాలమునకు చెందినది ? **(తామ్ర శిలాయుగము)**
3. సింధూ నాగరికత బయల్పడిన ముఖ్య ప్రాంతములు ఏవి ? **(హరప్పా, మొహంజోదారో)**
4. తొలిసారిగా సింధునదీ ప్రాంతంలో త్రవ్వకాలకు నిర్వహణ భాధ్యత వహించిన పురావస్తు శాఖ డైరెక్టరుఎవరు? **(సర్ జాన్ మార్షల్)**
5. సింధు నాగరికత విలసిల్లిన కాలము ఏది ? **(క్రీ.పూ. 2800 - 2200)**
6. సింధులోయ నాగరికత శిధిలాలను ఎప్పుడు కనుగొన్నారు ? **(1921 లో)**
7. ప్రధానంగా సింధు ప్రజల నాగరికత ఏది ? **(పట్టణ నాగరికత)**
8. సింధు నాగరికత నిర్మాతలుగా భావించబడిన జాతి ఏది ? **(మధ్యధరా జాతి)**
9. సింధు నాగరికతకు మరొక పేరేమిటి ? **(హరప్పా నాగరికత)**
10. సింధు నాగరికత అవశేషాలను ఎన్ని ప్రదేశాలలో గుర్తించారు ? **(250 పైగా ప్రదేశాలలో)**
11. సింధు నాగరికతకు సమకాలీనమైన నాగరికతలు ఏవి ? **(అస్సీరియో, బాబిలోనియా, ఈజిప్టు నాగరికతలు)**
12. హరప్పా సంస్కృతి యొక్క ప్రత్యేకత ఏమిటి ? **(పటిష్టమైన పట్టణ ప్రణాళిక)**
13. సింధూ నాగరికత ప్రదేశాలలో పట్టణాలు ఎన్ని ? అవి ఏవి? **(ఆరు. అవి 1, హరప్పా 2. మొహంజొదారో, 3.చాన్హు దారో, 4. లోథల్ 5.కలిబంగన్ 6. బన్వారీ)**
14. హరప్పా నగరాలలో నిర్మించబడిన ఇళ్ళ ప్రత్యేకత ఏమిటి ? **(రోడ్డుకు ఒకవైపే వరుసగా పేర్చబడినట్లు నిర్మించడం)**
15. పాకిస్థానులోని పశ్చిమ పంజాబు రాష్ట్రంలోని మాంటిగోమరీ జిల్లాలో ఉన్న నగరం ఏది ? **(హరప్పా)**
16. భారత ఉపఖండంలో అతిపురాతన నగరాలేవి ? **(హరప్పా, మొహంజదారో)**
17. మొహంజదారో ఎక్కడ ఉంది ? **(పాకిస్థాన్‌లోని సింధు రాష్ట్రంలోని లార్ఖానా జిల్లాలో)**
18. హరప్పా, మొహంజదారోలు ఏ నది ఒడ్డున ఉన్నాయి ? **(సింధు నది)**
19. హరప్పా, మొహంజదారోలు ఎప్పుడు శిధిలమైనవి ? **(క్రీ.పూ. 1750 నాటికి)**
20. సింధు నాగరికత వ్యాపించిన ప్రదేశం వైశాల్యం ఎంత ? **(12 లక్షల 99 వేల 600 చ.కి.మి.)**
21. సింధు ప్రజలు వ్యవసాయమునకు ఉపయోగించు జంతువు ఏది ? **(ఎద్దు)**
22. సింధు నాగరికత వ్యాపించిన ప్రదేశానికి ఉత్తర, దక్షిణ సరిహద్దులు ఏవి? **(జమ్మూ, నర్మదానది)**
23. సింధునాగరికత వ్యాపించిన ప్రదేశానికి తూర్పు, పశ్చిమ సరిహద్దులు ఏవి ? **(మీరట్, బెలూచిస్థాన్ లోని మక్రాన్.)**
24. శుభ్రతకు, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిన ప్రాచీన నాగరికత ఏది ? **(సింధు నాగరికత)**
25. సింధు ప్రజలకు తెలిసిన లోహాలేవి ? **(రాగి, వెండి, బంగారము)**
26. సింధు ప్రజలకు ఏ లోహం తెలియదు ? **(ఇనుము)**
27. సింధు ప్రజల ప్రధాన ఆహారపంటలేవి ? **(గోధుమ, బార్లీ,వరి)**
28. అతి తూర్పున ఉన్న హరప్పానాగరికత గల ప్రదేశము ఏది? **(అలంఘీర్ పూర్)**
29. అతి పశ్చిమాన ఉన్న హరప్పా నాగరికత గల ప్రదేశము ఏది ? **(సుట్ కోజెండర్)**
30. అతి ఉత్తరాన ఉన్న హరప్పా నాగరికత గల ప్రాంతమేది ? **(మాండా)**
31. అతి దక్షిణాన ఉన్న హరప్పా నాగరికత గల ప్రాంతమేది ? **(దైమాబాద్)**
32. మొహంజదారో అంటే ఏమిటి? **(మృత్యు దిబ్బ)**
33. ఏ సింధూలోయ పట్టణం చాలాసార్లు సింధునది వరదల్లో మునిగినట్లు దాని శిధిలాలను బట్టి తెలుస్తుంది? **(మొహంజదారో)**
34. సింధూ నాగరికత గల పట్టణాలలో అతి విశాలమైన పట్టణం ఏది ? **(హరప్పా)**
35. సింధూ ప్రజలు వరి పండించినట్లు ఏఏ సింధూలోయ పట్టణ శిధిలాల వల్ల తెలుస్తుంది ? **(లోథలు, రంగపూర్)**

36. ఏ సింధూనాగరికత పట్టణంలో త్రాసు లభించింది ? **(లోథల్)**

37. ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌కు సమీపంలో గల సింధూ నాగరికత ప్రదేశం ఏది ? **(అలంఘీర్ పూర్)**

38. సింధూ నాగరికత కాలంలో ప్రధాన రేవు పట్టణం ఏది ? **(లోథల్)**

39. మెసపొటేమియా, హరప్పాల మధ్యగల వర్తక కేంద్రమేది ? దాని ప్రస్తుత నామం ఏమిటి ? **(డిల్‌మూన్) (ప్రస్తుతం - బహ్రైన్)**

40. సింధూ ప్రజల ముఖ్యవృత్తి ఏమిటి ? **(వ్యవసాయము)**

41. సింధూనాగరికత గల పట్టణాలలో అత్యాశ్చర్యకరమైన విషయం ఏమిటి ? **(భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ)**

42. హరప్పా కాలంనాటి ముద్రలు ఎన్ని లభించాయి ? **(రెండు వేలకు పైగా)**

43. సింధూ లోయలో లభించిన ముద్రలు మీద ఏ జంతువుల బొమ్మలున్నాయి? **(ఎద్దు, గేదె, పులి, మేక, ఏనుగు, ఖడ్గమృగం)**

44. సింధూ ప్రజలు పూజించే దేవతలు ఎవరు ? **(మాతృదేవత, పశుపతి మహాదేవుడు)**

45. సింధూ ప్రజలు మరణించిన వారిని ఏమి చేసేవారు ? **(దహనం లేదా పాతి పెట్టడం)**

46. సింధూ ప్రజలు పూజించిన పక్షి ఏది? **(పావురం)**

47. స్వస్తిక్ గుర్తు ఏ నాగరికతకు చెందినది ? **(సింధూనాగరికత)**

48. సింధు ప్రజల నిర్మాణాలలో సాటిలేనిది ఏది? **(స్నానవాటిక)**

49. సింధు ప్రజల లిపి ఏది? **(బొమ్మల లిపి)**

50. సింధూ ప్రజల లిపి ఏ వైపు నుండి ఏ వైపుకు వ్రాసేవారు ? **(కుడి నుండి ఎడమకు తిరిగి ఎడమ నుండి కుడికి)**

51. సింధూ నాగరికతలో తూర్పు దక్షిణ వీధులను కలిపే కూడలిని ఏమందురు? **(ఆక్స్‌ఫర్డ్ సర్కస్)**

52. హరప్పా నిర్మాణాలలో ఉపయోగించిన పదార్థం ఏది ? **(మట్టి మోర్టర్)**

53. సింధూలోయ నాగరికత శిథిలాలు స్పష్టముగా వ్యక్తము చేయునది ఏమి? **(వెట్టి చాకిరీ గురించి)**

54. సింధు ప్రజల కుండలు ఏ రంగులో వేయబడినవి ? **(పసుపు, నలుపు, ఎరుపు రంగులలో)**

55. సింధూ ప్రజలకు తెలియని జంతువు ఏది ? **(గుర్రం)**

56. సింధూ నాగరికత కాలపు ప్రభుత్వము ఏది? **(ఏకస్వామ్య మతాధిపత్యం)**

57. కాలిబంగన్ అంటే ఏమిటి ? **(నల్ల గాజులు)**

58. హరప్పా, మొహంజోదారోలు ఎప్పుడు శిథిలమైనవి ? **(క్రీ.పూ. 1750 నాటికి)**

59.' నేసిన గుడ్డముక్క' సింధూలోయ ఏ ప్రదేశంలో లభించినది ? **(మొహంజొదారోలో)**

60. సింధూ ప్రజలు వ్యవసాయానికి నాగలి వాడినట్లు ఏ సింధూలోయ పట్టణ శిథిలాలను బట్టి తెలుస్తుంది ? **(కాలిబంగన్)**

61. మొహంజొదారో యందలి పౌరులు ఎన్ని జాతుల వారు ? **(నాలుగు)**

62. మొహంజొదారో నగరమందు గల స్నానాగార వైశాల్యమెంత ? **(11,440 చ.అ)**

66. సింధూ నాగరికతా కాలంలో భారతదేశం నుండి ఎగుమతి చేయబడిన వస్త్రాలమూట లభించిన పశ్చిమ ఆసియాలోని ప్రదేశంఏది? **(ఉమ్మా)**

67. సింధూ కాలం నాటి ఏ ప్రాంతంలో మట్టతాయెత్తు, ఓడ బొమ్మ, పాత్ర చిత్రించిన ముద్ర లభించినాయి? **(మొహంజోదారో)**

68. సింధూలోయ నుండి మెసపొటేమియాకు నూలు వస్త్రాలు ఎగుమతి అయిన వనేందుకు ఆధారమేది? **(సమీర్ లో లభించిన హరప్పా ముద్రగల నూలు గుడ్డ.)**

69. హరప్పాలిపి లో ఎన్ని గుర్తులున్నాయి ? **(400)**

70. మొహంజోదారోలో వీధుల వెడల్పు ఎంత ? **(135 అడుగుల నుండి 83 అడుగుల వరకు)**

71. లోథాల్ రేవు పట్టణం ఏ ఆకారంలో ఉంటుంది ? **(విస్తీర్ణమైన చతురస్రాకారంలో)**

72. హరప్పా ప్రజల ఆరాధనా స్వభావము గురించి ఇప్పటికీ నిర్ధారణ కాని విషయం ఏది ?(ప్రకృతి శక్తుల ఆరాధన గురించి)
73. హరప్పా పై పొరల్లో ఎక్కువగా కనుగొనబడిన కళాసాధనాలు ఏవి ? **(బీటుతో చేయబడిన సాధనాలు)**
74. సింధూ సంస్కృతికి, ఇతర సుమేరియన్ సంస్కృతులకు మౌలికంగా గోచరించే వైవిధ్యం దేనిలో ? **(మత, మృత సంస్కారాలు గురించి)**
75. పూర్వ హరప్పా సంస్కృతికి సంబంధించిన ఆధారాలు లభ్యమయినది ఎక్కడ ? **(గుజరాత్‌లోని ఘల్వర్ జిల్లాలోని రంగాపూర్ వద్ద)**
76. మొహంజోదారో త్రవ్వకములు ఎవరి నేతృత్వములో నిర్వహింపబడెను? **(డా॥ D.R బెనర్జీ)**
77. సింధూలోయ ప్రజలను ఎవరు పరిపాలించెడి వారు? **(ఎక్కువగా వర్తకులు)**
78. సింధూ ప్రజలుపయోగించిన ఆయుధములేవి ? **(గొడ్డలి , ఈటె, బాకు, బడిసె, విల్లంబులు)**
79. సింధూ ప్రజల వినోదము లేవి ? **(సంగీతము, నాట్యము, వేట, పాచికలాట,చదరంగము, ఎద్దులపోట్లాట)**
80. సింధూ ప్రజల పిల్లల ఆట వస్తువు లేవి ? **(ఈలలు, గిలకలు, బండ్లు, జంతువుల బొమ్మలు, మనుషుల బొమ్మలు)**

4. వేదయుగం (క్రీ.పూ. 1500 - 600)

1. వేదములెన్ని అవి ఏవి? **(4. అవి 1. ఋగ్వేదము 2. యజుర్వేదము 3. సామవేదము 4. అధర్వణవేదము)**
2. వేదాలు ఎవరి పవిత్ర గ్రంథాలు ? **(హిందువుల)**
3. వేదయుగాన్ని ఎన్ని భాగాలుగా విభజించారు ? అవి ఏవి? **(2 అవి 1, ఋగ్వేదయుగం 2 ఋగ్వేదానంతర యుగం లేదా ఇతిహాసయుగం**
4. వేదాలలో అతి పురాతన గ్రంథమేది ? **(ఋగ్వేదము)**
5. ఋగ్వేద కాలం ఏది ? **(క్రీ. పూ. 1600 నుండి 1000 వరకు)**
6. ఇతిహాసయుగ కాలం ఏది ? **(క్రీ.పూ. 1000 నుండి 600 వరకు)**
7. భారత యుద్ధం ఎప్పుడు జరిగింది ? **(క్రీ.పూ. 950 లో)**
8. ఋగ్వేదమునందు ఎన్ని మంత్రములు కలవు? **(1071)**
9. శ్రావ్యమయిన స్వర సంకలనమునకు రూపొందించబడిన వేదము ఏది ? **(సామవేదము)**
10. మంత్ర తంత్రములకు, మానవాతీత శక్తులకు సంబంధించిన వేదము ఏది ? **(అధర్వణ వేదము)**
11. ఋగ్వేద ఆర్యనాగరికత ముఖ్య లక్షణము ఏది ? **(గ్రామీణ నాగరికత)**
12. ఋగ్వేద కాలమునాటి ఆర్యుల ప్రధాన దైవము ఏది ? **(ఇంద్రుడు)**
13. ఋగ్వేదకాలమునాటి ప్రసిద్ధి చెందిన కవయిత్రులు ఎవరు ? **(గార్గి లోపాముద్ర)**
14. ఋగ్వేద ఆర్య నాగరికత కాలమునాటి సమాజవ్యవస్థ ఏది? **(పితృస్వామిక వ్యవస్థ)**
15. వేదకాలములో వ్యాపారము ఏ పద్ధతిలో నడచుచుండెడిది ? **(వస్తు మార్పిడి పద్ధతి)**
16. వస్తుమార్పిడి పద్ధతిలో ఆర్యులు ఉపయోగించు సాధనములు ఏవి ? **(బంగారము మరియు ఆవు)**
17. ఋగ్వేద ఆర్యులు రాజులకు చెల్లించే పన్నును ఏమందురు ? **(బలి)**
18."రాజే దైవాంశ సంభూతుడు'' అనే సిద్ధాంతము ఎప్పుడు ప్రచారములోనికి వచ్చెను ? **(ఇతిహాస లేక మలి వేదకాల ఆర్య నాగరికత కాలంలో)**
19. ఆర్యులు అంటే అర్థం ఏమిటి ? **(పూజ్యులు)**
20. ఆర్యులు ఎవరితో యుద్ధం చేయవలసి వచ్చింది ? **(దస్యులతో)**
21. ఆర్యులు మొట్టమొదట ఎక్కడ స్థిర పడ్డారు ? **(సప్త, సింధూ ప్రాంతంలో లేదా పంజాబులో)**
22. ఆర్యుల సాంఘిక వ్యవస్థకు ప్రాథమిక ప్రమాణమేది ? **(కుటుంబం)**
23. ఋగ్వేదకాలంనాటి ఆర్యుల ప్రధాన వినోద కాలక్షేపం ఏది ? **(రథాల పందెములు)**
24. 'పురుష సూక్తం' ఏ వేదంలో ఉన్నది ? **(ఋగ్వేదంలో)**

25. 'చాతుర్వర్ణ వ్యవస్థ' ప్రప్రథమంగా ఏ వేదంలో పేర్కొనబడింది ? **(ఋగ్వేదంలో)**
26. ఋగ్వేద కాలంలో రాజుకు సలహాలనిచ్చే ప్రజా సభలను ఏమనేవారు ? **(సమితి, సభ)**
27. ఋగ్వేద కాలంలో గణ నాయకుని ఏమనేవారు ? **(రాజన్)**
28. ఋగ్వేద కాలంలో ప్రసిద్ధి చెందిన యుద్ధం ఏది ? **(దశరాజ యుద్ధం)**
29. ఋగ్వేద కాలంలో రాజు యొక్క ప్రధాన సలహాదారులు ఎవరు ? **(పురోహితుడు, సేనాని, గ్రామణి)**
30. వేద కాలంలో పవిత్రమైన పానీయం ఏది ? **(సోమరసం)**
31. ఋగ్వేద కాలంలో ఆర్యుల ప్రధాన వృత్తి ఏమి ? **(పశుపోషణ)**
32. వేదకాలంలో గ్రామాధికారిని ఏమని పిలిచేవారు ? **(గ్రామణి)**
33. వేదకాలంలో కులపెద్దను ఏమనేవారు ? **(కులపా)**
34. ఋగ్వేదకాలంలో వాణిజ్యం ఎవరు చేసేవారు ? **(ఫణి లనే అనార్యజాతి)**
35. ఆర్యులు వాడుకలో పెట్టిన నాణెములేవి ? **(నిష్క,శతమాన, సువర్ణ,కార్ష, పణి)**
36. వేదకాలంలో గ్రామ సముదాయాన్ని ఏమనేవారు ? **(విష్)**
37. ఆర్యనాగరికతకు ప్రధాన ఆధారం ఏది ? **(వేద వాఙ్మయం)**
38. మలివేద కాలంలో ఆర్యుల రాష్ట్రాధిపతిని ఏమని పిలిచేవారు ? **(స్థపతి లేక శతపతి)**
39. మలివేద కాలంలో ఆర్యుల ప్రధాన వృత్తి ఏమి ? **(వ్యవసాయము)**
40. మలివేద యుగంలో ఆర్యుల ప్రధాన దేవతలు ఎవరు ? **(బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు)**
41. ఉపనిషత్తులు ఏ కాలంలో రచింపబడినవి ? **(క్రీ.పూ.600)**
42. సంస్కృత మహా భారతమును ఎవరు వ్రాశారు ? **(వ్యాస మహర్షి)**
43. సంస్కృత రామాయణమును రచించింది ఎవరు ? **(వాల్మీకి మహర్షి)**
44. ఋగ్వేదానంతర కాలంలో జరిగిన ప్రధాన యుద్ధమేది ? **(మహాభారతయుద్ధం లేక కురుక్షేత్రం)**
45. కురుక్షేత్ర సంగ్రామము ఎవరెవరికి జరిగినది ? **(కౌరవులకు, పాండవులకు)**
46. భగవద్గీత ఏ గ్రంథంలో భాగం ? **(మహాభారతం)**
47. ప్రాచీన భారత దేశంలోని ప్రముఖ స్మృతి ఏది ? **(మనుస్మృతి)**
48. ఆయుర్వేద వైద్యవిధానానికి మూలమైన వేదం ఏది ? **(అధర్వణ వేదం)**
49. సంగీత విద్యకు మూలమైన వేదం ఏది ? **(సామవేదం)**
50 'శ్రుతులు' అంటే ఏవి ? **(వేదములు)**
51. ఋగ్వేదానంతర నాగరికత ముఖ్య లక్షణమేమి ? **(వర్గ వ్యవస్థ బలపడుట)**
52. ఆర్య భాషయైన సంస్కృతమునందు ఎన్ని ద్రావిడ పదములు ఉన్నవి ? **(సుమారు 450)**
53. హిందూ మత గ్రంథము లేవి ? **(వేదములు, పురాణములు, ఇతిహాసములు, ఉపనిషత్తులు)**
54. ఉపనిషత్తులు వేటికి సంబంధించినవి **(వేదాంతము)**
55. ఉత్తరదేశ సార్వభౌమాధికారమును, ఆర్య రాజులకు మధ్య సంఘర్షణను వివరించినది ఏది? **(మహా భారతము)**
56. దక్షిణ భారతదేశమున ఆర్యుల సంస్కృతి వ్యాపించిన విధమును తెలియజేయునది ఏది ? **(రామాయణము)**
57. చరిత్ర రచనకు ఉపకరించిన పురాణాలు ఏవి ? **(అష్టాదశ పురాణములు)**
58. ఆర్యుల కాలంలో శిక్షావిధానం ఎలా ఉండెడిది ? **(దేశ బహిష్కరణ, అంగ విఛ్చేదము)**
59. ఆర్యుల కాలంలో రాజులపై కూడా అధికారాన్ని కలిగి ఉండినది ఎవరు ? **(బ్రహ్మణులు)**
60. ఆర్యుల కాలంలో రాజ్య భాగాలను ఏలెడి వారిని ఏమనెడివారు ? **(శతపతి)**
61. ఆర్యుల కాలంలో రాజుకు న్యాయ పాలనలో సహకరించే ఉద్యోగి ఎవరు? **(రాజన్యుడు)**
62. ఆర్యుల కాలంలో గ్రామాధికారితో పాటుగా ఉండే మరో ఉద్యోగి ఎవరు? **(అధీకృత)**
63. ఆర్యుల కాలంలో ప్రయాణ సాధనాలు ఏవి ? **(పశువుల బండ్లు,రథాలు)**

64. ఆర్యుల కాలంలో విదేశీ వ్యాపారం చేసేవారిని ఏమనేవారు ? **(ఫణిజులు.)**

65. ఆర్యులు ఏఏ దేశాలతో వాణిజ్య సంబంధాలు జరిపేవారు ? **(పశ్చిమాసియా, బాబిలోనియా)**

66. ఆర్య రాజులు ఏఏ బిరుదులను సాంప్రదాయకంగా ధరించేవారు ? **(సామ్రాట్, ఏకరాట్, సార్వభౌమ, రాజాధిరాజ)**

67. ఆర్యులు ఏ వంశమునకు చెందిన వారు ? **(నార్డిక్ జాతి)**

68. రామాయణమును తమిళములోనికి ప్రథమముగా అనువదించిన వారు ఎవరు ? **(కంబన్)**

69. ప్రపంచ సాహిత్యంలో ఆది గ్రంథం ఏది ? **(ఋగ్వేదము)**

70. సంహిత అనగానేమి ? **(కూర్పు)**

71. సంహితలోని ప్రార్థనా శ్లోకములు ఏవి? **(ఋక్కులు)**

72. ఋగ్వేదము ఎన్ని మండలాలుగా విభజించబడినవి . **(10 భాగాలు)**

73. యజ్ఞము కన్నా తపస్సు ఉత్తమమని ప్రభోదించు మోక్షమార్గ చర్చల సారాంశమును ఏమంటారు ? **(అరణ్యకము)**

74. అరణ్యకములలో ముఖ్యమైనవి ఏవి ? **(ఐతరేయ, తైత్తరీయ అరణ్యకము)**

75. గురువు శిష్యుల మధ్య ప్రకృతి ధర్మం గురించి జరిగిన చర్చలసారాంశం ఏమిటి ? **(ఉపనిషత్తు)**

76 ఉపనిషత్ అన్న పదానికి సాహితీపర వివరణ ఏది ? **(ఒకరి వద్ద కూర్చోనుట)**

77. సామవేదములోని మొత్తం శ్లోకములు ఎన్ని ? **(1603)**

78. కృష్ణ యజుర్వేదం యొక్క ప్రత్యేకత ఏమిటి ? **(పద్య గద్య భాగాలుండటం)**

79. యజుర్వేదములోని ప్రధాన భాగాలు ఏవి ? **(కృష్ణ,శుక్ల, విభాగాలు)**

80. యజుర్వేదములోని శ్లోకాలు ఎన్ని ? **(1836)**

81. అధర్వణ వేదంలోని మొత్తం శ్లోకములు ఎన్ని ? **(731)**

82. అధర్వణ వేదము ఎన్ని భాగాలుగా విభజించబడినది ? **(20 భాగాలు)**

83. జ్యోతిష శాస్త్ర బీజాలు దేనిలో ఉన్నాయి ? **(అధర్వణ వేదము)**

84. చాంద్యోగ బ్రాహ్మణం దేనిలోనిది ? **(సామవేదం)**

85. శతపధ బ్రాహ్మణం దేనిలోనిది? **(యజుర్వేదము)**

86. సామవేదమందు గల ఉపాంగము ఏది ? **(తాంట్య, మహమనీయ బ్రాహ్మణులు)**

87. చారిత్రక వివరణగల ఉపనిషత్తులు మొత్తం ఎన్ని ? **(13)**

88. సాంప్రదాయవాదుల నమ్మకం ప్రకారం మొత్తం ఉపనిషత్తులు ఎన్ని ? **(108)**

89. అపౌరుషేయములని వేనినందురు ? **(వేదములు)**

90. జీవాత్మ, పరమాత్మలో లీనమగుటను ఏమందురు ? **(మోక్షము)**

91. వేదములను అధ్యయనం చేయడానికి, అర్ధం చేసుకోవడానికి నిర్దేశించబడిన శాస్త్ర విషయాలనేమంటారు ? **(వేదాంగములు)**

92. వేదాంగములు ఏవి ? **(శిక్ష,కల్ప, నిరుక్త, వ్యాకరణ ఛందస్సు, జ్యోతిషం)**

93. వేదాంగములలో వేద పఠనమునకు అవసరమైన ఉచ్చారణ గూర్చి తెలుపునదేది ? **(శిక్ష (ఫొనెటిక్స్)**

94. వేదాంగములలో కల్పదేని గూర్చి తెలుపును ? **(వేదములలోని కర్మకాండ (రిట్యువల్)**

95. వేదాలలోని అంతర్గత రహస్యాలను అర్ధం చేసుకోవడానికి అనుగుణమైన శబ్దవ్యుత్పత్తి శాస్త్రం ఏది ? **నిరుక్త (ఎధిమాలజి)**

96. వ్యాకరణము దేని గురించి తెలుపును ? **(వేదముల అధ్యయనం అర్ధవంతంగా అధ్యయనం చేయుట తెలుపును)**

97. వేద పఠనమునకు అత్యావశ్యకమైనదేది ? **(ఛందస్సు)**

98. ఆర్యుల వేద సాహత్యంలో "జ్యోతిష" ప్రాధాన్యత ఏమిటి ? **(ఆర్యుల జీవన వ్యవస్థను ప్రధానంగా ప్రభావితం చేసినది)**

99. సూత్ర వాజ్మయం ఎన్ని భాగాలుగా వర్గీకరించబడెను ? **(నాలుగు వర్గాలు)**

100. కర్మకాండకు సంబంధించి వేద సూత్ర వాజ్మయం ఏది ? **(శ్రౌత సూత్రములు)**

101. దైనందన గృహవ్యవహారాలకు సంబంధించి నిర్దేశిత సూత్ర నిబంధనావళి గల వాజ్మయం ఏది? **(గృహ సూత్రములు)**

102. సాంఘీక బాధ్యతల గూర్చి ధర్మబద్ధమైన జీవనం గురించి తెలిపే వాజ్మయం ఏది ? **(ధర్మసూత్రములు)**
103. గృహ నిర్మాణమునకు సంబంధించిన శాస్త్ర వివరణ గల సూత్ర వాజ్మయం ఏది ? **(సుల్య సూత్రములు)**
104. ఋగ్వేదమందు చివరి భాగమేది ? **(పురుషసూక్తము)**
105. పురుషసూక్తమందు పేర్కొనబడిన నాలుగు వర్ణములేవి ? **(బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు)**
106. వేద కాలంలో గ్రామ సముదాయాన్ని ఏమనేవారు ? **(విష్)**
107. 'సత్యమేవజయతే' అను వాక్యం ఏ గ్రంథంలోనిది ? **(ముండకోపనిషత్తు)**
108. చతురాశ్రమములేవి ? **(బ్రహ్మచర్యము, గార్హస్థము, వానప్రస్థము, సన్యాసము)**
109. బ్రాహ్మణములు ఏవి ? **(ఐతరేయబ్రహ్మణం, శతపథ బ్రాహ్మణం, జైమినీయ బ్రాహ్మణం, గోపదబ్రాహ్మణం)**
110. అరణ్యకములు ఏవి ? **(ఐతరేయారణ్యకం, తైత్తరేయారణ్యకం, బృహదారణ్యకం, తలవరకారణ్యకము)**
111. ఉపనిషత్తులయందు చర్చించబడిన దేమి ? **(కర్మ, పునర్జన్మ, ముక్తి,ఆత్మ, పరమాత్మ, లేనక విశ్వాత్మ)**
112. మనదేశమున పెక్కు సారస్వత గ్రంథములకు ఆధారములేవి ? **(ఇతిహాసములు)**
113. ఋగ్వేదంలో చాలా విషయాలతో సామ్యంగల మరో ప్రాచీన గ్రంథం ఏది ? **(జెండా అవెస్తా)**
114. జెండా అవెస్తాలో పెర్కొనబడ్డ ప్రధాన దేవత ఎవరు ? **(అహర్ మిజ్దా)**
115. జెండా అవెస్తా ఏ దేశపు ఆది గ్రంథం ? **(ఒకప్పటి పర్షియా నేటి ఇరాన్)**
116. వేదాలలో వర్ణించబడిన నదులలో ప్రస్తుతం భౌతికంగా అంతరించిన నదులు ఏవి ? **(సరస్వతి, ద్రిషద్వతి)**
117. ఋగ్వేద కాలంలో అతి పవిత్రంగా భావించబడిన దేవత ఎవరు ? **(సరస్వతి)**
118. ఋగ్వేద కాలంలో భూమిపై ఆధిపత్యం ఎవరిది ? **(వ్యక్తులు వారి కుటుంబాలు)**
119. అనార్యులపై ఆర్యుల విజయానికి ప్రధాన కారణంఏమిటి? **(శక్తివంతమైన సైనిక వ్యూహం, ఆయుధాలు)**
120. ఋగ్వేద ఆర్యులు ఎన్ని తెగలుగా వర్ణించబడ్డారు ? **(పంచజన)**
121. పరుష్ణ నదిగా ఇప్పుడు గుర్తించబడినది ఏది ? **(రావి నది)**
121. సభ, సమితితోబాటు ఋగ్వేద కాలపు ఇతర సలహావేదికలు ఏవి ? **(విధాత, గణ)**
122. ప్రజలు చెల్లించే 'బలి' ఏ రూపంలో ఉండేది ? **(ధాన్య రూపంలో గాని, ఆవుల రూపంలో గాని)**
123. ఋగ్వేద కాలంలో 'బలి' ఎందుకు చెల్లించేవారు ? **(శత్రువు నుండి తమను తమ పశుగణాన్ని కాపాడినందుకు)**
125. 'పుచ్ఛరిష్ణు ' దేనికి సంబంధించినది ? **(కదిలే కోటలు)**
126. వ్యాకరణ శాస్త్రాన్ని రచించింది ఎవరు ? **(పాణిని మహర్షి)**
127. చందశ్శాస్త్రాన్ని రచించింది ఎవరు ? ఆ గ్రంథం పేరేమి? **(పింగళుడు - ఛందోవిచితి)**
128. ప్రాచీన జ్యోతిశ్శాస్త్రజ్ఞులు ఎవరు ? **(లగదుడు - గర్గుడు)**
129. రామాయణంలో భాగాలను ఏమంటారు ? అవి ఎన్ని అవిఏవి ?
(కాండలు ఆరు అవి 1.బాలకాండ 2.అయోధ్యకాండ 3.అరణ్యాకాండ 4.కిష్కింధకాండ 5.సుందరకాండ 6.యుద్ధకాండ)
130. భారతంలో భాగాలను ఏమంటారు ? అవి ఎన్ని? అవి ఏవి ?
(పర్వములు. 18 అవి 1 ఆది పర్వము 2 సభాపర్వము 3 అరణ్యపర్వము 4 విరాట పర్వము 5 ఉద్యోగపర్వము 6 భీష్మ పర్వము 7 ద్రోణ పర్వము 8 కర్ణపర్వము 9. శల్యపర్వము 10 సౌప్తిక పర్వము 11 స్త్రీ పర్వము 12 శాంతి పర్వము 13 అనుశాసనిక పర్వము 14 అశ్వమేధ పర్వము 15 ఆశ్రమవాస పర్వము 16 మౌసల పర్వము 17 మహా ప్రస్థానిక పర్వము 18. స్వర్గారోహణ పర్వము)
131. దశరాజ యుద్ధములో విజేత ఎవరు ? **(సుధాముడు)**
132. ఆర్యుల ఆసియా వలసకు నిదర్శనము ? **(భోగజ్‌కోయి శాసనము)**

5. జైన, బౌద్ధ మతాలు (క్రీ.పూ. 600-300)

1. క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశంలో ఉద్భవించిన మతములు ఏవి ? **(జైన బౌద్ధ మతములు)**
2. జైనమత స్థాపకుడు ఎవరు ? **(పార్శ్వ నాధుడు)**
3. జైన మతగురువులను ఏమని పిలుస్తారు ? **(తీర్ధంకరులు)**
4. తీర్ధంకరులనగానేమి ? **(జీవన ప్రవంతిని దాటించువారు)**
5. జైనులలో 23వ తీర్థంకరుడు ఎవరు ? **(పార్శ్వనాధుడు)**
6. జైనులలో 24వ తీర్ధంకరుడు ఎవరు ? **(వర్ధమాన మహావీరుడు)**
7. జైన తీర్ధంకరులు ఎంతమంది ఉన్నారు ? **(24 మంది)**
8. జైనుల మొదటి తీర్ధంకరుడు ఎవరు ? **(ఋషభనాథుడు)**
9. వర్ధమాన మహావీరుడు ఎప్పుడు ఎక్కడ జన్మించాడు ? **(క్రీ.పూ. 540లో వైశాలికి సమీపంలోని కుందగ్రామంలో)**
10. వర్ధమాన మహావీరుని తల్లిదండ్రులు ఎవరు ? **(సిద్ధార్థుడు, త్రిశాలదేవి)**
11. మహావీరుని భార్య పేరేమి? **(యశోద)**
12. మహావీరుని కుమార్తె పేరేమిటి ? **(ప్రియదర్శని)**
13. వర్ధమానుని బిరుదులు ఏవి ? **(జనుడు, కేవలి, నిగ్ర గ్రంధుడు, మహావీరుడు)**
14. వర్ధమాన మహావీరుని అనుయాయుల నేమంటారు ? **(జైనులు)**
15. వర్ధమాన మహావీరుడు ఎప్పుడు? ఎక్కడ, మరణించాడు ? **(క్రీ.పూ. 468లో రాజగృహం సమీపంలోని పావపురిలో)**
16. వర్ధమానునికి ఎప్పుడు ఎక్కడ జ్ఞానోదయమైంది? **(తన 42వ సంవత్సరములో జృంబిక గ్రామసమీపంలో సాలవృక్షం కింద)**
17. పార్శ్వనాధుడు ప్రతిపాదించిన నాలుగు సూత్రములేవి ? **(1. అసత్యమాడరాదు, 2.ఆస్తిపాస్తులుండరాదు 3.జీవహింస చేయరాదు 4. దొంగతనంచేయరాదు)**
18. పార్శ్వనాధుని నాలుగు సూత్రాలకు వర్ధమానుడు చేర్చిన ఐదవ సూత్రము ఏది? **(బ్రహ్మచర్యము అవలంభించుట)**
19. మహావీరుడు భోధించిన పంచ సూత్రములను ఏమంటారు ? **(పంచ వ్రతములు)**
20. జైన మత గ్రంథములేవి ? అవి ఎన్ని ? **(అంగములు అవి పన్నెండు)**
21. జైన మత త్రిరత్నము లేవి ? **(సద్భక్తి, సత్ జ్ఞానము, సదాచారము)**
22. జైన మతమును ప్రోత్సహించిన మౌర్య చక్రవర్తి ఎవరు? **(మౌర్య చంద్ర గుప్తుడు)**
23. ఏ మౌర్య చక్రవర్తి కాలంలో పాటలీపుత్రంలో జైన పరిషత్తు జరిగింది ? **(మౌర్య చంద్ర గుప్తుడు)**
24. జైనమతం ఎన్ని శాఖలుగా విడిపోయినది? అవి ఏవి? **(రెండు 1 శ్వేతాంబరులు 2. దిగంబరులు)**
25. జైన మతమును దక్షణ భారతదేశంలో వ్యాపింపజేసింది ఎవరు ? **(భద్ర భాహువు)**
26. జైన పరిభాషలో 'కుద్ధశాల' లేక ' కేవలావస్థ' అంటే ఏమిటి ? **(మోక్షం)**
27. పార్శ్వనాధుడు జ్ఞాని అగుటకు తపస్సు చేసిన కాలము ఎంత? **(84 రోజులు)**
28. జైనమతము అనుపేరు ఎవరి వల్ల వచ్చినది ? **(వర్ధమాన మహావీరుడు)**
29. ఏసత్యాన్వేషణలో వర్ధమానుడు తపస్సుచేసిన కాలమెంత ? **(12 సం॥లు)**
30. చేతనా, అచేతనములందు జీవము కలదని ఏమతస్థుల విశ్వాసము **(జైన)**
31. జైనులలో తెల్లని వస్త్రములను ధరించువారు ఎవరు ? **(శ్వేతాంబరులు)**
32. జైనుల కొరకు ఉదయగిరి వద్ద గుహలు తవ్వించిన కళింగ చక్రవర్తి ఎవరు? **(మహరాజా ఖారవేలుడు)**
33. జ్ఞానోదయమైన పిదప వర్ధమానుడు ఏ పేరుతో పిలువబడెను ? **(కేవలి)**
34. మోక్ష సాధనకు జైనమతము సూచించిన విధానము ఏమిటి ? **(సల్లేఖన వ్రతము)**
35. జైన మతములోని అత్యంత కఠినమయిన సిద్ధాంతాలు ఏమిటి ? **(బ్రహ్మచర్యము, అహింప)**
36. బౌద్ధ,జైన మతములలో ఏది ప్రాచీనమైనది ? **(జైన మతము)**

37. జైనమతము సాహిత్యము నేమంటారు ? (ద్వాదశాంగములు)
38. శరీరాన్ని క్రమంగా శుష్కింప జేసికొనుటను ఏమందురు ? (సల్లేఖనం)
39. జైన భిక్షువుల నివాసము నేమందురు ? (భిక్షుగృహ)
40. శ్రావణ బెళగోళలోని జైన భిక్షువు విగ్రహము ఎవరిది ? (బాహుబలి)
41. శ్రావణబెళగొళ ఏ రాష్ట్రము నందుగలదు ? (కర్ణాటక)
42. సల్లేఖన దీక్ష ద్వారా శరీరమును త్యజించిన మౌర్య చక్రవర్తి ఎవరు ? (చంద్రగుప్తమౌర్యుడు)
43. ఆత్మ నిగ్రహము దేనిని ఆపుదల చేయునని పార్శ్వనాధుడు బోధించెను? (కర్మను)
44. కర్మను నిర్మూలించుటకు పార్శ్వనాధుడు బోధించిన మార్గం ఏది ? (తపస్సు)
45. మహావీరుని కాలమున మగధను పరిపాలించే రాజు ఎవరు ? (బింబసారుడు)
46. మహవీరుడు ప్రామాణిక గ్రంథములు అని వేనినెనెను ? (వేదములు)
47. బౌద్ధమత స్థాపకుడు ఎవరు ? (బుద్ధుడు)
48. బుద్ధుని అసలు పేరేమి ? (సిద్ధార్థుడు)
49. బుద్ధుడు ఏ ప్రదేశమున జన్మించినాడు ? (లుంబిని)
50. బుద్ధుని తల్లిదండ్రులు ఎవరు ? (శుద్ధోధనుడు, మాయాదేవి)
51. బుద్ధుని భార్య పేరేమిటి ? (యశోధర)
52. బుద్ధుని కుమారుని పేరేమిటి ? (రాహులుడు)
53. గౌతమ బుద్ధుడు పుట్టిన సంవత్సరము ఏది ? (క్రీ.పూ. 567)
54. బుద్ధుడు క్షత్రియ కులములో ఏశాఖకుచెందిన రాజు ? (శాక్య)
55. బుద్ధుడు ఏ రాజ్యమునకు యువరాజు ? (కపిలవస్తు)
56. బౌద్ధ మతములో బుద్ధుడు ఇల్లువదలి వెళ్లు సంఘటనకు ఏమనిపేరు ? (మహాభినిష్క్రమణము)
57. బుద్ధుని జీవితములో గొప్ప మార్పు తెచ్చిన నాలుగు ముఖ్య దృశ్యములేవి?
(రోగ గ్రస్తుడు, వృద్దుడు సన్యాపి, మృతదేహము)
58. ఇల్లు వదలి వెళ్ళునప్పటికి బుద్ధుని వయసు ఎంత ? (29వ సం॥ము)
59. బుద్దునికి ఎచ్చట జ్ఞానోదయమైనది ? (గయలోని భోధివృక్షము క్రింద)
60. బుద్ధుడు జ్ఞానోదయము పొందిన సంఘటనకు బౌద్ధమతములో ఏమని పేరు ? (సంబోధి)
61. జ్ఞానోదయమయిన పిమ్మట బుద్ధుడు తాను కనుగొన్న సత్యములను ప్రప్రథమముగా ప్రకటించిన స్థలము పేరేమిటి ?
(సారనాథ్)
62. బుద్ధుని సాహిత్యమునకు ఏమని పేరు ? (త్రిపీఠకములు)
63. గౌతమ బుద్ధుని " ఆసియాజ్యోతి" గా వర్ణించిన దెవరు ? (ఎడ్విన్ ఆర్నాల్డ్)
64. గౌతమ బుద్ధుని " ప్రపంచ జ్యోతి" గా వర్ణించిన దెవరు ? (శ్రీమతి రైన్ డేవిడ్స్)
65. బుద్ధుడు కుశి నగరమున నిర్యాణము చెందునప్పటికి ఆయన వయసు ఎంత ? (80వ సం॥ము)
66. బుద్ధుడు ఎన్ని సంవత్సరములు ధర్మభోద చేసెను ? (సుమారు 45సం॥లు)
67. బుద్ధుని రధసారధి పేరు ఏమిటి ? (చెన్న)
68. బౌద్ధ మహాసభలను ఏమంటారు ? (సంగీతి)
69. ధర్మచక్ర పరివర్తనము ఏ మతమునకు చెందినది? (బౌద్ధమతమునకు)
70. బుద్ధుడు కనుగొనిన చతురాస్య సూత్రములు ఏవి ?
(ఏ) లోకము ధు:ఖమయము బి)దు:ఖమును పోగొట్టుటకు కోరికలను త్యజింపుము సి) దు:ఖమునకు కోరికలే కారణము డి) కోరికలను జయించుటకు అష్టాంగ మార్గమును అనుసరించవలేను)

71. అష్టాంగ మార్గములు ఏవి? **(సత్ వాక్కు, సత్ క్రియ, సత్‌జీవనము, సత్ శ్రమ, సత్ ఆలోచన, సత్ ధ్యానము, సత్ నిశ్చయము, సత్ దృష్టి)**

72. బుద్ధుని అనుచరులు ఎవరు? **(ఆనందుడు, ఉపాలి)**

73. వినయస్తుతి పీఠికలు వేనిఆధారముగా రూపొందించబడినవి ? **(బుద్ధుని ఉపదేశములు)**

74. మొదట బౌద్ధ సంగీతి ఎవరి పాలనకాలంలో జరిగినది **(అజాత శత్రువు)**

75. మొదటి బౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించిన వారెవరు ? **(మహకాశ్యపుడు)**

76. మొదటి బౌద్ధ సంగీతి ఎచ్చట జరిగినది ? **(రాజగృహము)**

77. మొదటి బౌద్ధ సంగీతి నందు రూపొందింపబడినవి ఏమిటి? **(వినయ, సుత్త పీఠికలు)**

78. రెండవ బౌద్ధ సంగీతి ఎక్కడ జరిగినది ? **(వైశాలి నందు)**

79. బౌద్ధులు మహాసాంఘీకులుగానూ, స్థవిరవాదులుగానూ చీలిపోయిన సంగీతి ఎన్నవది ? **(రెండవది)**

80. పీఠికములు ఏ భాషలో వ్రాయబడినవి ? **(పాళి భాష)**

81. మూడవ బౌద్ధ సంగీతి ఎక్కడ ఏర్పాటు చేయబడెను ? **(పాటలిపుత్రము నందు)**

82. మూడవ బౌద్ధ సంగీతి ఏర్పాటు చేసినవారు ఎవరు ? **(అశోకుడు)**

83. మూడవ బౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించిన వారెవరు ? **(మొగ్గలి పుత్తతిస్స)**

84. మూడవ బౌద్ధ సంగీతిలో రూపొందించబడినవి ఏవి ? **(అభిదమ్మ పీఠిక)**

85. నాల్గవ బౌద్ధ సంగీతి ఎక్కడ జరిగింది ? **(కుందలవనము జలంధర్)**

86. నాల్గవ బౌద్ధ సంగీతి ఎవరికాలంలో జరిగింది ? **(కనిష్కుడు)**

87. నాల్గవ బౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించినది ఎవరు ? **(వసుమిత్రుడు)**

88. నాల్గవ బౌద్ధ సంగీతిలో బౌద్ధ మతము ఎలా విడిపోయెను ? **(హీనయానము, మహాయానము)**

89. బుద్ధుని దేవునిగా ఆరాధించెడివారిని ఏమందురు ? **(మహాయానులు)**

90. బుద్ధుని లేక సుప్రసిద్ధబౌద్ధ బిక్షువుల అస్థికలపై నిర్మించిన కట్టడములు ఏవి ? **(స్థూపములు)**

91. బౌద్ధుల విశ్రాంతి గృహములను ఏమని పిలుస్తారు ? **(ఆరామములు)**

92. బుద్ధుడు ఏ సం॥ము నిర్యాణము చెందినాడు ? **(క్రీ.పూ. 487)**

93. బుద్ధుని మరణమును ఏమంటారు ? **(మహాపరి నిర్యాణము)**

94. బుద్ధుడు బోధించిన నీతి నియమావళి ఏది ? **(అహింస, దయ, భోగవిసర్జన, ప్రేమ, సత్యము)**

95. బుద్ధుని రధసారధి పేరేమిటి ? **(చెన్నుడు)**

96 బుద్ధుని ప్రథమ జ్ఞాన బోధను ఏమంటారు ? **(ధర్మచక్ర ప్రవర్తనము)**

97. బౌద్ధుల ప్రార్ధనా మందిరాలను ఏమంటారు ? **(చైత్యములు)**

98. బౌద్ధ భిక్షువుల విశ్రాంతి మందిరాలను ఏమంటారు ? **(ఆరామములు)**

99. భారతదేశ చరిత్రలో ప్రప్రథమ సామ్రాజ్యమేది ? **(మగధ సామ్రాజ్యము)**

100. ఏఏ సిద్ధాంతములను జైన, బౌద్ధ మతములు అంగీకరించెను ? **(కర్మ, పునర్జన్మ)**

6. మగధ రాజ్య ప్రాబల్యము (క్రీ.పూ. 6వ శతాబ్ధము)

1. షోడశ మహా జనపదములు ఏ శతాబ్దమునకు చెందినవి ? **(క్రీ.పూ. 6వ శతాబ్దం)**
2. క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో ఉత్తర భారతదేశం ఎన్ని జనపదాలుగా విభజింపబడినది ? వాటి పేరేమిటి ? **(16, అవి షోడశ మహాజనపదములు))**
3. షోడశ మహాజనపదము లేవి ? **(అంగ, కాశీ, కోసల, మగధ, చేది, వత్స, కురు, పాంచాల, మత్స్య, శూరసేన, అశ్మక, అవంతి, గాంధార, కాంభోజ, వజ్జి, దుల్ల)**
4. ఇతిహాస కాలంలో మగధను పాలించిన రాజవంశం ఏది? **(బృహద్రధ వంశం)**
5. జరాసంధుడు ఏ వంశానికి చెందినవాడు ? **(బృహద్రధ వంశం)**
6. బృహద్రధ వంశం తరువాత మగధను పాలించిన వంశం ఏది? **(హార్యంక వంశం)**
7. హార్యంక వంశ స్థాపకులు ఎవరు ? **(బింబిసారుడు)**
8. బింబిసారుని కాలంలో మగధ రాజధాని ఏది ? **(గిరి వ్రజము)**
9. బింబిసారుని పాలనా కాలం ఏది ? **(క్రీ.పూ 547 నుండి 495 వరకు)**
10. బింబిసారుని కుమారుడు ఎవరు ? **(అజాత శత్రువు)**
11. అజాత శత్రువు పాలనా కాలమేది ? **(క్రీ.పూ. 495 నుండి 464)**
12. అజాత శత్రువు కుమారుడు ఎవరు ? **(ఉదయనుడు)**
13. మగధ రాజధానిని రాజగృహం నుండి పాటలీపుత్రమునకు మార్చిన హర్యంక వంశ పరిపాలకుడెవరు ? **(ఉదయనుడు)**
14. హార్యంక వంశము తరువాత మగధనేలిన రాజవంశం ఏది? **(శైశునాగవంశం)**
15. శైశునాగవంశం నిర్మాత ఎవరు ? **(శిశునాగుడు)**
16. శిశునాగుని కుమారుడెవరు ? **(కాలాశోకుడు)**
17. శైశు నాగవంశం తరువాత మగధను పాలించిన రాజవంశం ఏది ? **(నందవంశం)**
18. నందవంశ స్థాపకుడు ఎవరు ? **(మహాపద్మనందుడు)**
19. మహాపద్మనందుని బిరుదు ఏది ? **(ఏక్‌రాట్)**
20. నంద వంశమును నిర్మూలించినది ఎవరు ? **(చాణుక్యుడు - మౌర్య చంద్ర గుప్తుడు)**
21. నందవంశం తరువాత మగధను పాలించిన రాజవంశంఏది? **(మౌర్యవంశం)**
22. భారతదేశంపై జరిగిన మొదటి విదేశీ దండయాత్ర ఏది ? **(పారశీక దండయాత్ర)**
23. సింధూ, పంజాబు రాష్ట్రాలను జయించటానికి పారశీక రాజైన డరయస్ పంపిన గ్రీకు సేనాని ఏవరు ? **(స్కైలాక్స్)**
24. పారశీకులు భారతదేశంలో ప్రవేశ పెట్టిన లిపి పేరేమి ? **(ఖరోస్తి లిపి)**
25. పారశీక రాష్ట్రాన్ని ఏమంటారు ? **(సత్రప్)**
26. అలెగ్జాండరు దగ్గం చేసిన పారశీక రాజధాని ఏది ? **(పెర్సి పోవస్)**
27. భారతదేశ చరిత్రలో మొట్టమొదట దేశద్రోహి ఎవరు ? **(తక్షశిల రాజు అంభి)**
28. అలెగ్జాండరు తండ్రి పేరేమిటి ? **(ఫిలిప్స్)**
29. ఫిలిప్స్ ఏదేశపు రాజు ? **(మాసిడోనియా)**
30. అలెగ్జాండరును ఎదిరించిన భారతీయ రాజు ఎవరు ? **(పురుషోత్తముడు)**
31. అలెగ్జాండరు పురుషోత్తముని ఏ సంవత్సరంలో, ఏ యుద్దంలో ఓడించెను? **(క్రీ.పూ.326లో జరిగిన జీలం యుద్ధం)**
32. అలెగ్జాండరు ఎక్కడ మరణించాడు ? **(బాబిలోనియాలో)**
33. మహాభారత యుద్ధ కాలము ఎప్పుడు జరిగినట్టుగా నిర్ధారించబడుతున్నది.? **(క్రీ.పూ. 3138)**
34. శ్రీ కృష్ణ నిర్యాణము ఎప్పుడు జరిగినదని నిర్ధారించబడినది ? **(క్రీ.పూ 3102)**

35. కలియుగ ప్రారంభము ఎప్పుడని చెప్పబడినది ? **(క్రీ.పూ. 3102)**

36. ఆరవ శతాబ్ద ముఖ్యలక్షణములు ఏవి ? **(రాజకీయ అనైక్యత, ఆధ్యాత్మిక అశాంతి, సాంఘీక విభేదములు)**

37. 6వ శతాబ్ధ కాలములో ఉన్న 16 జనపదములలో గణ రాజ్యములెన్ని ? **(రెండు)**

38. 6వ శతాబ్ద కాలములో ఉన్న 16 జనపదములలో రాజరిక వ్యవస్థ గల జనపదములు ఎన్ని ? **(14)**

39. వారణాశి ఏఏ నదుల సంగమ స్థానమున నిర్మింపబడినది ? **(వరుణ,అశి)**

40. వారణాశి రాజధాని ఏది ? **(కాశీ)**

41. ఆరవ శతాబ్దమున గొప్ప విద్యా కేంద్రముగా ప్రసిద్దికెక్కిన నగరము ఏది? **(వారణాశి)**

42. ఆరవ శతాబ్దము నాటి జనపదాలలో బలీయమైనది ఏది ? **(మగధ)**

43. ఆరవ శతాబ్దమునాటి మగధ ఎచ్చట కలదు ? **(బీహారులోని పాట్న, గయ జిల్లాల ప్రాంతము)**

44. ఆరవ శతాబ్దము నాటి ఛేది జనపదం ప్రస్తుతం ఏది? **(బందేల్‌ఖండ్ ప్రాంతం)**

45. ఛేది జనపద రాజధాని ఏది ? **(సుత్తిమతి)**

46. వత్స ఏ నదికి దక్షణముగా ఉన్న జనపదం ? **(యమునా)**

47. వత్స జనపదమునకు, రాజధాని ఏది ? **(కీశాంబి)**

48. ఉదయనుని జీవితమును నాటకముగా రచించిన కవి ఎవరు ? **(భాసుడు)**

49. మహభారత యుద్ధ రంగస్థలమైన జనపదమేది ? **(కురు)**

50. నేడు కురు జనపద ప్రాంత మేది ? **(ఢిల్లీ, మీరట్ జిల్లాల ప్రాంతం)**

51. గంగానది ఉత్తర దక్షణ భాగాలుగా విభజించు జనపదమేది ? **(పాంచాల)**

52. పాంచాల జనపదం నేడెచ్చట గలదు ? **(ఉత్తర ప్రదేశ్‌లోని బడౌన్, ఫరూఖాబాద్ జిల్లాప్రాంతము)**

53. మత్స్య జనపదము నేడెచ్చట కలదు ? **(రాజస్తాన్ లోని జయపూర్ ప్రాంతం)**

54. మత్స్య జనపదము రాజధాని ఏది ? **(విరాట నగరము)**

55. శూరసేన జనపద రాజధాని ఏది ? **(మధుర)**

56. శూరసేన జనపదం నేడెచ్చట గలదు ? **(ఢిల్లీ, ఆగ్రాల మధ్య ప్రాంతం)**

57. గోదావరి పై నున్న ఆంధ్ర జనపదమేది ? **(అస్మక)**

58. బుద్దుని కాలంలో అస్మక జనపద రాజుఎవరు ? **(సుజాతుడు)**

59. అస్మక రాజధాని ఏది ? **(పుతిన్)**

60. అవంతి జనపదము నేడెచ్చట కలదు ? **(మధ్యప్రదేశ్ లోని మాళ్వా ప్రాంతం)**

61. గాంధార జనపదము రాజధాని ఏది? **(తక్షశిల)**

62. గాంధార జనపదము నేడెచ్చట కలదు ? **(రావల్పిండి పెషావరుల ప్రాంతం)**

63. కాంభోజ జనపదము రాజధాని ఏది ? **(రాజపురము)**

64. గణ రాజ్య సమాఖ్య లేవి ? **(వజ్జి గణ రాజ్య సమాఖ్య, మల్ల గణ రాజ్య సమాఖ్య)**

65. పోషక మహా జనపదములందు పాలనా వ్యవస్థ ఏన్ని రకములు ? **(రెండు)**

66. బింబిసారుని ఆస్థాన వైద్యుడు ఎవరు ? **(జీవకుడు)**

67. ప్రపంచ విశ్వ విద్యాలయముగా పేరుపొందిన విద్యాలయము ఎచట కలదు? **(తక్షశిల)**

68. భూమండలమందలి క్షత్రియులందరిని నిర్మూలించినాడని పురాణములలో పేర్కొనిన రాజు ఎవరు ?
(మహాపద్మనందుడు)

69. చాణక్యుని నామముతో ధననందుని వధించిన వారెవరు ? **(చంద్ర గుప్త మౌర్యుడు)**

70. నందులు ఏ మతాన్ని అవలంభించినారు ? **(జైన మతము)**

71. అలెగ్జాండర్ ఎవరి శిష్యుడు ? **(అరిస్టాటిల్)**

72. అలెగ్జాండర్ భారతదేశ దండయాత్రలకు ఆధారములు ఏవి ? **(స్ట్రాబ్ ఎరియన్ ప్లూటర్స్ మొ॥ గ్రీకు రచయితల రచనలు)**

73. అలెగ్జాండర్‌ను మన దేశమునకు దండెత్తి రమ్మని కోరిన వారెవరు ? **(అంభి)**
74. అంభి ఏ దేశపు జనపదమునకు రాజు ? **(తక్షశిల)**
75. పుష్కలావతి ఆక్రమించిన గ్రీకు సేనాధిపతులెవ్వరు ? **(హెఫెష్టియన్ పెర్డికాస్)**
76. జీలం లేక హైడస్పస్ యుద్ధము ఎప్పుడు జరిగింది ? **(క్రీ.పూ. 326 లో)**
77. జీలం యుద్ధ విజేత ఎవరు ? **(అలెంగ్జాండరు)**
78. పారశీక చక్రవర్తి డరయస్‌ను అర్బేలా యుద్ధంలో ఓడించిన రాజు ఎవరు? **(అలెగ్జాండరు)**

7.మౌర్యుల యుగం (క్రీ.పూ. 300 - 200)

1. మౌర్య వంశ స్థాపకుడు ఎవరు ? **(మౌర్య చంద్రగుప్తుడు)**
2. చరిత్రలో ఒక గొప్ప చారిత్రాత్మక సంఘటన ఏది ? **(మౌర్య సామ్రాజ్య స్థాపన)**
3. మౌర్యుల చరిత్రకు మూలాధారము లేవి ?
(కౌటిల్యుని అర్ధశాస్త్రము, మెగస్తనీస్ ఇండికా, అశోకుని శిలాశాసనాలు,ముద్రారాక్షసము)
4. చంద్రగుప్త మౌర్యుని పరిపాలనా విధానమునకు, నాటి రాజనీతి తెలుసుకోనుటకు ముఖ్యాధారము ఏది ? **(కౌటిల్యుని అర్ధశాస్త్రము)**
5. చంద్రగుప్త మౌర్యుని ప్రధాన మంత్రి ఎవరు ? **(చాణక్యుడు లేక కౌటిల్యుడు లేక విష్ణు గుప్తుడు)**
6. అర్ధ శాస్త్రము ఏ భాషలో వ్రాయబడెను ? **(సంస్కృతము)**
7. అర్ధ శాస్త్రములో ఎన్ని అధ్యాయాలున్నాయి ? **(150)**
8. అర్ధ శాస్త్రములో ఎన్ని శ్లోకములు ఉన్నాయి? **(6,000)**
9. అర్ధశాస్త్రమునందు కౌటిల్యుడుపదేశించినదేమిటి ? **(సామ్రాజ్యమును సంపాదించి దానిని పాలించు విధానము)**
10. యధా రాజ తధా ప్రజ అని చెప్పిన దెవరు ? **(కౌటిల్యుడు)**
11. 'ఇండికా' గ్రంధకర్త ఎవరు ? **(మెగస్తనీసు)**
12. మెగస్తనీసు ఎవరు ? **(గ్రీకు రాజు సెల్యూకస్ నికేటర్ యొక్క రాయబారి)**
13.' ఇండికా' గ్రంధం ప్రకారం పాటలీపుత్ర వైశాల్యమెంత ? **(13 కి. మి. పొడవు. రెండున్నర కి.మి. వెడల్పు)**
14. 'ఇండికా' ప్రకారము పాటలీపుత్రనగర పాలనకు ఉన్న 'పురపాలక సంఘ సభ్యులు ఎంతమంది ? **(30 మంది)**
15. మౌర్యులను గూర్చి తెలియజేసే సింహళ ఇతిహాసిక గ్రంధాలు ఏవి ? **(ద్వీపవంశము,మహావంశము)**
16. చంద్రగుప్తమౌర్యుని పాలనా కాలమేది ? **(క్రీ.పూ. 322 నుండి 298 వరకు)**
17. చంద్రగుప్త మౌర్యుడు ఓడించిన గ్రీకు సేనాని ఎవరు ? **(సెల్యుకస్ నికేటర్)**
18. మౌర్య చంద్రగుప్తునికి జైనమత దీక్షను ఇచ్చిన జైనమత గురువు ఎవరు ? **(భద్రభాహువు)**
19. మౌర్య చంద్రగుప్తుడు ఏ సంవత్సరంలో ధననందుని చంపి మగధను ఆక్రమించాడు ? **(క్రీ.పూ. 322)**
20. నంద వంశనిర్మూలనకు చంద్రగుప్త మౌర్యునికి తోడ్పడింది ఎవరు ? **(చాణక్యుడు)**
21. చంద్రగుప్త మౌర్యుడు ఎక్కడ మరణించాడు ? **(కర్ణాటకలోని శ్రావణ బెళగోళలో)**
22. మౌర్య చక్రవర్తులలో గొప్పవాడు ఎవరు ? **(అశోకుడు)**
23. అశోకుని తండ్రి పేరేమిటి ? **(బిందుసారుడు)**
24. అశోకుని పాలనా కాలమేది ? **(క్రీ.పూ. 274 నుండి 237)**
25. బిందుసారుని పాలనా కాలమేది ? **(క్రీ.పూ. 298 నుండి 274 వరకు)**
26. అశోకుని జీవిత గతిని మార్చిన యుద్ధమేది ? **(కళింగ యుద్ధము)**
27. కళింగ యుద్ధం ఎప్పుడు జరిగింది ? **(క్రీ.పూ. 261లో)**
28. కళింగ యుద్ధ వర్ణనము గల అశోకుని శిలాశాసనము ఏది ? **(13వ శిలా శాసనము)**
29. అశోకుని శిలాశాసనములను బట్టి అతని రాజ్యవిస్తీర్ణమెంత ? **(తమిళనాడు,అస్సాము తప్ప మిగిలి భారతదేశమంతా.)**

30. అశోకుడు ఎవరి వలన బౌద్ధమతము స్వీకరించెను ? **(ఉప గుప్తుడు)**

31. బుద్ధము, ధర్మము, సంఘమునందు అశోకుడు విశ్వాసము ప్రకటించినట్లు దేనియందుండెను ? **(బైరాట్ శాసనము లేక బధు శాసనం)**

32. అశోకుడు దర్శించిన బౌద్ధ మత క్షేత్రంలేవి ? **(లుంబినీ, గయ, కుశి, సారనాథ్)**

33. అశోకుడు కట్టించిన బౌద్ధ స్థూపములేవి ? **(సాంచి సారనాథ్, చార్యుత్)**

34. అశోకుడు వ్యాప్తిచేసిన మతమేది ? **(బౌద్ధమతము)**

35. అశోకుని కాలంలో జరిగిన బౌద్ధ సంగీతి ఏది ? **(మూడవ బౌద్ధ సంగీతి)**

36. ఇతర మతములను గౌరవించుట వలనే తన మత ఆధిక్యత పెరుగును అని భావించిన చక్రవర్తి ఎవరు ? **(అశోకుడు)**

37. అశోకుని బిరుదులు ఏవి ? **(దేవానాంప్రియ, ప్రియదర్శి)**

38. ఎవరి శిలా శాసనములో మనదేశమునకు తొలి లిఖిత ఆధారములు లభించినవి ? **(అశోకుని)**

39. రెండువేల సంవత్సరాల క్రితమే యుద్ధములను త్యజించమనిన విశ్వశాంతి దూత ఎవరు ? **(అశోకుడు)**

40. జంతు బలులను, మాంసాహారమును సేవించుటలో జంతువధను అశోకుడు నిషేధించెననుటకు ఆధారమేది? **(మొదటి రాతి శాసనము)**

41. దేశ సమైక్యతను, సమగ్రతను, ప్రగతిని సాధించుటకు అశోకుడు ప్రవేశపెట్టిన క్రొత్త విధానము ఏమిటి ? **(ధర్మము)**

42. ధర్మప్రచారమునకు అశోకుడు నియమించిన ప్రత్యేకాధికారులెవరు ? **(ధర్మమహామాత్రులు)**

43. కాశ్మీర్, గాంధార ప్రాంతాలలో ధర్మ ప్రచారానికి అశోకుడు ఏవరిని పంపాడు ? **(మజహంతకుడు)**

44. ధర్మ ప్రచారానికి మైసూరు ప్రాంతానికి అశోకుడు ఎవరిని పంపాడు ? **(మహాదేవుడు)**

45. అశోకుడు బౌద్ధమత ప్రచారము కొరకు సింహళమునకు ఎవరిని పంపెను? **(మహేంద్ర, సంఘమిత్ర)**

46. మహారాష్ట్రలో బౌద్ధమత ప్రచారానికి అశోకునిచే పంపబడింది ఎవరు ? **(మహాధర్మ రక్షితుడు)**

47. అశోకుడు బౌద్ధమత ప్రచారము కొరకు బర్మాకు ఎవరిని పంపెను ? **(శోన, ఉత్తర)**

48. అశోకుడు సింహాసనము అధిష్టించక పూర్వము ఏ రాష్ట్రమునకు గవర్నరుగా నుండెను ? **(ఉజ్జయిని)**

49. అశోకుని కుమారుడు ఎవరు ? **(కుణాలుడు)**

50. అశోకుని మత విధానమునకు మూలసూత్రమేది ? **(పరమత సహనము)**

51. చిట్టచివరి మౌర్య చక్రవర్తి ఎవరు ? **(భృహద్రధుడు)**

52. అశోకుడు మరణించిన ఎంతకాలములో మౌర్య సామ్రాజ్యము పూర్తిగా అంతరించెను ? **(అర్ధ శతాబ్ధి)**

53. అశోకుని ఏ విధానము మౌర్య సామ్రాజ్య పతనమునకు కారణము అని కొందరి భావన ? **(మతవిధానము)**

54. మౌర్య సామ్రాజ్యం అంతమొందిన దెపుడు ? **(క్రీ.పూ. 186 సం॥)**

55. అశోకుని పరిపాలనలో ముఖ్య సూత్రములు ఏవి ? **(అహింస, మైత్రి)**

56. చివరి మౌర్య చక్రవర్తిని వధించింది ఎవరు ? **(పుష్యమిత్రశుంగుడు)**

57. బ్రాహ్మణుడైన మౌర్యసేనాని ఎవరు ? **(పుష్యమిత్రశుంగుడు)**

58. మౌర్యుల పాలన ఎటువంటిదని స్మిత్ అభిప్రాయము ? **(ఉదాత్తమైన, రాజరిక వ్యవస్థ)**

59. మౌర్యుల కాలంలో రాజ్యమునకు సర్వాధికారి ఎవరు ? **(చక్రవర్తి)**

60. మౌర్యుల కాలములో ఉన్నత న్యాయాధీశుడు ఎవరు ? **(చక్రవర్తి)**

61. మౌర్యుల గూఢచారుల నేమనేవారు ? **(సత్రనులు)**

62. మౌర్యులు తమ ధ్యేయముగా దేనినెంచి పాలించిరి ? **(ప్రజాక్షేమము)**

63. రాజ్యపాలనలో చక్రవర్తికి సలహా ఇచ్చుటకు తోడ్పడునది ఏది ? **(మంత్రి పరిషత్తు)**

64. మంత్రి పరిషత్తు నందు ముఖ్యులెవరు? **(ముఖ్యమంత్రి, పురోహితుడు, యువరాజు, సేనాని)**

65. మంత్రిపరిషత్తు నందు ఉపమంత్రులు ఎందరు ? **(14 గురు)**

66. మౌర్యుల కాలంలో కోశాధికారి ఎవరు ? **(సన్నిధాత)**

67. మౌర్యుల కాలంలో ప్రభుత్వము ఎన్ని శాఖలుగా విభజింపబడింది ? **(32)**
68. మౌర్యుల కాలంలో రక్షక భటాధికారి ఎవరు? **(ప్రశస్తి)**
69. సమర్థవంతమైన గూఢచారి వ్యవస్థ ఉన్న రాజునేమనేవారు ? **(చారచక్షువు)**
70. మౌర్యుల కాలంలో రాజధానికి సమీపముగా ఉన్న రాష్ట్రములను ఎవరు నిర్వహించెడి వారు ? **(మహామంత్రులు)**
71. మౌర్యుల పాలనలో జిల్లాస్థాయి పాలనాంశం పేరేమిటి ? దాని అధికారి ఎవరు ? **(ప్రాదేశములు లేక ఆహారములు, ప్రాదేశికుడు)**
72. ప్రాదేశికునకు ఏఏ ఉద్యోగులు సాయపడేవారు ? **(రజ్జుకుడు,యుక్త)**
73. రజ్జుకుడు ఏఏ అధికారములు నిర్వహించేవారు ? **(రెవిన్యూ, న్యాయాధికారాలు)**
74. మౌర్యుల గ్రామాధికారి పేరేమి ? **(గ్రామికుడు)**
75. మౌర్యుల కాలంలో ఐదు, పది గ్రామాలపై అధికారి నేమంటారు ? **(గోపుడు)**
157. అవనిసింహుడని బిరుదున్న పల్లవ రాజు ? (సింహవిష్ణువు)
158. పల్లవ రాజ్య పునరుద్ధారకుడు ? (సింహ విష్ణువు)
159. పల్లవుల కాలంనాటి చిత్ర కళాఖండాలు ఏవి ? (పుదుద్కోట సమీపంలోని చిత్తన వాసల్ గుహకుడ్య చిత్రాలు)

160. నేటి పలనాడును ఏమని పిలిచేవారు ? (పల్లవబోగ్గి)
161. ఏ పల్లవ రాజు కాలంలో సముద్ర గుప్తుడు దక్షిణ దిగ్విజయయాత్ర చేసినాడు ? (విష్ణు గోపుడు)
162. పల్లవుల ధ్వజం ఏది ? (ఖట్వాంగ ధ్వజము)
163. ఆంధ్ర పదము అనే పదప్రయోగం ఏ రాజుల శాసనంలో మొట్టమొదటిసారిగా కనిపిస్తుంది ?
(బళ్ళారి జిల్లాలో చెక్కబడిన పల్లవ రాజుల శాసనంలో)
164. వాతాపి చాళుక్యరాజగు పులకేశిని జయించి, వాతాపి నగరంలో 'జయస్తంభం' నాటిన పల్లవ రాజు ? (మొదటి నరసింహవర్మ)
165. మొదటి మహేంద్ర వర్మ నిర్మించిన గుహాలయములు ? (మహాబలిపురం, మామంటూరు , దళవానూరు, తిరుచ్చిరాపల్లి,)
166. మహేంద్ర వర్మ కాలం నాటి 'సిత్తన్న వాసరా ' చిత్రములలో ఏ ప్రాచీన చిత్రకళా పోలికలగుపడుచున్నవి?
(అజంతా, అమరావతీ చిత్రకళల పోలికలు)
167. మహేంద్రవర్మకున్న బిరుదు ? (సంకీర్ణ జాతి)
168. నందికంపేశ్వరాలయ నిర్మాణ కర్త ? (పల్లవ రాజు కంపవర్మ)
169. పల్లవ మల్లుడన్న బిరుదు గల చివరి పల్లవ రాజు ? (ఇమ్మడినందివర్మ)
170. పల్లవరాజు అపరాజితుని చంపి తంజావూరు చోళ వంశజుడైన ఆదిత్యుడు ఏ రాజ్యాన్ని వశం చేసుకున్నాడు ? (పల్లవ రాజ్యాన్ని)

11. రాజపుత్రయుగం (క్రీ.శ. 700 - 1200)

రాజపుత్ర రాజ్యాలు

1. రాజపుత్ర యుగ కాలము ఏది ? (క్రీ.శ. 647 - 1206)
2. హర్షుని మరణానంతరం నుండి మహమ్మదీయ సామ్రాజ్య స్థాపన వరకు ఉత్తరాపథ చరిత్రలో అపూర్వమైన అద్వితీయమైన పాత్ర వహించిన వారెవరు ? (రాజపుత్రులు)
3. రాజపుత్రులలో మొదట విజృంభించిన వారు ఎవరు ? (ఘూర్జర ప్రతీహారులు)
4. ఘూర్జర ప్రతీహార వంశ స్థాపకుడు ఎవరు ? (మొదటి నాగభటుడు)
5. ఘూర్జర ప్రతీహారుల తొలి రాజధాని ఏది ? (బీన్‌మల్)
6. ప్రతీహారుల మలి రాజధాని ఏది ? (కనూజ్)
7. ప్రతీహార పాలకులలో గొప్పవాడు ఎవరు ? (మిహిర భోజుడు)
8. మిహిర భోజుని కాలమున కనూజ్ రాజ్యమును సందర్శించిన అరబ్బు దేశస్థుడు ఎవరు ? (సులేమాన్)
9. ప్రతీహారుల పాలనా కాలమేది ? (క్రీ. శ. 783 - 1019)
10. మిహిర భోజుని కుమారుడెవరు ? (మహేంద్రపాలుడు)
11. ప్రతీహారులు ఏ మతాభిమానులు ? (హిందూమతం)
12. అరబ్‌దండయాత్రల నుండి ఆర్యావర్తనమును కాపాడిన వారెవరు ? (ప్రతీహారులు)
13. ప్రతీహారుల అనంతరం కనూజ్‌ను ఆక్రమించి పాలించిన వారు ఎవరు? (గహద్వాలులు)
14. గహద్వాల వంశ మూలపురుషుడు ఎవరు ? (చంద్రదేవుడు)
15. గహద్వాలలో సుప్రసిద్ధుడు ఎవరు? (జయచంద్రుడు)
16. గహద్వాలులకు గల మరొక పేరు ఏది ? (రాఠోరులు)
17. జయచంద్రుని కుమార్తె ఎవరు ? (రాణి సంయుక్త)
18. గహద్వాలు పాలనాకాలమేది ? (క్రీ.శ. 1085 - 1202)
19. జయచంద్రుని మహమ్మదీయ ఘోరీ ఏ యుద్ధంలో ఓడించాడు ? (క్రీ.శ. 1193 లోజరిగిన చందార్ యుద్ధంలో)
20. ప్రతీహార వంశ శిథిలములపై వెలసిన రాజ్యమేది ? (పరమారుల రాజ్యము)

21. పరమారులు ఎవరు? (మాళ్వాప్రాంతాన్ని పాలించిన రాష్ట్రకూట వంశ శాఖ అయిన రాజపుత్రులు)
22. మరమార రాజ్య స్థాపకుడు ఎవరు ? (ఉపేంద్రుడు)
23. పరమారుల పాలనా కాలమేది? (క్రీ.శ. 950 - 1055)
24. పరమారుల రాజధాని ఏది ? (ధారా నగరం)
25. పరమారులలో ప్రసిద్దుడు ఎవరు ? (వాక్పతి రాజు (ముంజురాజు)
26. పరమారులలో గొప్ప సాహిత్యవేత్త ఎవరు ? (పరమారభోజుడు)
27. ముంజురాజు ఆస్థానమందలి కవులెవరు ? (హలాయుధ, ధనంజయ)
28. ముంజురాజు తరువాత పరమారులలో గొప్పవాడెవరు ? (భోజుడు)
29. కవిత్వము, వాస్తు శాస్త్రము, వేదాంతము, ఆయుర్వేదము, మతము. మొ॥ వానిపై సుమారు 20 గ్రంథములు రచించిన పరమార రాజెవరు ? (భోజుడు)
30. రాజపుత్ర వంశాలలో బలీయమైన వారు ఎవరు. ? (చందేలులు)
31. చందేలులు ఏ ప్రాంతాన్ని పాలించారు ? (మధ్యప్రదేశ్‌లోని బుందేల్ ఖండ్)
32. చందేలుల రాజధాని ఏది ? (ఖజురాహో)
33. చందేలుల మూలపురుషుడెవరు ? (జయశక్తి)
34. స్వతంత్ర చందేల రాజ్యస్థాపకుడెవరు ? (యశోవర్మ)
35. చందేలుల పాలనా కాలమేది ? (క్రీ.శ. 950 - 1202 (252. సం॥లు)
36. చందేలులలో సుప్రసిద్దులు ఎవరు ? (విద్యాధరుడు)
37. సుప్రసిద్ధ ఖజురహో దేవాలయ నిర్మాతలు ఎవరు ? (చందేలులు)
38. చందేలులను ఓడించి బుందేల్‌ఖండ్‌ను ఆక్రమించింది ఎవరు ? ఎప్పుడు? (అల్లాఉద్దీన్ ఖిల్జీ క్రీ.శ. 1309 లో)
39. చందేలుల దుర్భేద్యములైన, రక్షణ కవచముల వంటి కోటలేవి ? (గ్వాలియర్ , కలింజర్)
40. ప్రతీహార రాజ్య శిధిలాలపై గుజరాతు నందు వెలసిన స్వతంత్ర రాజ్యము ఏది ? (సోలంకి రాజ్యము)
41. సోలంకీల పాలనా కాలమేది ? (క్రీ.శ. 945 - 1143)
42. సోలంకీల రాజ్యమేది ? (అనిహిల్ వాడ్ గుజరాత్)
43. సోలంకి రాజ్యస్థాపకుడు ఎవరు ? (మూలరాజు)
44. ఏ సోలంకి రాజు కాలమున గజనీ మహమ్మదు సోమనాధ్ దేవాలయం ధ్వంసం చేసెను ? (భీముడు)
45. బిల్హకుడు ఎవరి ఆస్థాన కవి ? (భీముని కుమారుడైన కర్ణుని)
46. బిల్హకుడు రచించిన గ్రంథమేది ? (విక్రమాంకదేవ చరిత్రం)
47. సోలంకి వంశస్థులలో సుప్రసిద్దుడు ఎవరు ? (కర్ణుని కుమారుడైన జయసింహుడు)
48. సుప్రసిద్ధ జైన పండితుడు హేమచంద్రుడు ఎవరి అనుచరుడు ? (జయచంద్రుని)
49. సోలంకి రాజ్యాన్ని ఎవరు ఆక్రమించారు ? (వారి సామంతులైన వాఘేల వంశీయులు)
50. చేది రాజ్య స్థాపకులు ఎవరు ? (కాల చుర్యులు)
51. చేది రాజ్య స్థాపకుడు ఎవరు ? (కోకోల్లుడు)
52. కాలచుర్యులలో సుప్రసిద్ధ చక్రవర్తులెవ్వరు ? (గాంగయదేవుడు, కర్ణదేవుడు)
53. కాలచుర్యులు పాలించిన ప్రాంతమేది ? (ఒరిస్సా ప్రాంతం)
54. కాలచుర్యుల రాజధాని ఏది ? (త్రిపుర)
55. కాలచుర్యుల పాలనా కాలమేది? (క్రీ.శ. 945 - 1212)
56. ఆర్యావర్తమంతయు అధికారము చలాయించిన శతాధిక యుద్ధ వీరుడు ఎవరు ? (కర్ణ దేవుడు)
57. ఉత్తరాపథ సార్వభౌమత్వమునకై, ప్రతీహారులతోనూ, రాష్ట్ర కూటులతోనూ పోరాడి, బెంగాలు నందు విజృంభించిన వారెవరు? (పాలవంశీయులు)

58. పాలవంశ స్థాపకుడు ఎవరు ? (గోపాలుడు)
59. పాలవంశీయులలో సుప్రసిద్దుడెవరు ? (ధర్మపాలుడు)
60. పాలవంశీయుల పాలనా కాలమేది ? (క్రీ. శ. 750 - 1138)
61. ప్రతీహారులనోడించిన పాల వంశీయుడు ఎవరు ? (ధర్మపాలుడు)
62. నలందా విశ్వవిద్యాలయమువలె పాల రాజులు ఏఏ విశ్వవిద్యాలయములను స్థాపించినారు ? (విక్రమశిల, ఉద్దంతపురి, జగద్దల)
63. పాల వంశీయులను అంతమొందించి బెంగాలునందు అధికారము చేజిక్కించుకొన్న వారెవరు? (సేన వంశీయులు)
64. సేన వంశ స్థాపకుడు ఎవరు ? (విజయ సేనుడు)
65. సేన వంశీయుల పాలనా కాలమేది ? (క్రీ.శ. 1138 - 1199)
66. సేన వంశీయుల రాజధాని ఏది ? (నాడియా)
67. సేన వంశీయులు ఏమతాభిమానులు ? (హిందూ)
68. సేన వంశీయులలో సుప్రసిద్ధ డెవరు ? (లక్ష్మణ సేనుడు)
69. సేన వంశీయులలో చివరివాడు ఎవరు? (లక్ష్మణ సేనుడు)
70. లక్ష్మణసేనుని ఆస్థాన కవుల పేరేమి ? (పంచ రత్నములు)
71. ‘ గీతా గోవిందము ’ ను రచించిన జయదేవుడు ఎవరి ఆస్థాన కవి. (లక్ష్మణసేనుడు)
72. సేన వంశమును అంతమొందించిన మహమ్మదు ఘోరీ సేనాని ఎవరు ? (భక్తియార్‌ఖిల్జీ)
73. ప్రతీహారుల అనంతరం అజ్మీరు ప్రాంతంలో స్వతంత్ర రాజ్యమును స్థాపించింది ఎవరు ? (చౌహానులు)
74. చౌహానుల మూలపురుషుడు ఎవరు? (సింహరాజు)
75. చౌహానులలోనే కాక భారతీయులలో సుప్రసిద్ధుడు ఎవరు ? (పృథ్వీరాజు)
76. పృథ్వీరాజు ఆస్థాన కవి చాంద్‌బరదాయ్ రచించిన గ్రంథమేది ? (పృథ్వీరాజ్ రాసో)
77. చౌహనుల పాలనా కాలమేది ? (క్రీ.శ. 956 - 1192)
78. చౌహానుల రాజధాని ఏది ? (కనూజ్)
79. పృథ్వీరాజ్ మహమ్మద్ ఘోరీని ఏ యుద్ధంలో ఓడించాడు ? ఎప్పుడు జరిగింది ? (మొదటి స్థానేశ్వర్ యుద్ధం (క్రీ.శ. 1191)
80. మహమ్మద్ ఘోరీ పృథ్వీరాజ్‌ను ఓడించిన యుద్ధం ఏది ? ఎప్పుడు జరిగింది?(రెండవ స్థానేశ్వర్ యుద్ధం (క్రీ.శ.1192)
81. రాజపుత్ర యుగంలో కాశ్మీరును పాలించిన రాజవంశాలేవి ? (కార్కోట, ఉత్పల, లోహర వంశీయులు)
82. కార్కోట వంశ మూల పురుషుడు ఎవరు ? (దుర్లభవర్ధనుడు)
83. కార్కోట వంశీయులలో సుప్రసిద్ధుడు ఎవరు ? (లలితాదిత్యముక్తాపీటుడు)
84. సుప్రసిద్ధ మార్తాండ దేవాలయ నిర్మాత ఎవరు ? (లలితాదిత్యముక్తాపీటుడు)
85. కార్కోట వంశీయులను నిర్మూలించిన దెవరు ? (ఉత్పల వంశీయులు)
86. ఉత్పల వంశీయుల మూలపురుషుడు ఎవరు ? (అవంతీ వర్మ)
87. మిహిరభోజుని, లల్లియసాహిని ఓడించిన ఉత్పల వంశీయుడు ఎవరు ? (అవంతీవర్మ కుమారుడైన శంకర వర్మ)
88. ప్రజల తిరుగుబాటుతో పదవీచ్యుతుడైన ఉత్పలవంశ రాజు ఎవరు ? (శంకరవర్మ)
89. ఉత్పల వంశీయుల తరువాత కాశ్మీరును ఏ రాజులు పాలించిరి ? (లోహర వంశీయులు)
90. రాజపుత్ర యుగంలో పంజాబు, గాంధార ప్రాంతాలను పాలించింది ఎవరు? (షాహీవంశీయులు)
91. షాహీ వంశీయులెన్ని శాఖలవారు ? (రెండు . 1. తురుష్క షాహి 2. హిందూ షాహి)
92. హిందూషాహి వంశీయుల రాజధాని ఏది ? (ఉదభాండాపురము)
93. తురుష్క షాహి వంశీయుల రాజధాని ఏది ? (కాబాల్)
94. హిందూ షాహి వంశీయులలో సుప్రసిద్దుడు ఎవరు ? (జయపాలుడు)
95. రాజపుత్రులు ఎంతకాలం పాలించారు ? (ఐదున్నర శతాబ్దాలు)

96. రాజపుత్ర యుగంలోని హిందూ త్రిమతాచార్యులు ఎవరు ? (శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు)
97. కుమార భట్టు వ్యాపింపజేసిన హిందూమత సిద్ధాంతమేది ? (పూర్వమీమాంస)
98. శంకరాచార్యులు వ్యాపింపజేసిన హిందూ దర్శనమేది ? (ఉత్తర మీమాంస)
99. ద్వైతమత స్థాపకుడు ఎవరు ? (మధ్వాచార్యుడు)
100. అద్వైత మత స్థాపకుడు ఎవరు ? (శంకరాచార్యుడు)
101 . విశిష్టాద్వైత మతస్థాపకుడు ఎవరు ? (రామానుజాచార్యుడు)
102. శత్రువుల బారినుండి తప్పించుకొనేందుకు రాజపుత్ర స్త్రీలు సామూహికంగా అగ్నిగుండంలో దూకి చేసుకోనే ఆత్మాహుతిని ఏమందురు ? (జోహర్)
103. క్షేమేంద్రుడు రచించిన గ్రంథమేది? (బృహత్కథాకోశము)
104 'గీతగోవిందము'ను రచించింది ఎవరు ? (జయదేవుడు)
105. భవభూతి ఏమి రచించినాడు ? (ఉత్తర రామ చరిత్రం, మాలతీమాధవం, మహావీర చరిత్ర)
106. భవభూతి ఎవరి ఆస్థాన కవి ? (కనోజ్ రాజైన యశోవర్మూడు)
107. రాజశేఖరుడు ఎవరి ఆస్థానకవి ? (ప్రతీహార మహీపాలుడు)
108. రాజశేఖరుడు రచించిన గ్రంథాలేవి ? (కర్పూర మంజరి, బాలరామాయణం)
109. సిద్ధాంత శిరోమణి రచించినది ఎవరు ? (భాస్కరాచార్యులు)
110. 'చికిత్సా సార సంగ్రహం' గ్రంథాన్ని రచించింది ఎవరు ? (చక్రపాణిదత్తుడు)

రాష్ట్రకూటులు

111. కర్ణాటక ప్రాంతాన్ని పాలించిన కన్నడిగులు ఎవరు ? (రాష్ట్ర కూటులు)
112. రాష్ట్రకూటు రాజ్యస్థాపకుడు ఎవరు ? (దంతిదుర్గుడు)
113. దంతిదుర్గుని రాజధాని ఏది ? (ఎల్లోరా)
114. ఎల్లోరా, కైలాసనాథ గుహాలయమును నిర్మించింది ఎవరు ? (మొదటి కృష్ణుడు)
115. రాష్ట్రకూటుల పాలనా కాలమేది ? (క్రీ.శ. 753 - 973)
116. రాష్ట్రకూట రాజులలో గొప్ప కవి ఎవరు ? (అమోఘవర్షుడు)
117. అమోఘవర్షుడు రచించిన గ్రంథాలు ఏవి? ('కవి రాజమార్గం', 'ప్రశ్నోత్తర మాల')
118. మొదటి కృష్ణుని తరువాత రాష్ట్రకూట సింహాసనాన్ని అధిష్టించిన ప్రసిద్ధ రాజులెవరు ?
(ధృవుడు, మూడవ గోవిందుడు, అమోఘ వర్షుడు , మూడవ కృష్ణుడు)
119. రాష్ట్రకూట వంశంలో చివరి రాజు ఎవరు ? (రెండవ కర్కరాజు)
120. రాష్ట్రకూట సామ్రాజ్యాన్ని అంతం చేసింది ఎవరు ? (కళ్యాణి చాళుక్య రాజైన రెండవ తైలపుడు)

గాంగులు

121. కర్ణాటక రాష్ట్రంలోని ఉత్తర కెనరా ప్రాంతంవారు ఎవరు? ((గాంగులు)
122. గాంగులలో ఎన్ని శాఖలు కలవు ? (రెండు 1. తూర్పుగాంగులు 2. పశ్చిమ గాంగులు)
123. కర్ణాటకలోని ఉత్తర కెనరా ప్రాంతాన్ని పాలించిన గాంగులెవరు ? (పశ్చిమ గాంగులు)
124. ఒరిస్సాలోని కళింగ ప్రాంతాన్ని పాలించిన గాంగులెవరు ? (తూర్పు గాంగులు)
125. గాంగు శకము ఎప్పుడు ప్రారంభమైనది ? (క్రీ.శ. 497)
126. తూర్పు గాంగుల తొలి రాజధాని ఏది ? (దంతపురం)
127. తూర్పు గాంగులలో పేరెన్నికగన్న మొదటి చక్రవర్తి ఎవరు ? (ఆధిరాజ ఇంద్రుడు)

128. తూర్పు గాంగులలో సుప్రసిద్ధుడు ఎవరు ? (అనంతవర్మ చోడ గంగ దేవుడు)
129. సుప్రసిద్ధ పూరీ జగన్నాథాలయము, శ్రీకూర్మం దేవాలయములను కట్టించింది ఎవరు?
(తూర్పుగాంగ చక్రవర్తియైన చోడ గంగదేవుడు)
130. త్రికళింగాధిపతి బిరుదును ధరించిన గాంగురాజు ఎవరు ? (వజ్రహస్తుడు)
131. ప్రసిద్ధ ఖగోళ గ్రంథమైన "భాస్వతి"ని రచించిన 'శతానందుడు' ఎవరి ఆస్థాన పండితుడు ? (చోడగంగదేవుడు)
132. ఒరిస్సాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్యదేవాలయాన్ని నిర్మించిన గాంగరాజు ఎవరు ? (మొదటి నరసింహుడు)
133. గాంగుల తరువాత కళింగను పాలించిన రాజవంశమేది ? (కళింగ గజపతులు)
134. కళింగ గజపతుల మూలపురుషుడు ఎవరు ? (కపిలేంద్ర గజపతి)
135. తూర్పుగాంగుల పాలనా కాలమేది ? (క్రీ.శ. 497 - 1434)
136. గాంగ రాజధానిని 'దంతపురం' నుండి 'కళింగ నగరమున'కు మార్చిన గాంగరాజుఎవరు ? (హస్తివర్మ)
137. పశ్చిమ గాంగుల మూలపురుషుడు ఎవరు ? (మొదటి మాధవరాజు)
138. పశ్చిమ గాంగుల రాజధాని ఏది? (తలకాటు)
139. శ్రావణబెళగోళలోని సుప్రసిద్ధ జైన దేవాలయమును, 56 1/2 అడుగుల గోమతేశ్వర విగ్రహమును నిర్మించిన పశ్చిమ గాంగరాజు ఎవరు ? (నాల్గవ రాజమల్లుడు)
140. సుప్రసిద్ధ కన్నడ కవిత్రయమైన సంప, రన్న, పోన్నలు, ఎవరి ఆస్థాన కవులు ? (పశ్చిమ గాంగులు)

చాళుక్యచోళులు

141. చాళుక్య చోళులు అంటే ఎవరు?
(ఏడో విజయాదిత్యుని మరణం అనంతరం సింహాసనం అధిష్టించిన కులోత్తుంగుని సంతతివారు
142. చాళుక్య చోళ యుగాన్ని ఏమని పిలుస్తారు ? (మాండలిక యుగం)
143. చాళుక్య చోళయుగ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1076 - 1215)
144. కులోత్తుంగుని అసలు పేరు ? (వేంగీ చాళుక్య రాజేంద్రుడు)
145. 1084లో పాండ్యులు తిరుగుబాటు జరిపిన కాలంలో వేంగీ ప్రభువు ? (కుమార వీర చోడుడు)
146. మొదటి కులోత్తుంగుని తరువాత చక్రవర్తి అయినది ? (విక్రమ చోడుడు)
147. చక్రకూట సోమేశ్వరుని బిరుదు ఏది ? (వీరచోడ సంహారకాము)
148. వెలనాటి చోడుల మూలపురుషుడెవరు ? (మల్లవర్మ)
149. వెలనాటి రాజధాని ఏది ? (సనదుప్రోలు - చందోలు)
150. రెండవ వెలనాటి రాజేంద్రచోళుని బిరుదు ఏది ? (దుర్జయకుల ప్రాకార)
151. వెలనాటిచోళులు ఏ వంశస్తులని భావిస్తున్నారు? (దుర్జయ వంశస్థులు)
152. వెలనాటిచోళుల పూర్వులలో దుర్జయుడొకడుగలడని తెలియజేయు శాసనం ఏది ? (పిఠాపుర శాసనము)
153. వెలనాటిచోడులకు ఎవరితో వివాహ సంబంధాలు వుండేవి? (దుర్జయులగు కొండపమటి రాజులతో)
154. పాండ్య దండయాత్రలో వీరచోడునకు సహాయం చేసినది ? (వెలనాటి వెదురుడు)
155. వీరచోడుడు 1084లో దక్షిణ దేశానికేగినప్పుడు వేంగి పాలనాభారాన్ని వహించినదెవరు ? (ఎదురుని పిన తండ్రియైన గోంకరాజు)
156. గోంకరాజు మంత్రి ఎవరు? (నాదెండ్ల గోపయామాత్యుడు)
157. గోంకరాజు కుమారుడు ఎవరు? (కులోత్తుంగ రాజేంద్రచోళుడు)
158. రాజేంద్రచోళుని కుమారుడు ఎవరు ? (రెండవ గోంకరాజు)
159. కవి రాక్షసుడు, తిట్టుకవి అని ప్రసిద్ధుడైనది ఎవరు ? (వేములవాడ భీమకవి)
160. మంచనకవి రచించిన గ్రంథమేది? (కేయూర బాహు చరిత్ర)

161. ఏ యుద్ధంలో వేంగిలో పశ్చిమ చాళుక్యుల అధికారం పూర్తిగా తుడిచి పెట్టబడింది ? (గోదావరీ యుద్ధం 1133)
162. 'కాకతి ప్రోల నిర్ధహన' బిరుదు ఎవరికి గలదు ? (వీర రాజేంద్రుడు, కోటచోడయరాజు)
163. వెలనాటి చోడులలో ప్రసిద్దుడెవరు ? (రెండవ రాజేంద్ర చోడుడు)
164. రెండవ రాజేంద్ర చోడుని మంత్రి ? (నండూరి కొమ్మన)
165. చౌండరాయ చాణూర మురాంతక బిరుదు ఎవరిది ? (రాచూరు దారపరాజు)
166. వెలనాట చోళయ నిర్మూలన అనే బిరుదు ఎవరిది ? (సంకర్షణ దేవుని సేనాపతి కాణవయ్య దండనాయకుడు)
167. వెలనాటి చోడుల ప్రభ ఎవరి మరణంతో అంతరించింది ? (రెండో రాజేంద్రచోడుని)
168. రెండో రాజేంద్రచోడుని మనుమడు ఎవరు ? (పృథ్వీశ్వరుడు)
169. పృథ్వీశ్వరుడు తిరిగి ఏ సంవత్సరమున వెలనాటును ఆక్రమించెను ? (1203)
170. పృథ్వీశ్వరుని మంత్రి ఎవరు ? (వెన్నయామాత్యుడు)
171. త్రిభువన చక్రవర్తి బిరుదుతో వేంగీలో సింహాసనమధి రోహించినది ఎవరు ? (ముమ్మడి రాజాధిరాజు)
172. ఎవరి మరణంతో వెలనాటిచోడ వంశం అంతరించినది ? (ముమ్మడిరాజేంద్ర చోడుని)

ఆగ్నేయ ఆసియా రాజ్యాలు

173. పురాణములలో శ్రీలంకను ఏఏ పేర్లతో పిలిచేవారు ? (లంక, తామ్రపర్ణి, సింహళం, నాగలోకం)
174. శ్రీలంకలోని "పోలోన్నరువా"లో శివాలయమును నిర్మించింది ఎవరు ? (రాజరాజ చోళుడు)
175. భారతీయ చారిత్రక విశేషాలు గల సింహళ బౌద్ధ గ్రంథమేది ? (దీప వంశం)
176. సింహళములో బౌద్ధమత ప్రచారము చేసిన అశోకుని బంధువులు ఎవరు? (సంఘమిత్ర, మహేంద్ర)
177. పూర్వం భారతీయులు బర్మాను ఏ పేరుతో పిలిచేవారు ? (సువర్ణ భూమి)
178. బర్మాను పాలించిన హిందూ పాలకులలో సుప్రసిద్దులు (మ్రామ్మనులు)
179. మ్రామ్మనుల రాజధాని ఏది ? (పాగన్)
180. మ్రామ్మనులలో సుప్రసిద్దుడెవరు ? (అనిరుద్దుడు)
181. పాగన్‌లోని సుప్రసిద్ధ ష్వజగాన్ బౌద్ధ దేవాలయాన్ని నిర్మించింది ఎవరు? (అనిరుద్దుడు)
182. ఇండోనేషియాలోని ద్వీపాలు ఏవి ? (మలయా, సుమిత్రా, జావా, బలి, బోర్నియా)
183. మలయా ముఖ్య రేవు పట్టణం ఏది ? (తకువాపా)
184. సుమిత్రాలోని శ్రీ విజయ బౌద్దరాజ్యంలో ముఖ్యమైన బౌద్ధ కేంద్రం ఏది? (పాలెంబాగ్)
185. శ్రీ విజయ రాజ్య పాలకులెవరు ? (శైలేంద్ర వంశీయులు)
186. జావా ద్వీపం పూర్వ నామమేది ? (యువద్వీపము)
187. కాంబోడియాను పాలించిన రాజులెవరు ? (ˇంబు, స్వయంభు వంశీయులు)
188. కాంబోడియాలో ప్రఖ్యాతి గాంచిన 'అంగర్‌కోల్‌వాట్' వైష్ణవ దేవాలయ నిర్మాత? (రెండవ సూర్యవర్మ)
189. ఆగ్నేయాసియాలోని నిర్మాణములన్నింటిలో తలమానికము వంటిదైన జావాలోని స్థూపము ఏది ? (బోరోరుదురు మహాస్థూపము)
190. అన్నాంనకు గల మరోకపేరు ? (చంపా)

ముస్లిం దండయాత్రలు

191. భారతదేశంపై దండెత్తిన మహమ్మదీయులలో మొదటి వారు ఎవరు ? (అరబ్బులు)
192. భారతదేశంపై దండెత్తిన తొలి ముస్లిం ఎవరు ? (మహమ్మద్ ఖాశిం)
193. మహమ్మద్ గజనీ మొదటిసారిగా భారతదేశంపై ఎప్పుడు దండెత్తినాడు?(క్రీ.శ. 1000 - 1029 మధ్యకాలంలో (17 సార్లు)

194. గజనీ మహమ్మద్ దాడులను తిప్పికొట్టిన ఏకైక రసపుత్ర వీరుడు ఎవరు ? (చందేల విద్యాధరుడు)
195. ఫిరదౌసి ఎవరి ఆస్థానంలోని వాడు ? అతడు రచించిన గ్రంథమేది ? (మహమ్మద్ గజనీ, షానామా)
196. ఆల్ బెరూని ఎవరి ఆస్థానంలోని వాడు ? అతడు రచించిన గ్రంథమేది? (గజనీ మహమ్మద్, తారీక్ డెల్ హింద్)
197. మహమ్మద్ గజనీ సోమనాథ దేవాలయమును ఎప్పుడు కొల్లగొట్టాడు ? (క్రీ.శ. 1029 లో)
198. ఘౌరీ మహమ్మద్ అసలు పేరేమిటి ? (షిహాబ్ ఉద్దీన్)
199. భారతదేశంలో మహమ్మదీయ రాజ్యాన్ని స్థాపించినది ఎవరు ? (మహమ్మద్ ఘౌరీ)
200. ఘౌరీ రాజ్యం ఎక్కడ ఉంది ? (ఆఫ్ఘనిస్తాన్‌లోని జగనీ హీరట్‌ల మధ్య)
201. ఘౌరీ దండయాత్ర సమయంలో కనూజ్‌ను పాలించిన గహద్వాల రాజెవరు? (జయచంద్రుడు)
202. ఘౌరీ దండయాత్ర సమయంలో ఢిల్లీ, అజ్మీరులను పాలిస్తున్న చౌహాను వంశీయుడెవరు ? (పృథ్వీరాజ్)
203. ఘౌరీ దండయాత్ర సమయంలో గుజరాత్‌ను పాలించు సోలంకీ వంశస్థుడు ఎవరు? (రెండవ మాలరాజు)
204. ఘౌరీ దండయాత్ర కాలంలో బెంగాలునేలు సేన వంశీయుడెవరు ? (లక్ష్మణసేనుడు)
205. మొదటి స్థానేశ్వర్ యుద్ధం లేక తరైన్ యుద్ధం ఎప్పుడు జరిగింది ? ఎవరెవరికి జరిగింది ? ఎవరు ఓడిపోయారు? (క్రీ.శ.1191లో మహమ్మద్ ఘోరీ పృథ్వీరాజ్‌ల మధ్య, మహమ్మద్ ఘౌరీ ఓడిపోయాడు)
206. రెండవ తరైన్ యుద్ధం ఎప్పుడు జరిగింది ? ఎవరెవరి మధ్య జరగింది? ఎవరు ఓడిపోయారు ? (క్రీ.శ.1192లో ఘౌరీ,పృథ్వీరాజ్‌ల మధ్య పృథ్వీరాజ్ ఓడిపోయాడు)
207. భారతదేశంలో ముస్లిం రాజ్యస్థాపనకు దారి తీసిన యుద్ధమేది ? (రెండవ తరైన్ యుద్ధం)

12. ఢిల్లీ సుల్తానుల యుగం (క్రీ.శ. 1206 - 1526)

బానిస వంశము (1206 - 1290)

1. భారతదేశ చరిత్రలో ఢిల్లీ సుల్తానుల యుగమేది ? (క్రీ.శ. 1206 నుండి 1526)
2. ఢిల్లీలో మొట్టమొదట స్వతంత్ర ముస్లిం రాజ్యాన్ని స్థాపించినదెవరు ? (కుత్‌బుద్దీన్ ఐబక్ 1206 సం॥)
3. ఢిల్లీని పాలించిన మొదటి ముస్లిం వంశము ఏది ? (బానిసవంశం)
4. బానిసవంశ స్థాపకుడెవరు ? (కుతుబుద్దీన్ ఐబక్)
5. బానిసవంశ పాలనాకాలం ఏది ? ఆ వంశ ముఖ్య రాజులెవరు ? (క్రీ.శ. 1206 - 1290, కుతుబుద్దీన్ ఐబక్, ఇల్‌టట్‌మిష్, బాల్బన్)
6. బానిసవంశానికి మరియొక పేరు ఏది ? (యెమ్‌లూక్)
7. ఢిల్లీనేలిన మొదటి తురుష్క వంశమేది ? (బానిసవంశం)
8. భారతదేశంలో ఘౌరీ మహమ్మద్ జయించిన రాజ్యాలకు రాజప్రతినిధి ఎవరు ? (కుతుబుద్దీన్ ఐబక్)
9. కుతుబుద్దీన్ ఐబక్ బిరుదేమి ? (లక్షాబక్ష్)
10. కుతుబుద్దీన్ ఐబక్ ఎప్పుడు మరణించినాడు ? (క్రీ.శ. 1210 (లాహోర్ లో)
11. కుతుబుద్దీన్ ఐబక్ కట్టించిన మసీదులేవి ? (ఢీల్లిలోని సువట్ - ఉల్ - ఇస్లాం అజ్మీర్‌లోని అర్హదిన్ కా చోప్రా
12. కుతుబ్‌మీనార్‌ను ప్రారంభించినదెవరు ? పూర్తి చేసినదెవరు ? (ప్రారంభించినది కుతుబుద్దీన్ ఐబక్, పూర్తి చేసింది ఇల్‌టుట్‌మిష్)
13. కుతుబుద్దీన్ ఐబక్ అల్లుడు ఎవరు ? (ఇల్‌టుట్‌మిష్)
14. కుతుబుద్దీన్ ఐబక్ తరువాత ఢిల్లీ సింహాసనమును ఎక్కిన అతని కుమారుడు ఎవరు ? (ఆరామ్ షా క్రీ.శ. 1210)
15. క్రీ.శ. 1211లో ఆరామ్‌షాను చంపి ఢిల్లీ సింహసనమును ఆక్రమించింది ఎవరు ? (ఇల్‌టుట్‌మిష్)
16. ఇల్‌టుట్‌మిష్ కాలంలో భారతదేశంపై దండెత్తిన మంగోలుల నాయకుడు ఎవరు. (చెంగిజ్‌ఖాన్)

17. ఇల్‌టుట్‌మిష్ ఆస్థానంలోని చరిత్రకారుడు ఎవరు ? (మినహాజుద్దీన్)
18. బాల్యంలో ఇల్‌టుట్‌మిష్‌ను అతని సోదరులు ఎవరికి బానిసగా అమ్మారు? (జమాలుద్దీన్)
19. జమాలుద్దీన్ ఇల్‌టుటమిష్‌ను ఎవరికి బానిసగా అమ్మెను ? (కుతుబుద్దీన్ ఐబక్‌కు)
20. గ్వాలియర్ దుర్గాన్ని జయించిన మొదటి ఢిల్లీ సుల్తాను ఎవరు ? (ఇల్‌టుట్‌మిష్)
21. బానిసవంశ సుల్తానులలో అగ్రగణ్యుడెవరు ? (ఇల్‌టుట్‌మిష్)
22. స్వతంత్రంగా అరబ్బీ నాణెములను మొట్టమొదట ముద్రించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ? (ఇల్‌టుట్‌మిష్)
23. ఇల్‌టుట్‌మిష్ ఎప్పుడు మరణించెను ? (క్రీ.శ. 1236)
24. ఇల్‌టుట్‌మిష్ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యత ఏమి ? (ముస్లింల అవసరాలకు హిందూ శిల్పరీతులు అన్వయము)
25. మంగోలుల దాడినుండి తనను రక్షింపవలసినదిగా ఇల్‌టుట్‌మిష్‌ను కోరిన క్వారజాల ప్రభువు ? (మంగబార్నీ)
26. భారతదేశమును పాలించిన తొలి ముస్లిం మహిళ ఎవరు ? (సుల్తానా రజియా (ఇల్‌టుట్‌మిష్ కుమార్తె)
27. తురుష్కేతర ముస్లింలకు ఉన్నత ఉద్యోగాలిచ్చిన సుల్తాన్ ఎవరు ? (సుల్తానా రజియా)
28. రజియా తరువాత సింహాసనము నధిష్టించిన దెవరు ? (బహరాంషా)
29. బహరాంషా తరువాత ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమించిన దెవరు? (నాసరుద్దీన్ మహమ్మద్)
30. నాసరుద్దీన్ మహమ్మద్ కాలంలో వాస్తవంగా ప్రభుత్వ కార్యకలాపాలను సాగించిన వ్యక్తి ఎవరు (బాల్బన్)
31. బాల్బన్ మొదటి పేరేమి ? (బహా ఉద్దీన్)
32. బాల్బన్ ఏ జాతీయుడు ? (మధ్య ఆసియాలోని ఇల్బారీ తెగకు చెందిన తురుష్క జాతీయుడు)
33. బానిస వంశ రాజుల దర్బారులోని 40 మంది సర్దారుల కూటమి నేమంటారు ? (చిహల్ గనీ)
34. బాల్బన్ పాలనా కాలమేది ? అతనెప్పుడు మరణించినాడు ? (క్రీ.శ. 1266 - 1287, 1287లో)
35. చిహల్‌గనీ ప్రాబల్యాన్ని, మియోలనే దారిదోపిడీ దొంగల నణచినది ఎవరు? (బాల్బన్)
36. బాల్బన్ కాలంలో తిరుగుబాటు చేసిన బెంగాలు నాయకుడు ఎవరు ? (టుగ్రీల్ ఖాన్)
37. టుగ్రీల్ ఖాన్ మరణానంతరం బెంగాలు ప్రతినిధియైన బాల్బన్ కుమారుడు ఎవరు. (బుగ్రాఖాన్)
38. బాల్బన్ బిరుదు ఏది ? (ఉల్గుఖాన్)
39. తైమూర్‌తో పోరాడునపుడు ప్రాణాలు కోల్పోయిన బాల్బన్ పెద్దకుమారుడు ఎవరు? (మహమ్మద్)
40. బానిస వంశ రాజులలో చివరివాడు ఎవరు ? (కైకుబాద్)

ఖిల్జీ వంశము (1290 - 1320)

41. ఖిల్జీలు ఏ జాతి వారు ? (ఆఫ్ఘన్ జాతివారు)
42. ఖిల్జీ వంశ స్థాపకుడు ఎవరు ? (జలాలుద్దీన్ ఖిల్జీ)
43. జలాలుద్దీన్ ఖిల్జీ అసలు పేరేమి ? ఏ సంవత్సరంలో సింహసనమధిష్టించినాడు ? (మాలిక్ ఫిరోజ్ ఖిల్జీ , క్రీ.శ. 1290లో)
44. జలాలుద్దీన్ ఖిల్జీ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1290 - 1296)
45. ప్రజాహిత నిరంకుశ సూత్రాల ప్రకారం ప్రభుత్వాన్ని నడుపుచు ప్రజాభిమానము పొందుటకై ప్రయత్నించిన మొదటి ఢిల్లీ సుల్తాన్ ఎవరు? (జాలాలుద్దీన్ ఖిల్జీ)
46. మంగోలులు ఏ సుల్తాను కాలంలో ఇస్లాంమతాన్ని స్వీకరించారు ? (జలాలుద్దీన్ ఖిల్జీ)
47. జలాలుద్దీన్ ఖిల్జీని హత్య చేసింది ఎవరు ? ఎప్పుడు ? (అల్లా ఉద్దీన్ ఖిల్జీ క్రీ.శ. 1296లో)
48. తన నాణెములపై ‘ రెండవ అలెగ్జాండర్’ అని ముద్రించుకున్న ఢిల్లీ సుల్తాన్ ఎవరు ? (అల్లాఉద్దీన్ ఖిల్జీ)
49. దక్షణాపథంలో మొదటిసారిగా ఇస్లాం విజయానికి కారకుడెవరు ? (అల్లాఉద్దీన్ ఖిల్జీ)
50. రణతంబోర్ యుద్దమందు రాజద్రోహమునకు పాల్పడి అల్లాఉద్దీన్‌కు సాయపడిన హంవీరదేవుని మంత్రి ఎవరు ? (రాణమల్)

51. దక్షిణదేశ దండయాత్ర నిర్వహించిన అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనాని ఎవరు ? (మాలిక్ కాఫర్)

52. మాలిక్ కాఫర్ దక్షిణదేశమందు ఏఏ రాజుల నోడించినాడు ?

(యాదవ రామ చంద్రుడు (దేవగిరి రాజు) , రెండవ ప్రతాపరుద్రుడు (కాకతీయ రాజు), మూడవ వీర బల్లాలుడు (హోయసాల రాజు)

53. ఢిల్లీ సామ్రాజ్యానికి క్రమబద్ధమైన పాలనా వ్యవస్థను అందించిన ఢిల్లీ సుల్తాను ఎవరు ? (అల్లాఉద్దీన్ ఖిల్జీ)

54. రాజ్యమును మతం నుండి వేరు చేసిన మొదటి మహమ్మదీయ చక్రవర్తి ఎవరు ? (అల్లాఉద్దీన్ ఖిల్జీ)

55. అల్లాఉద్దీన్ ఖిల్జీ మరణించింది ఎప్పుడు ? (క్రీ.శ. 1316 లో)

56. అల్లాఉద్దీన్ ఖిల్జీ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1296 - 1316)

57. అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంనాటి చరిత్రకారుడెవరు ? (బరౌని)

58. అల్లాఉద్దీన్ ఖిల్జీ ఆస్థానములోని పారశీక కవులు ఎవరు ? (అమీర్ ఖుస్రు , అమీర్ హసన్)

59. హిందువులపై అవమానకరమైన జయా పన్నును విధించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ? (అల్లాఉద్దీన్ ఖిల్జీ)

60. అల్లాఉద్దీన్ ఖిల్జీకి రాచరికంపై యున్న అభిప్రాయమేమి ?

(దైవదత్త సిద్ధాంతం)

తుగ్లక్ వంశము (1320 – 1413)

61. తుగ్లక్‌లు ఏ జాతివారు ? (కరౌనా తెగకు చెందిన తురుష్క జాతీయులు)

62. తుగ్లక్ వంశపాలనా కాలమేది ? (క్రీ.శ. 1320 - 1413)

63. తుగ్లక్ వంశ స్థాపకుడెవరు ? (గియాజుద్దీన్ తుగ్లక్)

64. తుగ్లక్ వంశంలో ప్రసిద్ధి చెందిన సుల్తానులు ఎవరు?(గియాజుద్దీన్ తుగ్లక్, మహమ్మద్‌బీన్ తుగ్లక్, ఫిరోజ్‌షా తుగ్లక్)

65. గియాజుద్దీన్ తుగ్లక్ నిర్మించిన కొత్త రాజధాని ఏది ? (తుగ్లక్ బాద్)

66. అంచలవారీగా గుఱ్ఱాల మీద వార్తలను పంపే తపాలా పద్ధతిని ప్రవేశపెట్టిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ? (గియాజుద్దీన్ తుగ్లక్)

67. గియాజుద్దీన్ తుగ్లక్ ఎప్పుడు మరణించాడు ? (క్రీ.శ. 1325 లో)

68. గియాజుద్దీన్ తుగ్లక్ తరువాత ఢిల్లీ సింహాసనమును అధిష్టించినది ఎవరు? (మహమ్మద్ బీన్ తుగ్లక్ (1325 లో))

69. ‘ పిచ్చితుగ్లక్ ’ గా పేరుపొందిన మహమ్మద్ బీన్ తుగ్లక్ మొదట పేరేమి? (జునాఖాన్)

70. విరుద్ధగుణ నిలయునిగా చిత్రీకరింపబడిన ఢిల్లీ సుల్తానెవరు ? (మహమ్మద్ బీన్ తుగ్లక్)

71. రాజధానిని ఢిల్లీ నుండి దేవగిరికి మార్చిన సుల్తాన్ ఎవరు ? (మహమ్మద్ బీన్ తుగ్లక్)

72. భారతదేశ చరిత్రలో పరమత సహనం ప్రదర్శించిన మొదటి ముస్లిం చక్రవర్తి ఎవరు ? (మహమ్మద్ బీన్ తుగ్లక్)

73. మహమ్మద్ బీన్ తుగ్లక్ పాలనాకాలం ఏది ? (క్రీ.శ. 1325 - 1351)

74. దేవగిరికి తుగ్లక్ పెట్టిన పేరు ఏది ? (దౌలతాబాద్)

75. మహమ్మద్ బీన్ తుగ్లక్ ఆస్థానానికి వచ్చిన ఈజిప్టు దేశీయుడెవరు ? (ఇబాన్ - బటటా)

76. తుగ్లక్ కాలంలో దాడి చేసిన మంగోలు నాయకుడు ఎవరు ? (టర్మాషిరిన్)

77. మంగోలు దాడులను నివారించుటకై మంగోలులకు లంచాలనిచ్చుటకు నిర్ణయించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ?

(మహమ్మద్ బీన్ తుగ్లక్)

78. దక్షిణ ఇండియాకు ఇస్లాం సంస్కృతిలో సాన్నిహిత్యము ఏర్పడుటకు కారణమైన దండయాత్ర

(మహమ్మద్ బీన్ తుగ్లక్ దక్షిణ ఇండియా దండయాత్ర)

79. మహమ్మద్ బీన్ తుగ్లక్ ఏ దండయాత్రలో మార్గమధ్యంలో మరణించినాడు? (గుజరాత్ మరియు సింధు)

80. మహమ్మద్ బీన్ తుగ్లక్ ఎపుడు ? ఎక్కడ మరణించినాడు ? (క్రీ.శ. 1351, ధట్టావద్ద)

81. మహమ్మద్ బీన్ తుగ్లక్ తరువాత ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించినది ఎవరు? (ఫిరోజ్ షా తుగ్లక్ క్రీ.శ. 1351)

82. 'రైతు బాంధవుడని ', ' ఢిల్లీ సుల్తానత్ అక్బరు'గా పేరుపొందిన ఢిల్లీ సుల్తాను ఎవరు ? (ఫిరోజ్ షా తుగ్లక్)
83. మీరట్ , తోప్రాలందలి అశోక స్థంభములను ఢిల్లీకి తరలించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ? (ఫిరోజ్ షా తుగ్లక్)
84. ఫిరోజ్ షా ఆస్థానంలోని చరిత్రకారులెవరు ? (జయాఉద్దీన్ బరానీ, షామ్స్ ఇసిరాజ్)
85. ఫిరోజ్ షా తుగ్లక్ ఏ సంవత్సరమున మరణించెను ? (క్రీ.శ. 1388)

సయ్యద్ వంశం (క్రీ.శ. 1414 - 1451)

86. తుగ్లక్ వంశం తరువాత ఢిల్లీని పాలించిన వంశమేది ? (సయ్యద్ వంశం)
87. క్రీ.శ. 1398 లో భారతదేశంపై దండెత్తి ఢిల్లీ సుల్తానత్‌ను చావుదెబ్బ కొట్టిన సమర్ ఖండ్ పాలకుడు ఎవరు? (తైమూర్)
88. తుగ్లక్ వంశంలో చివరివాడు, తైమూర్ దండయాత్ర సమయంలో ఢిల్లీ పాలకుడు అయిన సుల్తానెవరు ? (నసీరుద్దిన్ మహమ్మద్)
89. తైమూరు జన్మస్థలమేది ? (టాన్సోక్షియానా)
90. సయ్యద్ వంశ స్థాపకుడు ఎవరు ? సయ్యద్ వంశీయుల జాతి ఏది ? (తైమూర్ ప్రతినిధి ఖిజీర్ ఖాన్ , అరబ్బు జాతి)
91. సయ్యద్ వంశ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1414 - 1451)
92. సయ్యద్ వంశంలో చివరివాడు ఎవరు ? (అల్లాఉద్దీన్ ఆలంషా)

లోడీ వంశము (క్రీ.శ. 1451 - 1526)

93. లోడీ వంశ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1451 - 1526)
94. లోడీ వంశ స్థాపకుడు ఎవరు ? (బహలాల్ లోడి)
95. లోడీలు ఏ జాతీయులు ? (ఆఫ్ఘనులు)
96. లోడీ వంశ రాజులు ఎవరు? (బహలాల్ లోడీ, సికిందర్ లోడీ, ఇబ్రహీంలోడీ)
97. 'ఢిల్లీ సుల్తాన్‌ల పాలనాకాలంలో రూపొందిన క్రొంగొత్త వాస్తు శైలి ఏది ? (ఇండో - ఇస్లామిక్)
98. ఢిల్లీ సుల్తానత్ కడపటి చక్రవర్తి ఎవరు ? (ఇబ్రహీంలోడి)
99. ఢిల్లీ సుల్తానుల పతనము ఏ యుద్ధముతో పూర్తి అయినది ? ఆ యుద్ధము ఎప్పుడు జరిగింది ? (మొదటి పానిపట్టు యుద్ధం క్రీ.శ.1526)
100. మొదటి పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీంలోడీని ఓడించినదెవరు? (బాబరు)
101. క్రీ.శ. 14,15, శతాబ్దాలలో భక్తిమార్గం ద్వారా హిందూ మతోద్ధరణకు కృషి చేసిన ఉద్యమమేది ? (భక్తి ఉద్యమము)
102. రామానందుడు ఏ కాలంవాడు ? అతని జన్మస్థలం ఏది ? (క్రీ.శ. 14వ శతాబ్దంవాడు, అలహాబాద్)
103. మీరాబాయి, కబీరు ఎవరి శిష్యులు ? (రామానందుడు)
104. మీరాబాయి ఎవరు ? (రాఠోర్ వంశానికి చెందిన రాజవనిత)
105. వల్లభాచార్యుడు ఎప్పుడు ఎక్కడ జన్మించాడు ? (క్రీ.శ. 1479లో వారణాసిలో)
106. వల్లభాచార్యుడు ప్రబోధించిన మతమేది ? (శుద్ధాద్వైతము - కృష్ణ భక్తి)
107. బెంగాలులో కృష్ణ భక్తిని ప్రచారం చేసింది ఎవరు ? (చైతన్యుడు)
108. చైతన్యుడు ఎప్పుడు ? ఎక్కడ జన్మించాడు ? (క్రీ.శ. 1485లో బెంగాలులోని నాడియాలో)
109. క్రీ.శ. 15వ శతాబ్దంలో మహారాష్ట్ర భక్తి ఉద్యమ ప్రవక్త ఎవరు ? (నామదేవుడు)
110. సిక్కు మత స్థాపకుడు ఎవరు ? (గురునానక్)
111. గురునానక్ ఎపుడు, ఎక్కడ జన్మించినాడు ? (క్రీ.శ. 1469లో పంజాబులోని 'తల్వెండీ'లో)
112. హిందీ, పారశీకం, టర్కీ, అరబ్బీ భాషల మిశ్రమ భాష ఏది ? (ఉర్దూ)
113. ఉర్దూ భాషలో ఆదికవి ఎవరు ? (అమీర్ ఖుస్రూ (అల్లాఉద్దీన్ ఖిల్జీ ఆస్థాన కవి)
114. మధుర దండయాత్ర సమయంలో మాలిక్ కాఫర్ ధ్వంసం చేసిన హిందూ దేవాలయం ఏది ?(రామేశ్వర దేవాలయం)

115. ఉత్తర హిందూదేశ దండయాత్రను నిర్వహించిన అల్లాఉద్దీన్ సేనానులు ఎవరు ? (ఉల్లూఖాన్, నస్రత్ ఖాన్, జఫర్ ఖాన్, అలఫ్‌ఖాన్)

116. గుర్రముల మార్పిడి నిరోధించేందుకు గుర్రములపై ముద్రలు, అలైదర్వాజా ను నియమించిన ఢిల్లీ సుల్తాను ఎవరు ? (అల్లాఉద్దీన్‌ఖిల్జీ)

117. మహమ్మద్ బిన్ తుగ్లక్ వరంగల్లు పేరును ఏమని మార్చినాడు? (సుల్తాన్‌పూర్)

118. 'ఆగ్రా' నగరమును నిర్మించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ? (సికిందర్ షా లోడీ)

119. వ్యవసాయాభివృద్ధికై మహమ్మద్‌బిన్ తుగ్లక్ ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖపేరు ? (దివాన్ ఇకోహి)

120. లోడీ వంశీయులలో సమర్ధవంతమైన గూఢచారి శాఖను ఏర్పాటు చేసినది ఎవరు ? (సికిందర్ షా లోడీ)

121. ఢిల్లీ సుల్తానుల ప్రధానమంత్రి నేమంటారు ? (వజీర్)

122. ఢిల్లీ సుల్తానుల విదేశాంగ మంత్రి నేమందురు ? (దివాన్ - ఇ-రసాలత్)

123. ఢిల్లీ సుల్తానుల సైనిక మంత్రి నేమంటారు ? (దివాని అర్జి)

124. ఢిల్లీ సుల్తానుల సైనిక రాష్ట్రం పేరేమి ? (ఇకా)

125. ఢిల్లీ సుల్తానుల కాలంలో 'జకత్' శిస్తు ఎవరి నుండి వసూలు చేసెడివారు? (ముస్లింలనుండి)

126. ఢిల్లీ సుల్తానులు వసూలు చేసిన యుద్ధ దోపిడీ పన్నును ఏమంటారు ? (ఖామ్స్)

127. ఢిల్లీ సుల్తానులు ముస్లిమేతర రైతుల మీద వేసిన పన్నునేమందురు ? (ఖరజ్)

128. 'చాచ్ నామా ' గ్రంథకర్త ఎవరు ?, చాచ్ నామా ఎవరి చరిత్రను తెల్పుతుంది ? (మహమ్మద్ ఆలీబిన్‌బక్ , అరబ్బు దండయాత్ర)

129. తారీఖ్ - ఇ - సింధ గ్రంధాన్ని ఎవరు ఎప్పుడు రచించారు ? (మీర్ మహమ్మద్ మసూమ్, క్రీ.శ.1600లో)

130. 'తబ్ కత్ - ఇ - నజీర్ అనే గ్రంథాన్ని ఎవరు రచించారు ? అది ఎవరి చరిత్రను తెల్పుతుంది ? (మినహజ్ సిరాజ్, మహమ్మద్ ఘోరీ దండయాత్రలు)

దక్షిణ భారతదేశ రాజ్యాలు

(బి) యాదవులు

131. దక్షిణాపథమున కళ్యాణి చాళుక్య శిథిలాలపై వెలసిన మహారాష్ట్ర రాజ్యమేది? (దేవగిరి యాదవ రాజ్యం)

132. దేవగిరి యాదవ వంశ మూలపురుషుడు ఎవరు ? (ధృడ ప్రహారుడు)

133. ధృఢ ప్రహారుని పాలనా కాలమేది ? (క్రీ.శ 860 - 880)

134. దృఢ ప్రహారుని రాజధాని ఏది ? (చంద్రాదిత్య పురం)

135. స్వతంత్ర యాదవ రాజ్యాన్ని స్థాపించినదెవరు ? (ఐదవ భిల్లముడు)

136. కాకతీయ రుద్రుని వధించిన యాదవ రాజు ఎవరు? (భిల్లముని కుమారుడు జైతుగి)

137. యాదవ రాజ్యము తెలంగాణా ప్రాంతంలోనికి విస్తరింప చేసిన యాదవరాజు ఎవరు ? (జైతుగి)

138. యాదవ రాజులలో సుప్రసిద్ధుడు ఎవరు ? (జైతుగి కుమారుడైన సింఘణ)

139. సుప్రసిద్ధ రచయిత, విద్వాంసుడైన హేమాద్రి ఎవరి మంత్రి ? (యాదవ మహదేవుడు)

140. క్రీ.శ. 1294లో యాదవ రాజ్యంపై దండెత్తి యాదవరాజైన రామచంద్ర దేవుని ఓడించిన ఢిల్లీ సుల్తాను ఎవరు? (అల్లాఉద్దీన్ ఖిల్జీ)

141. అల్లాఉద్దీన్ సేనానియైన మాలిక్ కాఫర్ చే వధింపబడిన యాదవ రాజు ఎవరు ? (శంకర దేవుడు)

142. యాదవ రాజులలో చివరివాడు ఎవరు? (హరపాలదేవుడు)

143. యాదవుల రాజధాని ఏది ? (దేవగిరి)

144. యాదవుల మాతృభాష ఏది ? (మారాఠి)

145. యాదవ హరపాలదేవుని ఓడించి వధించిన ఢిల్లీ సుల్తాను ఎవరు ? (ముబారక్ షా ఖిల్జీ)

146. ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త, భాస్కరాచార్యుని కుమారుడైన లక్ష్మీధరుడు ఎవరి ఆస్థాన విద్యాపతి ? (జైతుగి)
147. మరాఠీ భాషలో ఆదికవి ఎవరు ? (ముకుందరాయుడు)
148. వివేక సింధు అను వేదాంత గ్రంథమును వ్రాసినదెవరు ? (ముకుందరాయుడు)
149. మరాఠీ భాషలో మొదటి గ్రంథమేది ? (జ్ఞానేశ్వరీయము)
150. యాదవులు ఎవరి భక్తులు ? (విష్ణువు)
151. యాదవుల కాలంనాటి మహారాష్ట్ర భక్తి ఉద్యమ ప్రవక్తలెవరు ? (జ్ఞానదేవుడు, నామదేవుడు, జనాబామ్)
152. 'సంగీత రత్నాకరము'ను రచించిన 'సారంగదేవుడు ' ఎవరి ఆస్థాన కవి? (యాదవ సింఘణ)
153. యాదవ కృష్ణుని సేనాని, ' జల్హన' సంకలనం చేసిన సంస్కృత గ్రంథమేది? (సూక్తి ముక్తావళి)
154. సంస్కృత రచయితలలో మేటి , యాదవ మహదేవుని మంత్రి ' హేమాద్రి' రచించిన గ్రంథాలేవి ? (చతురభర్గ చింతామణి, దానవాక్యావళి)
155. యాదవుల రాజచిహ్నమేది ? (గరుడుడు)

హోయసాలులు

156. హోయసాలుల మూలపురుషుడు ఎవరు ? (సాలుడు)
157. హోయసాలుల ప్రాభవమునకు పునాది వేసినవాడు ఎవరు ? (భిత్తిదేవ విష్ణువర్ధనుడు)
158. హోయసాలులు ఏ ప్రాంత పాలకులు ? (కర్ణాటక)
159. హోయసాలుల రాజధాని ఏది ? (ద్వార సముద్రం (హలిబేటు)
160. హోయసాల రాజులు పోషించిన భాషలు ఏవి ? (సంస్కృతము, కన్నడము)
161. స్వతంత్ర హోయసాల రాజ్యస్థాపకుడెవరు ? (రెండవ బల్లాలుడు)
162. 'బల్లాలకశకం' ను ఎవరు ప్రారంభించెను ? (రెండవ బల్లాలుడు)
163. ' చోళ రాజ్య పున: వ్యవస్థాపకుడు' అని పేరు పొందిన హోయసాల రాజు ఎవరు? (రెండవ నరసింహుడు)
164. హోయసాలుల రాజులలో గొప్పవాడెవరు? (మూడవ బల్లాలుడు)
165. ద్వైత సిద్ధాంత ప్రవక్త మధ్వాచార్యులు ఎవరి కాలంవాడు ? (హోయసాలులు)
166. కన్నడ భాషలో మొదటి నవల అయిన 'లీలావతి' ని వ్రాసింది ఎవరు ? (నేమి చంద్రుడు)
167. ' అభినవపంప ' బిరుదాంకితుడైన ' 'నాగచంద్రుడు' వ్రాసిన గ్రంథమేది? (జైన రామాయణము)
168. భిత్తిదేవ విష్ణువర్ధనుడు నిర్మించిన ఆలయం ఏది ? (బేలూరులోని చెన్నకేశవాలయము)
169. ద్వార సముద్రం 'హోయలేశ్వర దేవాలయం' నిర్మించింది ' ఎవరు ? (హోయసాల మొదటి నరసింహుడు)
170. హోయసాలుల కాలంనాటి సంస్కృత గ్రంథాలలో ముఖ్యమైనవి ఏవి ? (ప్రస్థాన త్రయ భాష్యాలు)

కాకతీయులు

171. కాకతీయులు ఎవరు ? (క్రీ.శ. 1000 నుండి 1323 వరకు తెలుగునేలను పాలించిన ఆంధ్ర రాజులు)
172. కాకతీయులని పేరు ఏ దేవతను ఆరాధించుట వలన వచ్చినది ? (కాకతి)
173. కాకతీయుల జన్మస్థలమేది ? (కాకతిపురము)
174. కాకతీయుల పాలనాకాలమేది ? (క్రీ.శ. 1000 - 1323)
175. కాకతి వంశానికి పునాదులు వేసిన వాడు ఎవరు ? (గుండయ)
176. కాకతీయులు మొదట ఎవరి సామంత రాజులు ? (తూర్పు చాళుక్యులు)
177. స్వతంత్ర కాకతీయ రాజ్యమును నిర్మించింది ఎవరు ? (రెండవ ప్రోలరాజు)
178. కాకతీయుల మొదట రాజధాని ఏది ? (హనుమకొండ)
179. కాకతీయుల మలి రాజధాని ఏది ? (ఓరుగల్లు)
180. ప్రోలరాజు ఎవరి చేతిలో హతుడయ్యెను ? (ఛందోలు రాజు)

181. తన తండ్రిని వధించిన వెలనాటి చోడులపై ప్రతీకారం తీర్చుకున్న కాకతీయ రాజు ఎవరు ? (రుద్రదేవుడు లేక మొదటి ప్రతాపరుద్రుడు)
182. రుద్రదేవుడు రచించిన గ్రంథమేది ? (నీతి సారము)
183. యాదవ రాజైన జైతుగిచే వధింపబడిన కాకతీయ రాజెవరు ? (రుద్రదేవుడు)
184. యాదవులకు బంధీగా చిక్కిన కాకతీయ రాజు ఎవరు? (గణపతి దేవుడు)
185 . కాకతీయ చక్రవర్తులలో అగ్రగణ్యుడు ఎవరు? (గణపతిదేవుడు)
186. గణపతి దేవుడు ఎప్పుడు రాజ్యమునధిష్టించెను ? (క్రీ.శ. 1209 లో)
187. హనుమకొండ నుంచి ఓరుగల్లుకు రాజధానిని మార్చిన కాకతీయరాజు ఎవరు? (గణపతి దేవుడు)
188. గణపతి దేవుడుచే ఓడింపబడిన యాదవ రాజు ఎవరు? (కృష్ణుడు)
189. గణపతి దేవుని పాలనా కాలమేది ? (క్రీ.శ. 1209 - 1262)
190. గణపతి దేవుడు ఎప్పుడు మరణించెను ? (క్రీ.శ. 1262)
191. గణపతి దేవుని అనంతరం కాకతీయ రాజ్యసింహాసనము అదీష్టించిన దెవరు ? (గణపతి దేవుని పెద్దకుమార్తె అయిన రుద్రమదేవి)
192. రుద్రమదేవిచే ఓడింపబడిన యాదవ రాజు ఎవరు. (మహాదేవుడు)
193. రుద్రమదేవి కాలమున కాకతీయ రాజ్యమును సందర్శించిన వెనిస్ వర్తకుడు ఎవరు ? (మార్కోపోలో)
194. రుద్రమదేవి తరువాత కాకతీయ సింహాసనమును అధిష్టించినది ఎవరు? (ప్రతాపరుద్రుడు)
195. కాకతీయ చక్రవర్తులలో చివరివాడు ఎవరు? (ప్రతాపరుద్రుడు)
196. ఒరుగల్లుపై ఏ సంవత్సరమున ముస్లింలు మొదటి దండయాత్ర చేసారు? (క్రీ.శ. 1300)
197. క్రీ.శ. 1308 లో కాకతీయ ప్రతాపరుద్రుని ఓడించిన అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనాని ఎవరు? (మాలిక్ కాఫర్)
198. ప్రతాపరుద్రుని ఓడించి బంధీగా పట్టుకొని ఢిల్లీకి తీసుకొనిపోయిన ముస్లిం సేనాని ఎవరు? (జునాఖాన్)
199. కాకతీయ ప్రతాపరుద్రుడు ఏ నదీ తీరంలో ఆత్మహత్య చేసుకున్నాడు? (నర్మదా)
200. కాకతీయుల ముఖ్య రేవు పట్టణము ఏది ? (మోటుపల్లి)
201. కాకతీయులు ఆదరించిన మతమేది ? (వీరశైవ మతము)
202. కాకతీయులు పోషించిన భాష ఏది? (సంస్కృతము)
203. ప్రతాపరుద్రుని 'యశోభూషణము' అను అలంకార శాస్త్రమును వ్రాసినదెవరు? (విద్యానాధుడు)
204. జాయపసేనాని వ్రాసిన గ్రంథమేది ? (నృత్త రత్నావళి)
205. పాల్కురికి సోమనాధుడు రచించిన గ్రంథాలేవి ? (బసవపురాణము, పండితారాధ్య చరిత్రము)
206. కాకతీయుల కాలంలోని సుప్రసిద్ధ తెలుగు కవి ఎవరు ? (తిక్కన సోమయాజి)
207. తిక్కన సోమయాజి రచించిన గ్రంథాలేవి ? (ఆంధ్ర మహా భారతము, ఉత్తర రామాయణము)
208. తిక్కనకు గల బిరుదులేవి ? (కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు)
209. 'రంగనాథ రామాయణము ' రచించినది ఎవరు ? (గోనబుద్దారెడ్డి)
210. 'మార్కండేయ పురాణము'ను రచించినది ఎవరు ? (మారన)

పాండ్యులు

211. క్రీ.శ. 13వ శతాబ్దంలో పాండ్యుల ప్రతిష్టను పునరుద్ధరించినవాడు ఎవరు? (కడుంగన్)
121. పాండ్య రాజులలో అగ్రగణ్యుడు ఎవరు? (జాటవర్మ కులశేఖరుడు)
213. పాండ్య రాజ్యం ఏది? (నేటితమిళనాడులోని తిరుచెనాపల్లి, తంజావూరు, సేలం, కోయంబత్తూరు జిల్లా ప్రాంతం)
214. పాండ్యుల రాజధాని ఏది ? (మధురై)
215. పాండ్యుల ముఖ్య రేవు పట్టణం ఏది ? (కమాల్)
216. కులశేఖర పాండ్యుని కాలంలో పాండ్య రాజ్యమును సందర్శించిన వెనిస్ యాత్రికుడుఎవరు ? (మార్కోపోలో)

217. సింహళరాజును ఓడించి భుద్ధ ధాతువుని తెచ్చిన పాండ్య రాజెవరు? (కుల శేఖర పాండ్యుడు)
218. సాండగ్య రాజ్యముపై దేడెత్తిన ముస్లిం సేనాని ఎవరు ? (మాలిక్‌కాఫర్)
219. పాండ్యులు ముస్లింలలో అవలంభించిన యుద్ధం ఏది ? (గెరిల్లా యుద్ధపద్దతి)
220. పాండ్య రాజ్యమును ఢిల్లీ సుల్తానత్ సామ్రాజ్యంలో కలిపినది ఎవరు? (మహమ్మద్ బిన్ తుగ్లక్)

దక్షిణ భారతదేశంలో స్వాతంత్రోద్యమాలు

మునుసూరి నాయకులు

221. కాకతీయుల అనంతరం వరంగల్లు ప్రాంతంలో హిందూ స్వాతంత్రోద్యమమునకు నాయకత్వం వహించినది ఎవరు ?
(బెండపూడి అన్నమంత్రి ,రేచర్ల సింగమ నాయకుడు, మునుసూరి ప్రోలయ నాయకుడు)
222. స్వతంత్ర మునుసూరి నాయక రాజ్య స్థాపకుడు ఎవరు ? (కాపయనాయకుడు)
223. కాపయనాయకుని రాజధాని ఏది ? (ఓరుగల్లు)
224. 'ఆంధ సురత్రాణ' బిరుదు పొందినది ఎవరు ? (కాపయనాయకుడు)
225. కాపయనాయకుని కుమారుడైన అనపోతానాయకుని వధించిన బహమనీ సుల్తాను ఎవరు ? (మహమ్మద్ షా)
226. కాపయనాయకుని ఓడించి ఓరుగల్లును జయించినదెవరు ? (రేచర్ల అనపోతానాయకుడు)

రేచర్ల పద్మ నాయకులు

227. పద్మనాయకులకు మరొక పేరేమి ? (వెలయ)
228. రేచర్ల పద్మనాయక రాజ్యం స్థాపించినది ఎవరు ? (సింగమ నాయకుడు)
229. రేచర్ల పద్మనాయకులలో అగ్రగణ్యుడు ఎవరు? (అనపోతానాయకుడు)
230. రేచర్ల పద్మనాయకుల రాజధాని ఏది ? (రాచకొండ)
231. దేవర కొండ దుర్గమును నిర్మించినది ఎవరు? (అనపోతా నాయకుడు)
232. రేచర్ల పద్మనాయకులలో చివరివాడు ఎవరు ? (రెండవ సింగమనాయకుడు)
233. ఓరుగల్లు శాశ్వతంగా ఎవరికాలంలో బహమనీల వశమయినది ? (సింగమనాయకుడు)

రెడ్డి రాజులు

234. రెడ్డి రాజులు ఏ వంశీయులు ? (దేసటి)
235. స్వతంత్ర రెడ్డి రాజ్యమును స్థాపించినది ఎవరు ? (ప్రోలయవేమారెడ్డి)
236. ప్రోలయవేమారెడ్డి రాజధాని ఏది ? (అద్దంకి)
237. ప్రోలయవేమారెడ్డి పాలనా కాలమేది ? (క్రీ.శ. 1325 - 1353)
238. ' ధర్మప్రతిష్టాపన గురు' అను బిరుదు పొందిన రెడ్డి రాజు ఎవరు? (ప్రోలయవేమారెడ్డి)
239. రెడ్డిరాజుల రాజధానిని ' అద్దంకి' నుండి 'కొండవీటి'కి మార్చిన రెడ్డి రాజు ఎవరు ? (అనపోతారెడ్డి)
240. రెడ్డిరాజులలో అగ్రగణ్యుడు ఎవరు ? (అనవేమారెడ్డి)
241. 'కర్పూర వసంతరాయలు' గా పేరుపొందిన రెడ్డిరాజు ఎవరు? (కుమారగిరి రెడ్డి)
242. రెడ్డిరాజులలో అంతర్యుద్ధము ఏ రాజు కాలములో ప్రారంభమైంది (కుమరగిరి రెడ్డి కాలంలో)
243. కుమారగిరిరెడ్డి కాలములో రెడ్డి రాజ్యంపై దాడి చేసిన విజయనగర చక్రవర్తి ఎవరు ? (రెండవ హరి హరరాయలు)
244. రాజమండ్రి రెడ్డి రాజ్యస్థాపకుడు ఎవరు ? (కాటయ వేమారెడ్డి)
245. ' సర్వజ్ఞ చక్రవర్తి ' ఎవరు ? (పెద కోమటి వేమారెడ్డి)
246. కొండవీటి రెడ్డి రాజులలో చివరి వాడు ఎవరు? (వీర భద్రారెడ్డి)
247. ఆంధ్ర మహాభారతాన్ని పూర్తి చేసిన ఎర్రాప్రగ్గడ ఎవరి ఆస్థానకవి ? (ప్రొలయ వేమారెడ్డి)
248. 'ఆంధ్రమహాభాగవతమున ' ను రచించింది ఎవరు ? (బమ్మెర పోతన)

249. కుమార గిరిరెడ్డి వ్రాసిన నాట్య శాస్త్ర గ్రంథమేది ? (వసంత రాజీయము)
250. పెదకోమటి వేమారెడ్డి రచించిన గ్రంథాలేవి ? (సాహిత్య చింతామణి, సంగీత చింతామణి, శృంగార దీపిక)
251. శ్రీనాథ కవి సార్వభౌముడు ఎవరి ఆస్థానకవి ? (పెదకోమటి వేమారెడ్డి)
252. శ్రీనాథుడు రచించిన గ్రంథాలేవి ? (శృంగార నైషధం, హర విలాసము, కాశీఖండం, పల్నాటి చరిత్రం)
253. శ్రీనాథుడు ఓడించిన విజయనగర ఆస్థాన పండితుడు ఎవరు? (గౌడ డింఢిమ భట్టు)

13. విజయనగర బహమనీ రాజ్యాలు

(బి) విజయనగర రాజ్యము

1. విజయనగర సామ్రాజ్య స్థాపన ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ. 1336)
2. విజయనగర రాజ్య స్థాపకులు ఎవరు ? (హరిహరరాయలు, బుక్కరాయలు)
3. విజయనగర సామ్రాజ్య స్థాపనా ప్రేరకులు ఎవరు? (విద్యారణ్య స్వామి)
4. విజయనగర చరిత్ర వ్రాసిన దెవరు ? (రాబర్టు సీవెల్)
5. విజయనగర సామ్రాజ్య పాలనా కాలమేది ? (క్రీ.శ. 1336 - 1680)
6. విజయనగర సామ్రాజ్యమును పాలించిన రాజవంశములేవి ?
(1. సంగమ వంశము క్రీ.శ. 1336 - 1485, 2. సాళువ వంశము క్రీ.శ.1485 - 1505 3.తుళువ వంశము క్రీ.శ. 1505 - 1576 4. అరవీటి వంశము క్రీ.శ. 1570 - 1680)

సంగమ వంశము

7. సంగమ వంశస్థాపకులు ఎవరు? (హరిహర రాయలు, బుక్కరాయలు)
8. హరిహర, బుక్క రాయల తండ్రి ఎవరు? (సంగముడు)
9. విజయనగర రాజ్యమును పాలించిన మొదటి రాజు ఎవరు ? (మొదటి హరి హర రాయలు)
10. బుక్కరాయల కాలంలో జరిగిన ముఖ్య సంఘటన ఏమి ? (మధురా విజయము)
11. కంపరాయల మధుర జైత్రయాత్రను ఇతివృత్తముగా స్వీకరించి అతని భార్య గంగాదేవి రచించిన గ్రంథమేది? (మధురా విజయము)
12. బహమనీ - విజయనగర రాజ్యాల మధ్య దీర్ఘకాల పోరుకు ఏ విజయనగర రాజు కాలంలో నాంది పలికింది ? (బుక్కరాయలు)
13. బుక్కరాయల ఆస్థానంలోని సుప్రసిద్ధ తెలుగు కవి ఎవరు? (నాచన సోముడు)
14. సంగమ వంశ రాజులలో అగ్రగణ్యుడు ఎవరు ? (రెండవ దేవరాయలు (లేక) ప్రౌఢ దేవరాయలు)
15. ప్రౌఢదేవరాయల సేనాని ఎవరు? (లక్కణ్ణ)
16. ప్రౌఢదేవరాయలు కాలమున విజయనగరమును సందర్శించిన ఇటలీ యాత్రికుడు ఎవరు ? (నికోలోకాంటి)
17. ప్రౌఢదేవరాయలు కాలమున విజయనగరమును సందర్శించిన పారశీక రాయబారి ఎవరు ? (అబ్దుల్ రజాక్)
18. ప్రౌఢదేవరాయలు ఆస్థానంలోని సుప్రసిద్ధ కన్నడ కవి, వీరశైవ రచయిత ఎవరు ? (చామరసు)
19. ప్రౌఢ దేవరాయలు రచించిన సంస్కృత గ్రంథాలేవి ? (మహానాటక సుధానిధివృత్తి)
20. శ్రీనాథ కవి సార్వభౌమునకు కనకాభిషేకం చేసిన విజయనగర రాజు ఎవరు ? (ప్రౌఢ దేవరాయలు)
21. సంగమ వంశంలో చివరివాడు ఎవరు? (ప్రౌఢ దేవరాయలు)
22. మొదటిసారిగా తురుష్కులను కొలువులో చేర్చుకొనిన విజయనగర రాజు ఎవరు ? (ప్రౌఢ దేవరాయలు)
23. విజయనగరములోని ' విఠలస్వామి ఆలయాన్ని' నిర్మించింది ఎవరు ? (ప్రౌఢ దేవరాయలు)
24. ప్రౌఢదేవరాయల పాలనా కాలమేది ? (క్రీ.శ. 1422 - 1446)

సాళువవంశము

25. సంగం వంశం తరువాత విజయనగర సామ్రాజ్యమును పాలించిన రాజవంశం ఏది ? (సాళువ వంశం)
26. సాళువ వంశ పాలనా కాలమేది ? (క్రీ.శ.1485 - 1505)
27. సంగమ వంశాన్ని తుదముట్టించి విజయనగరాన్ని స్వాధీనం చేసుకున్న విజయనగర రాజుల సేనాని ఎవరు? (సాళువ నరసింహరాజు)
28. సాళువ నరసింహరాయలు ఆస్థానంలోని సంస్కృత పండితుడు ఎవరు ? (రాజనాథ డిండిముడు)
29. 'సాళువాభ్యుదయము' ను రచించింది ఎవరు ? (రాజనాథ డిండిముడు)
30. సాళువ నరసింహరాయలు ఆస్థానంలోని తెలుగు కవి ఎవరు? (పిల్లలమర్రి పినవీరభద్రుడు)
31. పిల్లలమర్రి పినవీరభద్రుడు తెలుగులో వ్రాసిన గ్రంథములు ఏవి ? (జైమిని భారతం, శృంగార శాకుంతలము)
32. సాళువ వంశంలో చివరివాడు ఎవరు ?(ఇమ్మడి నరసింహరాయలు)

తుళువ వంశం

33. సాళువ వంశ పాలకుడైన ఇమ్మడి నరసింహరాయలను వధించి, విజయ నగర సింహాసనం ఆక్రమించి తుళువ వంశమును స్థాపించినది ఎవరు? (తుళువవీర నరసింహరాయలు)
34. తుళువ వంశ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1505 - 1576)
35. తుళువ వంశంలోనే కాక విజయనగర రాజులలో కూడ అగ్రగణ్యుడు ఎవరు ? (శ్రీ కృష్ణ దేవరాయలు)
36. శ్రీ కృష్ణ దేవరాయల పాలనా కాలమేది ? (1509 - 1529)
37. శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానమును సందర్శించిన పోర్చుగీసు వర్తకుడు ఎవరు? (డామింగోపేస్)
38. శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థానం పేరేమి ? (భువన విజయము)
39. శ్రీ కృష్ణ దేవరాయల మంత్రి ఎవరు? (తిమ్మరుసు)
40 . శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన కవుల పేరేమి ? (అష్ట దిగ్గజములు)
41. ఆంధ్ర కవితా పితామహుడైన అల్లసాని పెద్దన రచించిన ప్రబంధమేది ? (మనుచరిత్ర)
42. నంది తిమ్మన ఎవరి ఆస్థాన కవి ? ఆయన వ్రాసిన గ్రంథమేది ?(శ్రీకృష్ణ దేవరాయలు, పారిజాతాపహరణము)
43. సంస్కృతమున ' సంగీత సూర్యోదయము'ను రచించిన లక్ష్మీ నారాయణ కవి ఎవరి ఆస్థానంలోని వాడు ? (శ్రీకృష్ణ దేవరాయలు)
44. శ్రీకృష్ణ దేవరాయలు వ్రాసిన తెలుగు ప్రబంధమేది ? (అముక్తమాల్యద)
45. శ్రీకృష్ణ దేవరాయలు తన తల్లి పేరుతో నిర్మించిన నగరం పేరేమి ? (నాగలాపురం)
46. విజయనగరంలో శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించిన దేవాలయాలు ఏవి ? (కృష్ణ స్వామి దేవాలయం, హజారా రామాలయము)
47. శ్రీ కష్ణ దేవరాయల బిరుదులేవి ? (ఆంధ్రభోజ, సాహితీ సమరాంగణ యవన రాజ్యస్థాపనాచార్య)
48. 'పాండురంగ మహాత్మ్యం'ను రచించిన తెనాలి రామకృష్ణుడు ఎవరి ఆస్థానములోని వాడు ? (శ్రీకృష్ణ దేవరాయలు)
49. శ్రీకృష్ణదేవరాయలు చేతిలో దివానీ, కోవిలకొండ యుద్ధాలలో ఓడిపోయిన బీదర్, బీజపూర్, సుల్తానులు ఎవరు? (మహమ్మద్ యూసఫ్, ఆదిల్ షా)
50. రాయచూర్ యుద్ధంలో శ్రీకృష్ణ దేవరాయల చేతిలో ఓడిన బీజపూర్ సుల్తాను ఎవరు? (ఇస్మాయిల్ ఆదిల్ షా)
51. శ్రీకృష్ణ దేవరాయల తూర్పు దిగ్విజయ యాత్రకు చిహ్నములుగా విజయస్థంభములు గల ప్రదేశములేవి ? (సింహాచలము , పోట్నూరు)
52. శ్రీకృష్ణ దేవరాయలుతో సంధి చేసికొని తన కుమార్తె అయిన అన్నపూర్ణా దేవిని అతనికిచ్చి వివాహం చేసిన గజపతి రాజు ఎవరు ? (ప్రతాపరుద్ర గజపతి)
53. శ్రీకృష్ణ దేవరాయలు తరువాత విజయనగర సింహాసనము అధిష్టించింది ఎవరు ? (అచ్యుత దేవరాయలు)
54. మొగలు సామ్రాజ్య స్థాపకుడైన బాబరుకు సమకాలికుడైన విజయనగర రాజు ఎవరు ? (శ్రీకృష్ణ దేవరాయలు)

55. శ్రీ కృష్ణ దేవరాయలు ఎప్పుడు మరణించాడు ? (క్రీ.శ. 1529 లో)

56. దక్షిణ దేశమున విజయనగర సామ్రాజ్యానికి చరమ గీతం పాడిన యుద్ధము ఏది ? (తళ్ళికోట యుద్ధం (లేదా) రాక్షస - తంగడి యుద్ధం)

57. తళ్ళికోట యుద్ధం ఎప్పుడు జరిగింది ? ఎవరెవరి మధ్య జరిగింది ? (క్రీ.శ. 1565లో రామరాయలు నాయకత్వంలోని విజయనగర సైన్యానికి, బీజాపూర్ సుల్తాను ఆలీ ఆదిల్ షా నాయకత్వంలోని బహమనీ రాజ్యకూటమికి)

58. తుళువ వంశంలో చివరివాడు ఎవరు ? తుళువ వంశం ఎప్పుడు అంతరించింది? **(సదాశివ రాయలు, క్రీ.శ. 1576 లో)**

ఆరవీటి వంశం

59. ఆరవీటి వంశ స్థాపకుడు ఎవరు ? (తిరుమల రాయలు)

60. ఆరవీటి వంశీయుల రాజధానులు ఏవి ? (పెనుగొండ, నెల్లూరు)

61. ఆరవీటి వంశీయుల పాలనా కాలమేది ? (క్రీ.శ. 1570 - 1680)

62. 'వసు చరిత్రను రచించిన రామరాజ భూషణుడు ఎవరి ఆస్థాన కవి ? (తిరమలరాయలు)

63. ఆరవీటి వంశస్థులలో గొప్పవాడు ఎవరు ? (రెండవ వేంకటపతి రాయలు)

64. మొగలు చక్రవర్తియైన అక్బరు పాదుషా సార్వబౌమాధికారాన్ని నిరాకరించిన ఆరవీటి వంశ ప్రభువు ఎవరు ? (రెండవ వేంకటపతిరాయలు)

65. 'రెండవ ఆంధ్రభోజుడు' అని ప్రసిద్ధి చెందిన విజయనగర రాజు ఎవరు? (రెండవ వేంకటపతి రాయలు)

66. రెండవ వేంకటపతి రాయల ఆస్థానంలోని సుప్రసిద్ధ తెలుగు కవులెవరు? (తెనాలి రామకృష్ణుడు , పింగళి సూరన)

67. ఆరవీటి వంశంలో చివరి పాలకుడు ఎవరు? అతడు ఎప్పుడు మరణించాడు ? (మూడవ శ్రీరంగరాయలు , క్రీ.శ. 1680 లో)

నాయక రాజ్యాలు

తంజావూరు నాయకులు

68. తంజావూరు నాయక రాజులలో మొదటివాడు ఎవరు ? (చెవ్వప్ప నాయకుడు క్రీ.శ. 1535 - 1561)

69. తంజావూరు చవ్వప్ప నాయక రాజు మంత్రి ఎవరు ? (గోవింద దీక్షితులు)

70. తంజావూరు నాయక రాజులలో గొప్పవాడు ఎవరు? (రఘునాధరాయలు)

71. పోర్చుగీసువారి దుండగాలను అరికట్టిన తంజావూరు నాయకరాజు ఎవరు? (రఘునాధ రాయలు)

72. రఘునాధరాయలు ఆస్థానంలోని వైదిక విద్వాంసులు ఎవరు ? (గోవింద దీక్షితులు , యజ్ఞనారాయణ దీక్షితులు)

73. రఘునాధరాయలు ఆస్థానంలోని తెలుగు కవి ఎవరు ? (చేమకూర వేంకటకవి)

74. రఘునాధరాయలు ఆస్థానంలోని కవయిత్రులు ఎవరు ? (రామభద్రాంబ, మధురవాణి)

75. రఘునాధరాయలు రచించిన గ్రంథాలు ఏవి ? (సంగీత సుధ, వాల్మీకి చరిత్ర, పారిజాతాపహరణ నాటకం)

76. తెలుగులో ' యక్షగానములు ' ఎవరి కాలములో ప్రారంభమైనవి ? (విజయరాఘవుడు క్రీ.శ. 1633 - 1673)

77. తంజావూరు నాయకరాజులలో చివరివాడు ఎవరు ? (చంగమలదాసు క్రీ.శ. 1673 - 1676)

78. చంగమలదాసును తొలగించి తంజావూరు సింహాసనము నాక్రమించిన బీజపూర్ సేనాని ఎవరు? (వెంకోజి)

మధుర నాయకులు

79. మధుర నాయక రాజ్యాన్ని స్థాపించినదెవరు? (విశ్వనాథ నాయకుడు)

80. విజయనగర రాజ్యాన్ని ధిక్కరించి మధుర రాజ్య స్వాతంత్ర్యాన్ని ప్రకటించింది ఎవరు ? (ముత్తు వీరప్ప నాయకుడు క్రీ.శ.1602 - 1623)

81. మధుర నాయక రాజులలో అగ్రగణ్యుడు ఎవరు ? (తిరుమలనాయకుడు)

82. తిరుచురాపల్లి నుండి రాజధానిని మధురకు మార్చినది ఎవరు? (తిరమల నాయకుడు)
83. తిరుమల నాయకుని ఆస్థానంలోని కవులు ఎవరు ? (నీలకంఠ దీక్షితులు , కామేశ్వరకవి)
84. నీలకంఠదీక్షితులు వ్రాసిన కావ్యాలు ఏవి ? (శివలీలా వర్ణనము, నీలకంఠ విజయము)
85. రెండవ చొక్కనాథుని అనంతరం మధురను పాలించిన అతని భార్య ఎవరు? (మీనాక్షి)
86. సత్యభామా స్వాంతన కర్త ఎవరు ? (కామేశ్వరకవి)
87. రెండవ వేంకటపతినాయకుడు ముత్తువీరప్పనాయకుని ఏ యుద్ధంలో ఓడించెను ? (పళ్ళంకోట యుద్ధంలో)
88. మీనాక్షీ దేవిని మోసగించి మధురను ఆక్రమించిన కర్ణాటక నవాబు ఎవరు? (చందాసాహెబ్)
89. మధుర నాయక రాజులలో చివరివాడు ఎవరు ? (రెండవ చొక్కనాథుడు క్రీ.శ.1689 - 1739)
90. మైసూరునాయక రాజ్య స్థాపకుడు ఎవరు? (చామరాజు) (క్రీ.శ.1617-1637)

మైసూరు నాయకులు

91. మైసూరునాయక రాజులలో సుప్రసిద్ధుడు ఎవరు ? (చిక్క దేవరాయలు)
92. చిక్క దేవరాయల రాజధాని ఏది? (శ్రీరంగపట్టణం)
93. ఆధునిక మైసూరు రాష్ట్ర నిర్మాత ఎవరు ? ((చిక్క దేవరాయలు)
94. తెలుగు వచన భారత కర్తఐన కళువెవీరరాజు ఎవరి ఆస్థానంలోని వాడు? (చిక్క దేవరాయలు)
95. క్రీ.శ. 1761లో మైసూరు రాజ్యాన్ని ఆక్రమించిన సేనాని ఎవరు ? (హైదర్ ఆలీ)

(బి) బహమనీ రాజ్యాలు

96. బహమనీ రాజ్యం ఎప్పుడు స్థాపించబడినది ? (క్రీ.శ. 1347 లో)
97. బహమనీ రాజ్యస్థాపకుడు ఎవరు? (హసన్ గంగుబహమని)
98. హసన్‌గంగు బహమని ఏ పేరుతో సింహాసనము నధిష్టించెను?
(అబుల్ ముజఫర్ అల్లాఉద్దీన్‌మహమ్మద్ షా బహమిని)
99. బహమిన్ షా రాజధాని ఏది ? (గుల్బర్గా)
100. అల్లాఉద్దీన్ బహమన్ షా రాజ్యస్థాపనలో సహాయము చేసినది ఎవరు? (కాపయనాయకుడు)
111. తెలంగాణా ప్రాంతాన్ని బహమనీ రాజ్యంలో విలీనం చేసిన బహమనీ సుల్తాను ఎవరు? (రెండవ అహమ్మద్ షా)
112. రెండవ అరిస్టాటిల్ అని పేరుపొందిన బహమనీ సుల్తాన్‌ఎవరు ? (రెండవ అహమ్మద్ షా)
113. 'ప్రాచ్యదేశపు నీరో' అని దూషింపబడిన బహమనీ సుల్తాన్ ఎవరు ? (హుమయూన్)
114. బహమనీ రాజధానిని ' గుల్బర్గా' నుండి ' బీదర్' కు మార్చిన బహమనీ సుల్తాన్ ఎవరు ? (రెండవ అహమ్మద్ షా)
115. బహమనీ సుల్తానులలో గొప్పవాడెవరు ? (మూడవ మహమ్మద్ షా)
116. మూడవ మహమ్మద్ షా రాజ్యవైభవానికి కారకుడు ఎవరు ? (అతని మంత్రి గవాన్)
117. మహమ్మద్ గవాన్ ఏ దేశస్తుడు ? (పారశీకము)
118. పంటపొలములను సర్వే చేయించి పంటను బట్టి శిస్తు నిర్ణయ విధానాన్ని ప్రవేశపెట్టిన బహమనీ సుల్తాన్ మూడవ మహమ్మద్ షా ప్రధాన మంత్రి ఎవరు ? (గవాన్)
119. బహమనీ రాజ్యపాలకులలో చివరివాడు ఎవరు? (కాలీముల్లా)
120. పారశీక వాస్తు శిల్ప కళా రీతులు దక్షిణ ఇండియాలో వ్యాపించుటకు కారకులైన సుల్తానులు ఎవరు ? (బహమనీ సుల్తానులు)
121. బహమనీ రాజ్యం విచ్ఛిన్నమై ఏర్పడిన ఐదు ముస్లిం రాజ్యాలు ఏవి ?
(బీదర్, బీరార్, బీజాపూర్, అహమ్మద్ నగర్ , గోల్కొండ)
122. బీరార్‌లో ఇమ్మద్ షాహీ వంశాన్ని స్థాపించిన వాడు ఎవరు? (ఫతుల్లా)
123. బీరార్ రాజధాని ఏది ? (ఎలిచ్‌పూర్)

124. రాక్షసి - తంగడి యుద్ధంలో బీరార్ ఆటస్థలము వహించుటకు కారకుడు? (తుఫాల్ ఖాన్)
125. బీదర్‌ను పాలించిన బరీద్‌షాహి వంశ స్థాపకుడు ఎవరు ? (ఖాసిం బరీద్)
126. దక్కన్ గుంట నక్క అని ఎవరినందురు ? (బీదర్ సుల్తాన్ అమీర్ ఆలీ)
127. అహమ్మద్ నగర్‌ను పాలించిన నిజాంషాహీ వంశ స్థాపకుడు ఎవరు ? (మాలిక్ అహమ్మద్)
128. మాలిక్ అహమ్మద్ నిర్మించిన నగరము ఏది ? (అహమ్మద్ నగరము)
129. బహమనీ రాజ్యంనుండి అహమ్మద్‌నగర్ ఎప్పుడు విడిపోయింది ? (క్రీ.శ. 1490)
130. బీరార్ అహమ్మద్‌నగర్‌లో ఎప్పుడు విలీనం చేయబడింది ? (కీ.శ. 1574లో)
131. బీజపూర్‌ను పాలించిన అదిల్ షాహి వంశ స్థాపకుడు ఎవరు ? (యూసఫ్ ఆదిల్ షా)
132. బీజపూర్ బహమనీ రాజ్యం నుండి ఎప్పుడు విడిపోయింది ? (క్రీ.శ. 1490)
133. బీదర్ బీజపూర్‌లో ఎప్పుడు విలీనమైంది ? (క్రీ.శ. 1619 లో)
134. బీదర్‌ను బీజపూర్‌లో విలీనం చేసింది ఎవరు ? (రెండవ ఇబ్రహీం ఆదిల్ షా)
135. గోల్కొండను పాలించిన కుతుబ్‌షాహి వంశ స్థాపకుడు ఎవరు ? (కులీకుతుబ్ షా)
136. బహమనీ రాజ్యంనుండి గోల్కొండ ఎప్పుడు విడిపోయింది ? (క్రీ.శ. 1512)
137. మొగలు చక్రవర్తులు దక్షిణాపథముపై అడుగుపెట్టేనాటికి దక్షిణాపథములో మిగిలిన ముస్లిం రాజ్యాలేవి?
(అహమ్మద్‌నగర్, బీజపూర్, గోల్కొండ)
138. అహమ్మద్‌నగర్‌ను మొగలు సామ్రాజ్యంలో విలీనం చేసినది ఎవరు.? (షాజహాన్ కీ.శ. 1631 లో)
139. గోల్కొండ, బీజపూర్‌లను మొగలు సామ్రాజ్యంలో విలీనం చేసిన చక్రవర్తి ఎవరు ? (ఔరంగజేబు)
140. బీరార్ ఎవరి కాలంలో మొగలు సామ్రాజ్యంలో విలీనమైంది ? (అక్బర్)
141. 'బర్హాన్ ఇమసర్ ' అను గ్రంథమును రచించిన ముస్లిం చరిత్రకారుడు , రెండవ బుర్హాన్ షా ఆస్థాన పండితుడు ఎవరు?
(-తబ-తబ)
142. అక్బరుతో వీరోచితముగా పోరాడి, ఓడిన అహమ్మద్ నగర్ పాలకురాలు ఎవరు ? (చాంద్‌బీబీ)
143. చాంద్‌బీబీ ఎవరి భార్య ? (ఆలీ ఆదిల్ షా)
144. ' చాంద్ బీబీ ' మరణానంతరం అహమ్మద్‌నగర చరిత్రలో ప్రముఖ పాత్రవహించినది ఎవరు? (మాలిక్ అంబర్)
145. అహ్మద్ నగర చరిత్రలో ప్రముఖుడైన మంత్రి ఎవరు? (మాలిక్ అంబర్)
146. అహమ్మద్‌నగర్‌ను పాలించిన నిజాంషాహీ వంశంలో చివరివాడు ఎవరు? (రెండవ ముర్తజా)
147. శివాజీ సమకాలికుడైన బీజపూర్ సుల్తాన్ ఎవరు ? (మహమ్మద్ ఆదిల్ షా)
148. విజయనగర రామరాయలుతో మైత్రి కొనసాగించి పరమత సహనం ప్రదర్శించి, తన రాజ్యాన్ని, కాపాడుకున్న బీజపూర్ సుల్తాన్ ఎవరు ? (ఇబ్రహిం ఆదిల్ షా)
149. బీజపూర్‌లోని మహమ్మద్ ఆదిల్‌షా సమాధి పేరేమి ? (జోల్‌గుంభజ్)
150. బీజపూర్‌వంశ రాజులలో చివరి వాడు ఎవరు ?ఎప్పుడు మరణించాడు? (సికిందర్ షా, క్రీ.శ.1700)
151. హైదరాబాద్‌ను నిర్మించిన గోల్కొండ సుల్తాను ఎవరు ? (మహమ్మద్ కులీకుతుబ్ షా క్రీ.శ. 1580 - 1612)
152. అనేక మంది తెలుగు కవులను పోషించి 'మల్కిభరాం' అని పేరుపొందిన గోల్కొండ సుల్తాను ఎవరు ?
(ఇబ్రహీం కుతుబ్ షా క్రీ.శ. 1550 - 1580)
153. చార్మినార్‌ను కట్టించిన గోల్కొండ సుల్తాను ఎవరు ? (మహమ్మద్ కులీకుతుబ్ షా క్రీ.శ . 1593.)
154. గోల్కొండ మొగలు సామ్రాజ్యంలో ఎప్పుడు విలీనమైంది ? (క్రీ.శ. 1687లో)
155. గోల్కొండను పాలించిన కుతుబ్ షాహి వంశంలో చివరివాడు ఎవరు ? (అబ్దుల్ హసన్ క్రీ.శ. 1672 - 1687)
156. అబ్దుల్ హసన్ మంత్రులెవరు ? (అక్కన్న, మాధన్న)
157. శివాజీ సమకాలికుడైన గోల్కొండ నవాబుఎవరు? (అబ్దుల్ హసన్)
158. భద్రాచల రామదాసును బంధించిన తానీషా ఎవరు ? (అబ్దుల్ హసన్)

159. గోల్కొండ రాజ్య రాజధానిని గోల్కొండ నుండి హైదరాబాద్ కు మార్చిన గోల్కొండ సుల్తాను ఎవరు ? (మహమ్మద్ కులీకుతుబ్ షా)

160. ఔరంగజేబు తానీషాను ఏకోటలో బంధించెను ?(దౌలతాబాద్)

14. మొగలు యుగం (క్రీ.శ. 1526 - 1707)

1. మొగలు సామ్రాజ్య స్థాపకుడెవరు ? (బాబరు)
2. మొగలు సామ్రాజ్యం ఎప్పుడు స్థాపించబడినది ? (క్రీ.శ. 1526 లో)
3. ఏ యుద్ధము మొగల్ సామ్రాజ్య స్థాపనకు దోహదము చేసినది ? (మొదటి పానిపట్టు యుద్ధము)
4. బాబరునకు విజయ పరంపరలను సాధించిపెట్టిన సైన్య విభాగమేది? (ఫిరంగి దళము)
5. మొదటి పానిపట్టు యుద్ధము ఎవరెవరికి ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ. 1526 లో బాబరు - ఇబ్రహీంలోడీకి)
6. బాబరు పూర్తి పేరేమి ? (జహీరుద్దీన్ మహమ్మద్ బాబరు)
7. బాబరు ఏ తెగకు చెందినవాడు ? (టర్కీ జాతికి చెందిన 'చగ్‌కాషి' తెగకు)
8. బాబరు టర్కీభాషలో రచించిన స్వీయ చరిత్ర పేరేమి ? (తుజక్ - ఇ-బాబరీ)
9. కాల్విహ యుద్ధం ఎవరెవరికి, ఎప్పుడు జరిగింది ? విజేత ఎవరు?
(క్రీ.శ. 1527 మార్చి 17న బాబరు, రాణా సంగ్రామ సింహుడు మధ్య విజేత బాబరు)
10. బాబరు పాలనా కాలమేది ? (క్రీ.శ. 1520 - 1530)
11. బాబరు తరువాత రాజ్యమునకు వచ్చినది ఎవరు ? (హుమాయూన్)
12. హుమాయూన్ పూర్తి పేరు ఏమిటి ? (నసీరుద్దీన్ మహమ్మద్ హుమాయూన్)
13. చౌసా యుద్ధము ఎవరెవరికి మధ్య ఎప్పుడు జరిగింది ? విజేత ఎవరు ?
(హుమాయూన్, షేర్షాల మధ్య 1539లో విజేత షేర్షా)
14. హుమాయూన్ షేర్షా చేతిలో పూర్తిగా ఓడిపోయి అజ్ఞాత వాసమునకు వెళ్ళినది ఏ యుద్ధము తరువాత ? (క్రీ.శ. 1540లో జరిగిన కనూజ్ యుద్ధం)
15. హుమాయూన్‌ను ఆదరించి సహకరించిన పారశీక చక్రవర్తి ఎవరు ? (షాతమస్పు)
16. హుమాయూన్ ఢిల్లీ సింహాసనాన్ని ఎపుడు ? ఎవరినోడించి పొందినాడు ? (క్రీ. శ. 1555 లో సికిందర్ షా)
17. హుమాయూన్ వ్యక్తిత్వమునందు గల విశిష్ట లక్షణమేది ? (పట్టుదల)
18. అక్బరు తల్లిదండ్రులు ఎవరు ? (హుమాయూన్ - హమీదాబేగం)
19. అక్బరు ఎప్పుడు ? ఎక్కడ జన్మించాడు ? (క్రీ.శ. 1542. అమర్ కోటలో)
20. హుమాయూన్ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1530 - 40 మరియు 1555 - 56)
21. హుమాయూన్ తన పఠన మందిరం నుండి దిగుతూ కాలుజారి పడి మరణించింది ఎప్పుడు? (క్రీ.శ. 1556 జనవరి 26)
22. షేర్షా అసలు పేరేమిటి ? (ఫరీద్)
23. అసహాయశూరడై పులిని చంపినందుకు దక్షిణ బీహరు పాలకుడైన ' బహార్ ఖాన్ లోహనీ ' ఫరీద్‌కు ఇచ్చిన బిరుదు ఏది? (షేర్‌ఖాన్)
24. షేర్షా చునార్ దుర్గాధిపతి ఎపుడు అయినాడు ? (క్రీ.శ. 1553లో)
25. షేర్షా జన్మస్థలమేది ? (ససరామ్)
26. షేర్షా ఏ జాతీయుడు ? (ఆఫ్ఘను)
27. ఏ యుద్ధం తరువాత షేర్షా ఢిల్లీ పాలకుడైనాడు ? (కనూజ్ యద్దం (క్రీ.శ. 1540))
28. షేర్షా ఏకోట ముట్టడిలో మరణించాడు ? (కలింజర్ (క్రీ.శ. 1545))
29. ప్రజాభీష్టాన్ని ప్రధానంగా చేసుకొని ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్మించటానికి ప్రయత్నించిన ప్రప్రథమ భారతీయ ముస్లిం చక్రవర్తి ఎవరు ? (షేర్షా)

30. షేర్షా తన రాజ్యాన్ని ఎన్ని సర్కారులుగా విభజించినాడు ? (47)
31. షేర్షా ప్రవేశ పెట్టిన భూమిశిస్తు విధానం ఏది ? (రైత్వారీ పద్ధతి)
32. సర్కారును పాలించే అధికార్ల పేరేమి ? (ప్రధాన షిక్దార్ , ప్రధాన మున్సిఫ్)
33. షేర్షా మంత్రిమండలిలోని సభ్యులెవరు ? (నలుగురువారు 1) వజీర్ 2) అరీజ్ 3) రసాలత్ 4) ఇన్షా)
34. షేర్షా పాలన యందు ' వజీర్ ' అనగానెవరు ? (ప్రధానమంత్రి)
35. షేర్షా పాలనలోని ' అరీజ్' ఎవరు ? (రక్షణ మంత్రి)
36. షేర్షా పాలనలోని ' రసాలత్ ' ఎవరు ? (విదేశాంగ మంత్రి)
37. షేర్షా ఆస్థానంలో రాజశాసనాలను, ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలించే మంత్రి ఎవరు ? (ఇన్షా)
38. ప్రభుత్వం పట్ల రైతులకు గల బాధ్యతను తెలియజేస్తూ రైతుల నుండి షేర్షా గ్రహించిన పత్రాలేవి ? షేర్షా రైతులకు ఇచ్చిన పత్రాలేవి? (కబోలియత్‌లు, పట్టాలు)
39. షేర్షా కాలంలో తాలుకా స్థాయి పాలనా విభాగమేది ? (పరగణా)
40. పరగణాలోని ప్రధాన ఉద్యోగులెవరు ? (షిక్దార్ , మున్సిఫ్, పోద్దార్)
41. షేర్షా పాలనలో గ్రామపాలనలో గ్రామ పెద్దలకు సహకరించే ఉద్యోగులెవరు? (పట్వారీ - చౌకీదార్ - మక్దన్)
42. ఢిల్లీలోని 'పురాణఖిలా'ను నిర్మించింది ఎవరు ? (షేర్షా)
43. పాలనా విధానంలో అక్బరుకు మార్గ దర్శకుడు ఎవరు ? (షేర్షా)
44. అక్బర్ పూర్తి పేరేమి ? (జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్)
45. అక్బర్ పూర్తి పేరేమి ? (జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్)
46. అక్బరు పాదుషా గా ఎప్పుడు ? ఎక్కడ ? ప్రకటింపబడ్డాడు? (క్రీ.శ. 1556 ఫిబ్రవరి 4వ తేదిన కాల్‌నూర్‌లో)
47. అక్బరు సంరక్షకుడు ఎవరు ? (బైరాంఖాన్)
48. రెండవ పానిపట్టు యుద్ధము ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ. 1556)
49. రెండవ పానిపట్టు యుద్ధం ఎవరెవరికి జరిగింది ? విజేత ఎవరు ? (హేయు - బైరాంఖాన్‌లకు, బైరాంఖాన్)
50. అక్బరును వీరోచితంగా ఎదిరించి అసువులు బాసిన రాజపుత్ర వనిత ఎవరు ? (రాణీ దుర్గావతి)
51. అక్బరుని వీరోచితంగా ఎదిరించిన రసపుత్ర వీరుడెవరు ? (రాణాప్రతాప సింహుడు)
52. అక్బరు సేనాని రాజామాన్‌సింగ్ రాణాప్రతాపసింహుని ఏ యుద్ధంలో ఓడించాడు? (హాల్దీ ఘాట్ యుద్ధం క్రీ.శ.1574)
53. అక్బరు స్థాపించిన నూతన మతమేది ? (దిన్-ఇ-ఇలాహి క్రీ.శ.1582)
54. అక్బరు నూతన మతాన్ని స్వీకరించిన ఒకేఒక హిందువు ఎవరు ? (బీహారీమల్)
55. అక్బరు కట్టించిన పూజామందిరం పేరేమి ? (ఇబాదత్ ఖానా)
56. అక్బరు నూతన మతమునకు ప్రధానాధికారి ఎవరు ? (అబుల్ ఫజల్)
57. అక్బరు రాజ్యంలో రాష్ట్రమును ఏమందురు ? (సుబా)
58. అక్బరు తన రాజ్యాన్ని ఎన్ని సుబాలుగా విభజించినాడు ? (15 సుబాలుగా)
59. అక్బరు కాలంలోని సుప్రసిద్ధ పారశీక కవి ఎవరు ? (అబుల్ ఫజల్)
60. అక్బరు ఆస్తాన గాయకుడు ఎవరు ? (తాన్‌సేన్)
61. అక్బరు సమకాలీకుడయిన హిందీ రామాయణ కర్త ఎవరు ? (తులసీదాస్)
62. అక్బరు ఆస్థాన చిత్రకారులుఎవరు ? (బసవన్ , దసవంత్)
63. సలీమ్ చిస్తీ గౌరవార్థం అక్బరు నిర్మించిన పట్టణం ఏది ? (ఫతేపూర్ సిక్రీ)
64. అక్బరు నిర్మించిన కట్టడము లేవి ? (బులంద్ దర్వాజ - ఆగ్రా, లాహోరు కోటలు -పంచమహల్, జుమామసీదు - దివాన్ఇఖాస్, దివాన్-ఇ-ఆమ్, ఇబాదత్ ఖాన్)
65. అక్బరు పాలనా కాలమేది ? (క్రీ.శ. 1556 - 1605)

66. అక్బరు ఏ సం॥లో మరణించినాడు ? (క్రీ.శ. 1605)
67. అక్బరు తరువాత సింహాసన మధిష్టించిన వారెవరు ? (జహంగీరు)
68. జహంగీరు అసలు పేరేమి ? (సుల్తాన్ మహమ్మద్ సలీం)
69. అబుల్ ఫజల్‌ను హత్య చేయించినది ఎవరు ? (జహంగీరు)
70. జహంగీరు పై తిరుగుబాటు చేసిన అతని కుమారుడు ఎవరు ? (ఖుస్రూ)
71. జహంగీరు వ్రాసిన స్వీయ చరిత్ర ఏమిటి ? (తుజ్ - కే - జహంగీరీ)
72. జహంగీర్ నూర్జహానుల వివాహం ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ. 1611 లో)
73. జహంగీర్‌ను లోబరచుకొని పారశీకయువతైన నూర్జహాను ఎన్ని సం॥లు మొగలు సామ్రాజ్యాన్ని పాలించినది ? (11 సం॥లు క్రీ.శ.1611-1622)
74. జహంగీరు ఆస్థానానికి వచ్చిన ఇంగ్లండ్ రాయబారులెవరు ? (విలియం హాకిన్స్, సర్ థామస్‌రో)
75. జహంగీరు ఆస్థానానికి రాయబారులను పంపిన బ్రిటీష్ చక్రవర్తి ఎవరు ? (మొదటి జేమ్స్)
76. న్యాయగంటను ఏర్పాటు చేసిన మొగలు చక్రవర్తి ఎవరు ? (జహంగీరు)
77. నూర్జహన్ తన మేనకోడలు ముంతాజ్‌మహల్‌ని ఎవరికిచ్చి వివాహం చేసింది? (షాజహన్)
78. జహంగీరుచే నిర్మింపబడిన అక్బరు సమాధి ఎక్కడ ఉంది ? (సికింద్రా)
79. ఆంగ్లేయులు మొదట వర్తక కేంద్రమును జహంగీరు అనుమతితో ఎక్కడ ఏర్పరచుకొనిరి ? (సూరత్ లో)
80. జహంగీరు పై షాజహాన్ చేసిన తిరుగుబాటును అణచివేసిన మొగలు సేనాని ఎవరు ? (మహబత్ ఖాన్)
81. జహంగీరు ఎప్పుడు మరణించాడు (క్రీ.శ. 1627లో)
82. జహంగీరు సమాధి ఎక్కడ ఉంది ? (లాహోర్‌లో)
83. నూర్జహాను అసలు పేరేమి ? నూర్జహాను ఎవరి కుమార్తె ?
(మెహరున్నీసా, ఖోరవాన్ వాస్తవ్యుడు పర్షియా మీర్జా ఘీమాస్‌బేగ్ కుమార్తె)
84. నూర్జహాను మొదటి భర్త ఎవరు ? (షేర్ ఆఫ్ఘన్)
85. నూర్జహన్ తన కుమార్తె అయిన లాడ్లీ బేగంను ఎవరికిచ్చి వివాహం చేసింది? (జహంగీరు కుమారుడైన 'పెరియారు'కు)
86. నూర్జహన్ లాహోర్ వెళ్ళి తన శేష జీవితాన్ని దైవ చింతనలో గడుపుతూ ఎప్పుడు మరణించింది ? (క్రీ.శ. 1645.)
87. మొగల్ వంశీయులలో ఎవరి కాలాన్ని స్వర్ణయుగమందురు ? (షాజహాను)
88. షాజహన్ మొగల్ సింహాసనాన్ని ఎప్పుడు అధిష్టించినాడు ? (క్రీ.శ. 1628లో)
89. షాజహాన్ అసలు పేరేమి ? (ఖుర్రం)
90. షాజహాన్ భార్య ముంతాజ్‌మహల్ ఎప్పుడు మరణించింది ? (క్రీ.శ. 1633 జనవరి 17)
91. షాజహాన్ భార్య ముంతాజ్‌మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన గొప్ప కట్టడం ఏది ? (తాజ్ మహల్)
92. షాజహాన్ పై తిరుగుబాటు చేసిన దక్కను పాలకుడు ఎవరు ? (ఖాన్ జహన్)
93. షాజహాన్ అహమ్మద్‌నగర్‌ను ఎప్పుడు ఆక్రమించాడు ? (క్రీ.శ. 1633లో)
94. షాజహాన్ కాలంలో మొగలు సామ్రాజ్యం సందర్శించిన ఫ్రెంచి యాత్రికుడెవరు ? (బర్నియర్)
95. మొగలు చక్రవర్తులలో గొప్ప నిర్మాత ఎవరు ? (షాజహాన్)
96. 'భువిపై ఆనందమయ స్వర్గం అంటూ ఉంటే అది ఇదే ' అని ఏ కట్టడం గోడలపై వ్రాసి ఉంది ?
(ఎర్రకోట భవనాలులోని రివానీఖాన్ కట్టడంలోని గోడలపై)
97. ఢిల్లీలోని ' జుమ్మా మసీదు ' ఆగ్రాలోని 'మోతీ మసీదు ' ను నిర్మించింది ఎవరు ? (షాజహన్)
98. మయూర సింహాసనాన్ని చేయించింది ఎవరు ? (షాజహాన్)
99. షాజహాన్ ఆస్థానంలోని సుప్రసిద్ధ సంస్కృత పండితుడు ఎవరు ? ఆయన వ్రాసిన గ్రంథములేవి ?
(జగన్నాథ పండితుడు, రసగంగాధరము, గంగాలహరి)

100. షాజహాన్ పెద్ద కుమారుడు "దారాయ కోల్ " వ్రాసిన గ్రంథమేది ? (మహా సముద్ర సంగ్రామం)

101 షాజహాన్ ఆస్థానంలోని చరిత్ర కారులు ఎవరు ? (అబుల్ హమీద్ లాహిరీ, ఇతియత్ ఖాన్)

102. షాజహాన్ పాలనా కాలమేది ? (క్రీ.శ. 1628 - 1656)

103. షాజహాన్‌ను బందీ చేసిన అతని కుమారుడు ఎవరు ? షాజహాన్ ఎప్పుడు మరణించాడు ? (ఔరంగజేబు క్రీ.శ. 1666లో)

104. ఔరంగజేబు మొగలు సింహాసనాన్ని ఎప్పుడు ఆక్రమించినాడు ? (క్రీ.శ. 1658 లో)

105. ఔరంగజేబు అసలు పేరు ఏమి ? (మొహిదీన్ మహమ్మద్ ఔరంగజేబు)

106. భారతదేశాన్ని పూర్తిగా మొగల్ సామ్రాజ్యంలోనికి తీసుకువచ్చిన మొగలు చక్రవర్తి ఎవరు ? (ఔరంగజేబు)

107. ఔరంగజేబుచే వధింపబడిన శిక్కుల మత గురువు ఎవరు ? (తేజ్ బహదూర్)

108. హిందూ దేవాలయాలను, పాఠశాలలను ధ్వంసం చేయడానికి ఔరంగజేబు నియమించిన ప్రత్యేకాధికారి ఎవరు ? (దరోగా)

109. మధుర పరిసరాలలోని జాటలు ఔరంగజేబుపై ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు ? (గోక్లా)

110. ఔరంగజేబుపై తిరగుబాటును చేసిన మహరాష్ట్ర నాయకుడు ఎవరు ? (శివాజీ)

111. ఔరంగజేబు ఎప్పుడు మరణించాడు ? (క్రీ.శ. 1707లో)

112. ఔరంగజేబు పాలనా కాలమేది ? (క్రీ.శ.1658 - 1707)

113. బుందేల్ ఖండ్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి ఔరంగజేబును ఎదిరించిన బుందేల్‌ఖండ్ నాయకుడు ఎవరు? (ఛత్రసాల్)

114. రాజపుత్రులు ఎవరి నాయకత్వములో ఔరంగజేబుపై తిరుగుబాటు చేశారు ? (దుర్గాదాస్)

115. ఎవరి మరణంతో భారతదేశంలో మొగలుల ప్రాభవం అడుగంటుటతోపాటు మధ్యయుగం అంతరించినది ? (ఔరంగజేబు)

116. ఔరంగజేబు తరువాత మొగలు సింహాసనాన్ని అధిష్టించింది ఎవరు ? (బహదూర్ షా (లేక) మొదటి షా ఆలం)

117. మొగలు పాలనా విధానానికి మూల పురుషుడు ఎవరు ? (అక్బరు)

118. మొగలుల పరిపాలనలో ప్రభుత్వానికి పెద్ద ఎవరు ? (చక్రవర్తి)

119. మొగలుల ప్రధాన మంత్రి పేరేమి ? (వకీల్)

120. మొగలుల సేనాపతి ఎవరు ? (మీర్ భక్షి)

121. మొగలుల ఆర్థిక మంత్రి పేరేమి ? (దివాన్)

122. మొగలుల న్యాయశాఖ మంత్రి ఎవరు? (చీఫ్ ఖాజీ)

123. మొగలుల అంత:పురాధికారి ఎవరు ? (మీర్ సమన్)

124. మొగలుల మతాధికారి పేరేమి ? (చీఫ్ సదర్)

125. పరిపాలనలో అక్బరు ఎవరికి చోటీయలేదు ? (ఉలేమాలకు)

126. మొగలుల కాలంలో డారోగా -ఇ-టాప్‌కాన్ అనగా ఎవరు ? (రాజభవనం, కోటల రక్షణాధికారి)

127. మొగలు సామ్రాజ్యంలో రాష్ట్ర స్థాయి పాలనా విభాగం పేరేమి ? దాని పాలకుడు ఎవరు ? (సుబా - సుబేదార్)

128. మొగలు పాలనలో జిల్లా స్థాయి విభాగం ఏది ?-ఈ విభాగ పాలకుడెవరు ? అతనికి ఏ ఉద్యోగులు సాయం చేస్తారు ? (సర్కార్ , పౌజుదార్ సహాయకులు అమల్ గుజార్, ఖజానాదార్)

129. మొగలు పాలనలో తాలుకా స్థాయి పాలనా విభాగం పేరేమి ? దీని ప్రధాన పాలకుడు ఎవరు? అతనికి తోడ్పడే ఉద్యోగులు ఎవరు ? (పరగణా (లేక) మహల్ - షిక్‌దార్, సహాయకులు; అమత్ ఫొద్దార్, కానుంగో)

130. మొగలుల కాలంలో గ్రామపాలనను నిర్వహించేవారు ఎవరు? వారికి సహయము చేసే ఉద్యోగులెవరు ? (గ్రామ పంచాయతీ, మక్‌ధన్, పట్వారీ)

131 మొగలాయిల రాష్ట్రంలో పట్టణాధికారి ఎవరు ? (కొత్వాల్)

132. పట్వారీ విధులేవి ? (పంటపొలములు - శిస్తు గూర్చి లెక్కల తయారీ)
133. మక్దిన్ విధులేవి ? (శాంతి భద్రతల పరిరక్షణ)
134. అక్బరు భూమిశిస్తు విధానంలో అతనికి తోడ్పడింది ఎవరు ? (రాజాతోడర్‌మల్)
135. భూమిని కొలవటానికి అక్బరు ప్రవేశపెట్టిన సాధనం పేరేమిటి ? (జరీత్)
136. మొగలాయిలు భూమిని కొలుచుటకు ఉపయోగించు కొలతత్రాడు ఏది? (తనబ్)
137. మొగలాయిల కాలంలో చక్రవర్తి పోషించు సైన్యమునేమందురు ? (స్థిర సైన్యము)
138. మొగలాయిల సైనిక విధానము ఏది ? (మున్సబ్‌దారీ విధానము)
139. మున్సబ్‌దారీ విధానం అంటే ఏమిటి ? (క్రమ బద్ధమైన అశ్వికదళ నిర్వహణ)
140. మున్సబ్‌దారులు ఎవరికి బాధ్యత కలిగి ఉంటారు? (చక్రవర్తికి)
141. అక్బరు ఆస్థాన పండితుడు అబుల్ ఫజల్ బిరుదమేది ? (కవిరాజు)
142. అక్బరు ఆస్థానంలోని చిత్రకారుడు ఎవరు ? అతని బిరదమేది ? (అబ్దుల్ సమద్, రమ్యలేఖిని)
143. అక్బరు ఆస్థానంలోని సుప్రసిద్ధ గాయకులలో గొప్పవాడు ఎవరు ? (తాన్‌సేన్)
144. అక్బరు కాలంలో తయారుచేయబడిన పారశీక - సంస్కృత నిఘంటువు పేరేమి ? (పారశీ ప్రకాష్)
145. అబుల్ ఫజల్ వ్రాసిన పారశీక గ్రంథాలేవి ? (అక్బరు నామా, దినీ అక్బరీ)
146. 'హుమాయూన్ నామా'ను వ్రాసింది ఎవరు? (గుల్‌బదన్ బేగం)
147. 'కవిరాయ' అను బిరుదును పొందిన అక్బరు ఆస్థాన కవి ఎవరు ? (బీర్బల్)
148. అక్బరు కాలం నాటి సుప్రసిద్ధ హిందీకవి ఎవరు ? (తులసీదాస్)
149. ఆగ్రాలోని అంధ గాయకుడు సూరదాసు రచించిన గ్రంథమేది ? (సూర్ సాగర్)
150. తబకత్ - ఇ - అక్బరీ అను చరిత్ర గ్రంథాన్ని రచించింది ఎవరు ? (నిజాముద్దీన్ అహమ్మద్)
151. ఏ మొగలు చక్రవర్తి కాలంలో వాస్తు శిల్పం మహోన్నత స్థితికి చేరుకుంది ? (షాజహాన్)
152. 'చిత్రలేఖనం' మహోన్నత స్థితికి చేరుకొన్నది ఏ మొగలు చక్రవర్తి కాలంలో? (జహంగీర్)
153. జహంగీర్ కాలంలో ప్రసిద్ధి గాంచిన హిందూ చిత్రకారులు ఎవరు? (బిషన్ దాస్, మనోహర్, గోవర్ధన్)
154. షాజహాన్ ఆస్థానంలోని సుప్రసిద్ధ గాయకుడు ఎవరు.? (లాల్ ఖాన్)
155. ఏ మొగలు చక్రవర్తి కాలంలో లలిత కళలకు నిరాదరణ లభించింది ? (ఔరంగజేబు)
156. ఫతావా ఇ అలంఘీరీ అను న్యాయ శాస్త్రమును తయారు చేయించిన దెవరు ? (ఔరంగజేబు)
157. పారశీక చక్రవర్తి నాదిర్షా భారతదేశంపై ఎప్పుడు దండెత్తినాడు ? అప్పటి మొగలు చక్రవర్తి ఎవరు ? (క్రీ.శ. 1739 లో, మహమ్మద్ షా)
158. మొగలు చక్రవర్తుల చివరి వాడెవరు? (రెండవ బహదూర్ షా)
159. రెండవ బహదూర్‌షా ఎప్పుడు ఎక్కడ మరణించినాడు ? (క్రీ.శ.1862 రంగూన్‌లో, ఆంగ్లేయుల బందీగా)

శిక్కులు

160. శిక్కు మత స్థాపకుడెవరు ? (గురునానక్)
161. నానక్ శిష్యులనేమందు? (శిక్కులు)
162. శిక్కుల పుణ్య క్షేత్రమేది ? (అమృతసర్ లోని స్వర్ణ దేవాలయము)
163. శిక్కుల పవిత్ర గ్రంథమేది ? (' ఆదిగ్రంథ్ ' లేక గ్రంథ సాహెబా .)
164. గురునానక్ ఏ మొగలు చక్రవర్తి సమకాలికుడు ? ఆయన జీవిత చరిత్రను వ్రాసిన శిక్కు గురువెవరు ? (బాబరు, గురుఅంగదుడు)
165. గురు నానక్ ఎప్పుడు ? ఎక్కడ జన్మించినాడు ? (క్రీ.శ. 1469లో పంజాబులోని తల్వెండి గ్రామములో)
166. శిక్కుల పుణ్యక్షేత్రమైన అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణాన్ని అమృత సరస్సును త్రవ్వించిన శిక్కు గురువు ఎవరు (గురు రామదాస్)

167. 'ఆధిగ్రంథ్' - శిక్కు మత గ్రంథాన్ని వ్రాసిన శిక్కు గురువు ఎవరు ? (గురు అర్జున్ సింగ్)
168. శిక్కుల ప్రథమ పాలకుడైన శిక్కు గురువు ఎవరు ? (గురు అర్జున్ సింగ్)
169. గురు అర్జున్ సింగ్ ను మొగలు ఆస్థానంలో వధించిన చక్రవర్తి ఎవరు? (జహంగీర్)
170. రాజలాంచనాలతో గురుపీఠాన్ని అలంకరించిన శిక్కుగురువు ఎవరు ? (గురు హర గోవింద సింగ్)
171. శిక్కులను యుద్ధ వీరులుగా మార్చిన శిక్కు గురువు ఎవరు ? (గురు హరగోవింద సింగ్)
172. ఔరంగజేబుచే వధింపబడిన శిక్కు గురువు ఎవరు ? (తేజ్ బహదూర్)
173. శిక్కు మత గురువులలో చివరి వాడుఎవరు ? (గురు గోవింద సింగ్)
174. 'ఖల్సా' అనే శిక్కు సైన్యాన్ని నిర్మించిన శిక్కు గురువు ఎవరు ? (గురు గోవింద సింగ్)
175. ఖల్సాలో చేరిన శిక్కులనేమంటారు ? ఇందులో చేరిన శిక్కులు ధరించ వలసిన పంచ క' కారములేవి ?
(సింగ్, కంఘీ (దువ్వెన), కబ్(పొట్టిలాగు),కర్ద్ (చాకు), కేశ (జుట్టు), కృపాల్ (ఖడ్గము)
176 గురుగోవింద సింగ్ తరువాత శిక్కులకు నాయకత్వం వహించినది ఎవరు? (బందా బహదూర్)
177. బందా మరణం పిమ్మట ఏర్పడిన శిక్కులలోని చీలికలు ఏవి ? (బందాఖాల్సా, తాత్ ఖల్సా)

మహారాష్ట్రులు

178. స్వతంత్ర మహారాష్ట్ర రాజ్య నిర్మాత ఎవరు ? (శివాజీ)
179. శివాజీ ఆధ్యాత్మిక గురువు ఎవరు? (సమర్ధ రామదాసు)
180. శివాజీ తల్లిదండ్రులు ఎవరు? శివాజీ ఎప్పుడు ఎక్కడ జన్మించాడు ?
(జిజియాబాయి, షాజీ భాన్స్లే, క్రీ.శ. 1630లో శివనేర్ దుర్గంలో)
181. శివాజీకి యుద్ధ విద్యలను నేర్పించిన గురువు ఎవరు ? (దాదాజీ ఖాండదేవ్)
182. శివాజీ ఆక్రమించిన మొదటి దుర్గము ఏది ? (తోరణ దుర్గం క్రీ.శ.1646)
183. శివాజీ స్వాతంత్ర్యమును ఎప్పుడు ప్రకటించెను ? (క్రీ.శ. 1653లో)
184. శివాజీని అణచడానికి ఎవరెవరు ఏఏ సేనానులను పంపినారు ?
(బీజపూర్ సుల్తాన్ - అఫ్జర్‌ఖాన్, ఔరంగజేబు - షయిస్తాఖాన్)
185. శివాజీకి చెందిన కొండ నాగిరి దుర్గాన్ని పట్టుకొనుటలో విఫలుడయిన మొగలు సేనాని ఎవరు? (జస్వంతసింగు)
186. క్రీ.శ. 1665 లో మొగలు సేనాని రాజా జయసింగ్ తో శివాజీ చేసుకున్న సంధి ఏది ? (పురందర సంధి)
187. శివాజీకి గల బిరుదేమి ? శివాజీ స్థాపించిన స్వతంత్ర రాజ్యం పేరేమిటి? (ఛత్రపతి, స్వరాజ్యం)
188. శివాజీ పట్టాభిషేకం ఎప్పుడు, ఎక్కడ జరిగింది? (క్రీ.శ. 1674 జూన్ 16, రాయగఢ్‌లో)
189. శివాజీ స్వరాజ్యానికి రాజధాని ఏది ? (రాయగఢ్)
190. శివాజీ ఇలవేలుపు ఎవరు? (తుల్జా భవానీ దేవి)
191. శివాజీ ఏ కోటను జలదుర్గంగా మార్చాడు ? (సదాసివఘడ్)
192. మొట్టమొదట మనదేశంలో జాతీయ ప్రభుత్వ స్థాపన చేసినది ? (శివాజీ)
193. శివాజీ ఎప్పుడు మరణించాడు (క్రీ.శ. 1680లో)
194. ఆధునిక మహారాష్ట్ర జాతి నిర్మాత ఎవరు ? (శివాజీ)
195. శివాజీ మంత్రి మండలి పేరు ఏమిటి ? (అష్ట ప్రధానులు)
196. శివాజీ రాజ్యంలో ప్రధాన మంత్రి నేమందురు ? (పీష్వా)
197. శివాజీ అష్టప్రధానులు ఎవరు? (పీష్వా, అమాత్య, మంత్రి, సచివ, సేనాపతి, పండిత రావ్, సుమంత, న్యాయాధీశ)
198. శివాజీ కాలంలో సర్‌కాబత్ అనగా నెవరు ? (అశ్వదళాధిపతి)
199. శివాజీ రాజ్యంలో రాష్ట్రాలెన్ని ? రాష్ట్ర పాలనాధికారి ఎవరు ? (నాలుగు, రాష్ట్రాధిపతి)
200. పొరుగు రాజ్యాల నుండి శివాజీ వసూలు చేసిన పన్నులేవి ? (చౌత్, సర్దేశ్ ముఖి)
201. ఎవరి అనుమతితో ఫ్రెంచివారు పాండిచేరిలో వర్తకం చేసుకొనుటకు అధికారము సంపాదించారు ? (శివాజీ)

203. శివాజీ కాలం నాటి మొగలు చక్రవర్తి ఎవరు ? (ఔరంగజేబు)
204. శివాజీ నిర్మించిన కోటల సంఖ్య ఎంత ? (280)
205. శివాజీ అనంతరం మహారాష్ట్ర సింహాసనం అధిష్టించిన వారు ఎవరు . ? (శంభూజీ 1680)
206. శంభూజీ ఎప్పుడు ఎవరిచే చంపబడ్డాడు ? (క్రీ.శ. 1689లో ఔరంగజేబుచే)
207. శంభూజీ తరువాత మహారాష్ట్ర పాలకుడెవరు ? (రాజారాం 1689)
208. రాజారాం భార్య ఎవరు ? (తారాబాయి)
209. రాజారాం ఎప్పుడు, ఎక్కడ మరణించాడు ? (క్రీ.శ. 1700 మార్చి 12న సింహఘడ్ దుర్గంలో)
210. రాజారాం అనంతరం మహారాష్ట్రులకు నాయకత్వం వహించిన మహిళ ఎవరు ? (తారాబాయి)
211. శివాజీ అనంతరం విచ్ఛిన్నమైన మహారాష్ట్ర సామ్రాజ్యాన్ని పునరుద్ధరించింది ఎవరు ? (పీష్వాలు)
212. పీష్వాలలో మొదటివాడు ఎవరు? (బాలాజీ విశ్వనాథ్ (1713 - 1720)
213. మహారాష్ట్ర సామ్రాజ్యానికి రెండవ వ్యవస్థాపకుడు ఎవరు? (బాలాజీ విశ్వనాథ్)
214. ' హింధూ పద్ పద్ షాహీ ' ఆదర్శంగా గల పీష్వా మరియు బాలాజీ విశ్వనాథ్ తరువాత మహారాష్ట్ర నేలిని పీష్వా ఎవరు? (బాజీరావు 1720 - 1740)
215. హిందూ పద్ పద్ షాహీ అంటే ఏమిటి ? (అఖిల భారత హిందూ సామ్రాజ్యం)
216. బాజీరావు తరువాత పీష్వా ఎవరు ? (బాలాజీ బాజీరావు 1746 - 1761)
217. మూడవ పానిపట్టు యుద్ధం ఎప్పుడు జరిగింది ? అప్పటి పీష్వా ఎవరు?(క్రీ.శ. 1761 జనవరి 14న, బాలాజీ బాజీరావు)
218. మూడవ పానిపట్టు యుద్ధం ఎవరెవరికి జరిగింది ?
(ఆఫ్ఘను రాజైన అహమ్మద్ షా అబ్దాలీకి మొగలు చక్రవర్తి రెండవ షా ఆలం రక్షణ బాధ్యత తీసుకున్న మహారాష్ట్రులకు)
219. మూడవ పానిపట్టు యుద్ధ విజేత ఎవరు? (అహ్మద్‌షా అబ్దాలీ)
220. ఏ యుద్ధంలో మహారాష్ట్రుల 'హిందూ పదపద్ షాహీ ' ఆశయం నేలకూలింది ? (మూడవ పానిపట్టు యుద్ధం)
221. మూడవ పానిపట్టు యుద్ధంలో మహారాష్ట్ర సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు ? (సదాశివరావు)
222. మూడవ పానిపట్టు యుద్ధంలో పాల్గొన్న జాట్ నాయకుడు ఎవరు ? (సూరజ్ మల్)
223. మూడవ పానిపట్టు యుద్ధంలో మహారాష్ట్రులు ఓడిపోవుటకు కారణము ఏమి ? (గెరిల్లా యుద్ధ రీతులను అనుసరించకపోవటం)
224. బాలాజీబాజీరావు లేదా నానా సాహెబు ఎపుడు మరణించాడు ? (క్రీ.శ.1761లో)
225. బాలాజీ బాజీరావు తరువాత అధికారములోనికి వచ్చిన వారు ఎవరు? (మాధవరావు)

15. యూరోపియన్ల రాక - ఆంగ్ల రాజ్య స్థాపన

క్రీ.శ. 1707 -1856

1. ఆటోమాన్ టర్కులు కాన్‌స్టాంటినోపుల్‌ను ఎప్పుడు ఆక్రమించారు? (క్రీ.శ.1453లో)
2. భారతదేశానికి నూతన సముద్ర మార్గమును కనిపెట్టిన పోర్చుగీసు నావికుడు ఎవరు? (వాస్కోడిగామా)
3. వాస్కోడిగామా కాలికట్‌కు ఎప్పుడు చేరాడు ? (క్రీ.శ. 1498 లో)
4. వాస్కోడిగామా సందర్శించిన కాలికట్ రాజు ఎవరు ? (జమోరిన్)
5. భారత దేశానికి వర్తకానికి వచ్చిన తొలి యూరోపియన్లు ఎవరు? వారు ఏ దేశస్థులు ? (పోర్చుగీసువారు, పోర్చుగల్)
6. పోర్చుగీస్ వారి మొదటి స్థావరాలేవి ? (కాలికట్, కొచ్చిన్, కన్ననూర్)
7. ఇండియాలోని పోర్చుగీస్ స్థావరాలకు మొదటి గవర్నరు ఎవరు? (ఆల్‌మీడా)
8. పోర్చుగీస్ వ్యాపారాన్ని విస్తరింప చేయడానికి ఆల్‌మీడా అనుసరించిన విధానానికేమని పేరు ? (బ్లూవాటర్ పాలసీ)
9. పోర్చుగీసు వారికి శత్రువులు ఎవరు? (మొగలు చక్రవర్తులు, మహారాష్ట్రులు, బహమనీ సుల్తానులు)
10. పోర్చుగీసు వారికి వర్తకంలో మొదటి పోటీదారులు ఎవరు ? (అరబ్బులు)

11. ఇండియాలో రెండో పోర్చుగీస్ గవర్నర్ ఎవరు ? (అఫ్సాన్ - సో- డి-ఆల్బూక్లర్క్)
12. ఇండియాలో పోర్చుగీసు వారి వలస సామ్రాజ్య నిర్మాత ఎవరు ? (అల్బూక్లర్క్)
13. ఇండియాలో పోర్చుగీసు వారి వలస సామ్రాజ్యానికి రాజధాని ఏది ? (గోవా)
14. ఇండియాకు మొట్టమొదటగా వచ్చి చిట్టచివరిగా వెళ్ళిన ఐరోపావారు ఎవరు? (పోర్చుగీసువారు)
15. డచ్చివారు ఐరోపాలో ఏ దేశస్థులు ? (హాలెండ్)
16. భారతదేశంలోనూ, తూర్పు ఇండియా దీవులలోనూ వర్తకం ప్రారంభించిన డచ్చి సంఘం పేరేమిటి ? (యునైటెడ్‌ఈస్టిండియా కంపెనీ)
17. యునైటెడ్ ఈస్టిండియా కంపెనీ ఎప్పుడు స్థాపించబడినది? (క్రీ.శ. 1602)
18. డచ్చివారి భారతదేశ స్థావరములకు కేంద్రము లేవి ? (పులికాట్, సూరత్, నాగపట్టణం)
19. ఇండియాలో పోర్చుగీస్‌ల అధికారాన్ని విచ్ఛిన్నం చేసిన వారెవరు? (డచ్చివారు)
20. డచ్చివారు అంబాయిన్ హత్యలు జరిపినదెప్పుడు ? (క్రీ.శ. 1623లో)
21. ఇంగ్లీష్ తూర్పు ఇండియా కంపెనీ ఎప్పుడు స్థాపించబడినది ? (క్రీ.శ. 1600)
22. ఆంగ్లేయులు భారతదేశంలో తమ మొట్టమొదటి వర్తక కేంద్రాన్ని ఎక్కడ ఎప్పుడు స్థాపించారు? (క్రీ.శ. 1613లో సూరత్ వద్ద)
23. క్రీ.శ. 1615లో ఇంగ్లండు రాజైన మొదటి జేమ్స్ జహంగీర్ కొలువుకు ఎవరిని రాయబారిగా పంపాడు? (సర్ థామస్‌రో)
24. దక్షిణ ఇండియాలో ఇంగ్లీషువారు తమ మొదటి ఫ్యాక్టరీని ఎప్పుడు ఎక్కడ నెలకొల్పారు ? (1611లో, మచిలీపట్టణంలో)
25. మద్రాసులోని సెయింట్ జార్జి కోటను ఆంగ్లేయులు ఎప్పుడు నిర్మించారు? (క్రీ.శ.1641 లో).
26. క్రీ.శ. 1639లోఫ్రాన్సిస్‌డే అనే ఆంగ్ల ఉద్యోగి ఎవరి వద్ద నుండి మద్రాసును అద్దెకు తీసుకున్నాడు ? (చంద్రగిరి పాలకుడైన శ్రీరంగరాయలు)
27. 1661లో పోర్చుగీసువారు బొంబాయిని ఎవరికి అరణంగా ఇచ్చారు? (రెండవ చార్లెస్ కు)
28. 1687లో సూరత్‌కు బదులు ఏది ఇంగ్లీషు వారి వర్తక కేంద్రమయ్యింది ? (బొంబాయి)
29. కలకత్తాలోని సెయింట్ విలియం కోటను ఆంగ్లేయులు ఎప్పుడు నిర్మించారు? (క్రీ.శ. 1699లో)
30. ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీ ఎప్పుడు స్థాపితమయ్యింది ? (క్రీ.శ.1664లో)
31. ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీ ప్రారంభించినదెవరు? (14వ లూయీ మంత్రి కోల్ బర్ట్)
32. 1666లో ఔరంగజేబు ఫర్మానాను పొందిన వారెవరు ? (ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీవారు)
33. వర్తకం కోసం భారతదేశానికి చివరిగా వచ్చిన ఐరోపా వారు ఎవరు ? (ఫ్రెంచివారు)
34. భారతదేశంలో ఫ్రెంచివారు మొట్టమొదటి వర్తక కేంద్రం ఎక్కడ స్థాపించారు? (పూరత్ క్రీ.శ. 1668)
35. ఇండియాలోని ఫ్రెంచి వలసలకు ప్రధాన కేంద్రం ఏది ? (పాండిచేరి)
36. ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీవారు రక్షణ కోసం నిర్మించికొన్న కోట ఏది? (పోర్టు లూయీ కోట)
37. ఫ్రెంచి గవర్నర్లలో ప్రసిద్ధి పొందినవారు ఎవరు ? (ఫ్రాన్సిస్ మార్టిన్, లేనాయర్,డ్యూమాస్, డూప్లే)
38. డూప్లే ఎవరు ? (ఫ్రెంచి డైరెక్టర్ కుమారుడు)
39. కోరమండల్ తీరమునకు ఐరోపా వారు పెట్టిన పేరేమి ? (కర్ణాటక)
40. మొదటి కర్ణాటక యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది? (క్రీ.శ. 1796 - 48 మధ్య ఆంగ్లేయులకు ఫ్రెంచి వారికి)
41. మొదటి కర్ణాటక యుద్ధం సమయంలో కర్ణాటక నవాబు ఎవరు? (అన్వరుద్దీన్)
42. ఫ్రెంచి గవర్నరైన డూప్లే కర్ణాటక నవాబుసైన్యాన్ని ఏ యుద్ధంలో ఓడించాడు? (క్రీ.శ. 1746లో జరిగిన శాంథామ్ లేదా అటమార్ యుద్ధంలో)
43. మొదటి కర్ణాటక యుద్ధం ఎప్పుడు ఎలా ఆగింది ? (క్రీ.శ. 1748లో ఆక్సులా - షాపెల్ సంధివల్ల)
44. రెండవ కర్ణాటక యుద్ధం ఎప్పుడు, ఎవరెవరి మధ్య జరిగింది ? (క్రీ.శ. 1749 - 54 మధ్య, ఆంగ్లేయులకు - ఫ్రెంచి వారికి
45. రెండవ కర్ణాటక యుద్ధమునకు ప్రధాన కారణమేమిటి ? (దక్కను వారసత్వ తగాదాలు)

46. రెండవ కర్ణాటక యుద్ధంలో ఫ్రెంచి వారు ఎవరి పక్షం వహించారు ? (ముజఫర్ జంగ్ - చందాసాహెబ్ పక్షం)
47. రెండవ కర్ణాటక యుద్దంలో ఆంగ్లేయులు ఎవరి పక్షం వహించారు ? (నాజర్ జంగ్ - మహమ్మదాలీ)
48. రెండవ కర్ణాటక యుద్ధ సమయంలో ఫ్రెంచి గవర్నరు ఎవరు ? (డూప్లే)
49. రెందవ కర్ణాటక యుద్ధసమయంలో ఫ్రెంచి ఇంగ్లీష్ గవర్నర్లు ఎవరు ? (ప్లాయరు - సౌండర్స్)
50. మొదటి కర్ణాటక యుద్ధ ప్రధాన ఫలితమేది ? (భారతీయ సైనిక బలహీనత బహిర్గతమయినది)
51. రెండవ కర్ణాటక యుద్ధ ప్రధాన ఫలితమేది ?
(దక్కనులో ఆంగేయులు ప్రాబల్యం వృద్ది చెందింది , ఫ్రెంచి ప్రాబల్యం క్షీణించింది)
52. మూడవ కర్ణాటక యుద్ధ ఎప్పుడు జరిగింది ? మూడవ కర్ణాటక యుద్ధానికి ప్రధాన కారణమేది ? (క్రీ.శ. 1756 - సం॥ - 63 సం॥ల మధ్య , ఐరోపాలోజరిగిన సప్తవర్ష సంగ్రామం)
53. మూడవ కర్ణాటక యుద్ధ సమయంలో ఫ్రెంచి, ఇంగ్లీషు గవర్నర్లు ఎవరు?
(కౌంట్-ఙ-లాలీ - ఫ్రెంచి, రాబర్టు క్లైవ్ - ఇంగ్లీషు)
54. మూడవ కర్ణాటక యుద్ధ ప్రధాన ఫలితమేది ? (ఆంగ్లరాజ్య స్థాపన -ఫ్రెంచి పరాజయం)
55. క్రీ.శ. 1760లో జరిగిన వందవాసి యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది ? విజేత ఎవరు?
(ఫ్రెంచి, ఆంగ్లేయులకు మధ్య, విజేతలు - ఆంగ్లేయులు)
56. భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్యానికి పునాదులు వేసిన వాడెవరు? (రాబర్ట్ క్లైవ్)
57. 'ఆర్కాట వీరుడ ' నే బిరుదెవరికి గలదు ? (రాబర్ట్ క్లైవ్)
58. రాబర్ట్ క్లైవ్ ఫ్రెంచి వారి పై సాధించిన మొట్టమొదటి విజయమేది ? (ఆర్కాటు ముట్టడి క్రీ.శ. 1752)
59. ప్లాసీ, యుద్ధం ఎప్పుడు, ఎవరెవరి మధ్య జరిగింది?(క్రీ.శ. 1757లో, బెంగాలు నవాబైన సిరాజ్ ఉద్దౌలాకు, ఆంగ్లేయులకు)
60. 'ప్లాసీ విజేత బిరుదెవరికి గలదు? (రాబర్ట్ క్లైవ్)
61. ప్లాసీ యుద్ధానంతరం బెంగాలు గవర్నరెవరు ? (రాబర్ట్ క్లైవ్)
62. ఇండియాలో డచ్చివారి ప్రాబల్యం నశించటానికి ప్రధాన కారణమేమి ?
(క్రీ.శ. 1759లో రాబర్ట్ క్లైవ్‌చే చిన్సురా ఆక్రమణ)
63. బక్సార్ యుద్ధం ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ.1769 అక్టోబర్ 22న)
64. బక్సార్ యుద్ధం ఎవరెవరికి మధ్య జరిగింది ? విజేత ఎవరు ?
(మీర్ ఖాసిం, షుజా ఉద్దౌలా, రెండవ షాఆలం కూటమికి, ఆంగ్లేయులకు విజేతలు -ఆంగ్లేయులు)
65. బక్సార్ యుద్ధంలో ఆంగ్లేయుల విజయానికి కారణమైన ఆంగ్లసేనాని ఎవరు? (మేజర్ మన్రో)
66. అలహాబాద్ సంధి ఎవరెవరికి, ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ. 1765లో రాబర్ట్ క్లైవ్ రెండో షా ఆలంకు)
67. బెంగాలులో ద్వంద్వ పాలన ఎప్పటి నుండి మొదలైంది ? (అలహాబాద్ సంధి తర్వాత నుండి)
68. అలహాబాద్ సంధి ప్రకారం కంపెనీ ఏమి సంపాదించింది ? (బెంగాల్, బీహర్ , ఒరిస్సాల పై దీవానీ అధికారం)
69. రెవిన్యూ అధికారం వేరుగా, ప్రభుత్వ పాలన నిర్వహించే అధికారం వేరుగా ఉండేదానినేమంటారు ? (ద్వంద్వపాలన)
70. బ్రిటీష్ కంపెనీవారు స్థానిక ఉద్యోగులకు ఇచ్చే లైసెన్స్‌నేమందురు ? (దస్తక్)
71. ఇండియా లో యుద్ధాలలో మరణించినా లేక అంగవైకల్యం పొందిన బ్రిటీష్ సైనికుల సహాయార్ధం ఏర్పరచిన నిధి ఏది ? (క్లైవు నిధి)
72. ఇండియాలో మొదటి బ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ? (వారన్ హేస్టింగ్స్ (1774 - 1785))
73. ఇండియాలో సివిల్ పాలనా విధానానికి పునాదులు వేసిన మొదటి గవర్నరు జనరల్ ఎవరు? (వారన్ హేస్టింగ్స్)
74. హేస్టింగ్ కాలంలో హిందూ ధర్మ శాస్త్రాన్ని 'సంక్షిప్త హిందూ ధర్మ శాస్త్రం ' పేరు తో ఆంగ్లంలోకి అనువదించినది ఎవరు ? (హాల్ హెడ్)
75. రాబర్ట్ క్లైవ్ నెలకొల్పిన ద్వంద్వ ప్రభుత్వాన్ని రద్దు చేసినది ఎవరు? (వారన్ హేస్టింగ్స్)

76. భారతీయ సంస్కృతి పరిరక్షణకు వారన్ హేస్టింగ్స్ స్థాపించిన " ఆసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాలు" అధ్యక్షుడు ఎవరు ?
(సర్ విలియం జాన్స్)
77. వారన్ హేస్టింగ్స్ కాలంలో జరిగిన ప్రధాన యుద్ధమేది ? (మందటి మహారాష్ట్ర యుద్ధం)
78. వారన్ హేస్టింగ్స్ ప్రవేశపెట్టిన సంస్కరణలేవి ? (రెవిన్యూ న్యాయ సంస్కరణలు)
79. మొదటి మహారాష్ట్ర యుద్ధ ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1778 - 82 మధ్య నానాఫట్నవీస్ నాయకత్వంలోని మహారాష్ట్ర కూటమికి, ఆంగ్లేయులకు)
80. మొదటి మహారాష్ట్ర యుద్ధం ఏ సంధితో ముగిసింది . (సాల్భే సంధి)
81. మొదటి మైసూరు యుద్ధ ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది?
(క్రీ.శ. 1767 - 69 మధ్య, మైసూరు నవాబు హైదరాలీకు, ఆంగ్లేయులకు మధ్య)
82. రెండవ మైసూరు యుద్ధం ఎప్పుడు ,ఎవరెవరికి జరిగింది ? ఆ సమయంలో బ్రిటీష్ గవర్నరు జనరల్ ఎవరు ?
(క్రీ.శ. 1780 - 84 మధ్య, వారన్ హేస్టింగ్)
83. మూడవ మైసూర్ యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి మధ్య జరిగింది ?
(క్రీ.శ. 1790లో టిప్పు సుల్తానుకు - ఆంగ్లేయులకు మధ్య)
84. నాల్గవ మైసూర్ యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ? (టిప్పు సుల్తాన్ ఆంగ్లేయులకు , క్రీ.శ. 1799 లో)
85. మొదటి మైసూర్ యుద్ధ ఏ సంధితో ముగిసింది ? (మద్రాసు సంధి)
86. రెండవ మైసూర్ యుద్ధ ఏ సంధితో ముగిసింది ? (మంగుళూరు సంధి)
87. మూడవ మైసూర్ యుద్ధం ఏ సంధితో ముగిసింది ? (శ్రీరంగ పట్టణ సంధి)
88. ఇండియాలో పోలీసు శాఖకు పునాదులు వేసింది ఎవరు ? (కారన్ వాలీస్)
89. సైన్య సహకార పద్ధతిని ప్రవేశ పెట్టిన బ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ? (వెల్లస్లీ)
90. సైన్య సహకార పద్ధతికి అంగీకరించిన మొదటి స్వదేశీరాజు ఎవరు ? (హైదరాబాద్ నిజామ్)
91. వెల్లస్లీ కాలంలో జరిగిన యుద్ధాలేవి ? (నాల్గవ మైసూరు యుద్ధం, రెండవ మహారాష్ట్ర యుద్ధం)
92. భారతదేశంలోని బ్రిటీష్ రాజ్యాన్ని బ్రిటీష్ సామ్రాజ్యంగా మార్చింది ఎవరు? (వెల్లస్లీ)
93. మద్రాసు ప్రెసిడెన్సీ నిర్మాత ఎవరు ? (వెల్లస్లీ)
94. కలకత్తాలోని ఫోర్టు విలియం కళాశాలను స్థాపించింది ఎవరు ? (వెల్లస్లీ)
95. రెండవ మహారాష్ట్ర యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ? విజేతలు ఎవరు ? (క్రీ.శ. 1802 - 1805 లోసింధియా, భాంస్లేలలో కూడిన మహారాష్ట్ర కూటమికి - ఆంగ్లేయులకు)
96. రెండవ మహారాష్ట్ర యుద్ధము తరువాత జరిగిన సంధి ఏది ? (బేసిన్ సంధి)
97. మూడవ మహరాష్ట్ర యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1818లో మహారాష్ట్ర నాయకులైన పీష్వా బాజీరావు, అప్పారావు హోల్కారులకూ, ఆంగ్లేయులకూ మధ్య
98. పీష్వా పదవిని రద్దు చేసినదెవరు ? (హేస్టింగ్స్ ప్రభువు)
99. 'సామంత సంబంధ నిరోధ విధానము'ను ప్రవేశ పెట్టినది ఎవరు ? (మార్క్వస్ ఆఫ్ హేస్టింగ్స్)
100. 1775 - 1818 మధ్య ఆంగ్లేయులకు, మహారాష్ట్రులకు మధ్య ఎన్ని యుద్ధాలు జరిగినాయి ? (3)
101. నేపాల్ యుద్ధం లేక గూర్ఖా యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ.1814 - 16లో పృథ్వీ నారాయణ నాయకత్వంలోని గూర్ఖాలకు - ఆంగ్లేయులకు)
102. సగాలీ సంధి ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ? (క్రీ.శ. 1816లో ఆంగ్లేయులకు గూర్ఖాలకు మధ్య)
103. పిండారులనే దారి దోపిడి దొంగల నణచిన గవర్నర్ జనరల్ ఎవరు ? (మార్క్వస్ ఆఫ్ హేస్టింగ్స్)
104. పఠానుల బెడద నుండి భారత దేశాన్ని రక్షించింది ఎవరు? (హేస్టింగ్స్)
105. థగ్గులను దారి దోపిడి దొంగలను అణచింది ఎవరు? (విలియం బెంటింక్)
106. బ్రిటీష్ సామ్రాజ్యానికి స్వదేశీ సంస్థానాలు చేర్చి సామ్రాజ్య విస్తరణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన వాడెవరు ? (డల్హౌసీ)

107. డల్హౌసీ ప్రవేశపెట్టిన సిద్ధాంతమేది ? (రాజ్య సంక్రమణ సిద్ధాంతం)
108. భారత దేశంలో తంతి తపాలా పద్ధతి, ఏ గవర్నర్ జనరల్ కాలంలో ప్రవేశపెట్టబడినది ? (డల్హౌసి)
109. భారత దేశంలో మొదటి రైలు మార్గం ఎప్పుడు ? ఎక్కడ నుండి ఎక్కడకు ఎవరి కాలంలో వేయబడింది ?
(క్రీ.శ. 1853 లో బొంబాయి నుండి థానాకు డల్హౌసీ కాలంలో)
110. బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టింది ఎవరు? (మార్క్వస్ ఆఫ్ హేస్టింగ్స్)
111. భారత దేశంలో ఆంగ్లభాష రాజభాష ఎప్పుడు అయినది ? ఎవరు చేశారు ? (క్రీ.శ. 1835 మార్చి 7 విలియం బెంటింక్)
112. సతీసహగమనమును ఎవరు, ఎప్పుడు నిషేధించిరి ? (క్రీ.శ. 1829లో విలియం బెంటింక్)
113. ఏ బ్రిటీష్ గవర్నరు జనరల్ కాలంలో ఇంగ్లండు, ఇండియాల మధ్య ప్రప్రథమంగా పొగ ఓడలు ప్రవేశపెట్టబడినవి?
(విలియం బెంటింక్)
114. సతీ సహగమన నిషేధం ప్రవేశపెట్టటంలో బెంటింక్‌కు సహకరించిన భారతీయుడు ఎవరు? (రాజా రామమోహన రాయ్)
115. భారతదేశంలో ఆంగ్లభాషను ప్రవేశపెట్టటానికి విలియం బెంటింక్‌కు సహకరించిన ఆంగ్లేయుడు ఎవరు?(లార్డ్ మెకాలే)
116. బొంబాయి, కలకత్తా, మద్రాసు విశ్వ విద్యాలయాలు ఎవరి కాలంలో స్థాపించబడినవి ? (డల్హౌసీ)
117. ‘ రాజస్థాన్ కథావళి’ రచించింది ఎవరు ? (కర్నల్ టాడ్)
118. ‘మధ్య ఇండియా గాథలు ’ రచించింది ఎవరు ? (మాల్కామ్)
119. శిక్కులకు జాతీయ రాజ్యం నిర్మించి పంజాబు సింహంగా పేరుపొందింది ఎవరు ? (రంజిత్ సింగ్)
120. రెగ్యులేటింగ్ చట్టం ఎప్పుడు ప్రవేశపెట్టబడింది ? (క్రీ.శ. 1773)
121. రెగ్యులేటింగ్ చట్టం ప్రాముఖ్యత ఏమిటి ? (కంపెనీ రాజ్యం క్రమబద్దం చేయబడింది)
122. పిట్ ఇండియా చట్టం ఎప్పుడు చేయబడింది ? (క్రీ.శ. 1784లో)
123. చార్టర్ చట్టము లెన్ని ? అవి ఏ సంవత్సరాలలో చేయబడినవి ? (నాలుగు 1793, 1813, 1833,1853)
124. మొదటి శిక్కు యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1845లో లాల్ సింగ్, తేజ్ సింగ్ నాయకత్వంలోని శిక్కులకు, ఆంగ్లేయులకు)
125. మొదటి శిక్కు యుద్ధ సమయంలో బ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ? (హార్డింజ్)
126. రెండవ శిక్కు యుద్ధం ఎప్పుడు,ఎవరెవరి మధ్య జరిగింది ? (క్రీ.శ. 1849 లో శిక్కులకు, ఆంగ్లేయులకు)
127 రెండవ శిక్కు యుద్ధ సమయంలోబ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ? (డల్హౌసీ)
128. మొదటి ఆఫ్ఘన్ యద్ధ ఎప్పుడు,ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1838 - 42 మధ్య, ఆఫ్ఘన్ రాజైన దోస్త్ మహ్మద్‌కు - ఆంగ్లేయులకు)
129. రెండవ ఆఫ్ఘన్ యుద్ధం ఎప్పుడు , ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1878 లో ఆఫ్ఘన్ రాజైన షేర్ ఆలీకి - ఆంగ్లేయులకు)
130. మొదటి, రెండవ ఆఫ్ఘన్ యుద్ధ సమయంలోబ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ? (లిట్టన్)
131. మూడవ ఆఫ్ఘన్ యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1919లో ఆఫ్ఘన్ రాజైన హబీబుల్లాకు - (ఆంగ్లేయులకు)
132. మూడవ ఆఫ్ఘన్ యుద్ధ సమయంలో బ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ? (మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్)
133. మొదటి బర్మా యుద్ధ ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ.1824 - 26 మధ్య, బర్మా చక్రవర్తి పాగ్విదోవాకు, ఆంగ్లేయులకు అమ్‌హరెస్ట్)
134. రెండవ బర్మా యుద్ధం ఎప్పుడు ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1852లో బర్మా రాజైన ధెరావడేకి - ఆంగ్లేయులకు (డల్హౌసీ)
135. మూడవ బర్మా యుద్ధం ఎప్పుడు, ఎవరెవరికి జరిగింది ?
(క్రీ.శ. 1886 - 1897 మధ్య, బర్మా రాజైన థీబాకు, ఆంగ్లేయులకు (డఫ్రిన్)

16. భారత జాతీయోద్యమము (క్రీ.శ. 1857 - 1947)

1. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం (లేక) సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ. 1857లో)
2. సిపాయిల తిరుగుబాటు ఎక్కడ ప్రారంభమైంది ? (మీరట్‌లో)
3. సిపాయిల తిరుగుబాటు సమయంలో బ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ? (లార్డ్ కానింగ్)
4. సిపాయిల తిరుగుబాటుకు గల రాజకీయ కారణం ఏది ? (డల్హౌసీ అనుసరించిన దురాక్రమణ విధానం)
5. సిపాయిల తిరుగుబాటుకు గల ఆర్థిక కారణం ఏమి ? (బ్రిటీష్ వారి నూతన ఆర్థికవిధానం)
6. సిపాయిల తిరుగుబాటుకు గల సాంఘిక కారణం ఏది ? (హైందవ సాంఘిక వ్యవస్థను ఖండించుట)
7. సిపాయిల తిరుగుబాటుకు గల సైనిక కారణం ఏమి ? (ఇండియా , ఐరోపా సైనికుల మధ్య ఉన్న తారతమ్యం)
8. సిపాయిల తిరుగుబాటు సమయంలో ఢిల్లీ ముట్టడిలో ఆంగ్లేయులు సాగించిన దారుణ హింసాకాండను వర్ణించిన ఉర్దూ కవి ఎవరు ? (గాలిబ్)
9. సిపాయిల తిరుగుబాటుకు కాన్పూర్‌లో ఎవరు నాయకత్వం వహించారు? (నానాసాహెబ్)
10. సిపాయిల తిరుగుబాటుకు అయోధ్యలో నాయకత్వం వహించింది ఎవరు? (రాణీబేగం హజ్రత్‌మల్ - బాలాసాహెబ్)
11. సిపాయిల తిరుగుబాటుకు ఝాన్సీలో నాయకత్వం వహించింది ఎవరు ? (ఝాన్సీ లక్ష్మీబాయి)
12. మధ్య ఇండియాలో సిపాయిల తిరుగుబాటుకు నాయకత్వం వహించిన దెవరు? (తాంతియాతోపే)
13. సిపాయిల తిరుగుబాటు కాలంలో ఢిల్లీ సైనికులు ఎవర్ని పాదుషాగా ప్రకటించారు ? (మొగల్ చక్రవర్తి రెండో బహదూర్ షాను)
14. సిపాయిల తిరుగుబాటు ఫలితంగా 1958లో బ్రిటీష్ పార్లమెంటు ఆమోదించిన చట్టం ఏది ? (ఆక్ట్ ఫర్ బెటర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా)
15. సిపాయిల తిరుగుబాటును అణచివేయడంలో ప్రముఖపాత్ర వహించిన బ్రిటీష్ సేనానులు ఎవరు? (సర్ జేమ్స్, అవుట్రామ్, హ్యావ్‌లాక్, నికల్‌సన్, నెయిల్‌లారెన్స్, సర్ రోజ్‌వుడ్)
16. సిపాయిల తిరుగుబాటు అనంతరం చేయబడిన భారత ప్రభుత్వ చట్టమేది? (1858 భారత ప్రభుత్వ చట్టం)
17. విక్టోరియా మహారాణి ప్రకటన ఎప్పుడు వెలువడింది ? (క్రీ.శ. 1858 నవంబరు 1)
18. విక్టోరియా మహారాణి ప్రకటనను ఎవరు ఎక్కడ చదివారు ? (లార్డ్ కానింగ్ - అలహాబాద్‌లో)
19. భారతదేశపు మొట్ట మొదటి బ్రిటీష్ రాజప్రతినిధి (వైశ్రాయ్) ఎవరు ? (లార్డు కానింగ్)
20. ఈస్టిండియా కంపెనీ పాలన ఏ తిరుగుబాటుతో అంతమైంది ? (సిపాయిల తిరుగుబాటు)
21. భారత ప్రభుత్వ వ్యవహారాలకు బాధ్యత వహించే బ్రిటీష్ ప్రభుత్వ విధానాన్ని ఏమందురు ? (గృహ ప్రభుత్వం)
22. కార్యనిర్వాహక శాఖ నుంచి శాసన నిర్మాణశాఖను వేరు చేసిన చట్టం ఏది? (1861 శాసన సభల చట్టం)
23. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్సు, బోర్డు ఆఫ్ కంట్రోలు ఏ చట్టం రాకతో రద్దయినవి? (1858 భారత ప్రభుత్వ చట్టం)
24. గవర్నర్ జనరల్ అధికారాలను విస్తృతం చేసిన చట్టం ఏది ? (1870 చట్టం)
25. బెంగాల్ గవర్నర్ జనరల్ , ఇండియా గవర్నర్ జనరల్‌గా మారింది ఏ చట్టం వల్ల ? అలా మారిన మొదటి గవర్నరు జనరల్ ఎవరు.? (1833 చార్టరు చట్టం, విలియం బెంటింక్)
26. గవర్నరు జనరల్ సలహా సంఘంలో న్యాయసభ్యుడు ఏ చట్టం వల్ల నియమింపబడ్డాడు ? అలా నియమింపబడిన మొదటి న్యాయ సభ్యుడు ఎవరు ?(క్రీ.శ. 1833 చార్టరు చట్టం వల్ల, లార్డ్ మెకాలే)
27. బ్రిటీష్ గవర్నర్ జనరల్, బ్రిటీష్ రాజప్రతినిధిగా ఏ చట్టం వల్ల మారాడు? (1858 భారత ప్రభుత్వ చట్టం)

28. మనదేశంలో తొలిసారిగా ఏ బ్రిటీష్ గవర్నరు జనరల్ కాలంలో జనాభా లెక్కల సేకరణ జరిగింది ? (లార్డు మేయో - 1871లో)

29. కార్మికుల సంక్షేమం కోసం మనదేశంలో కర్మాగార చట్టం ప్రప్రథమంగా ఎప్పుడు చేయబడింది? అప్పుడు రాజప్రతినిధి ఎవరు? (క్రీ.శ. 1881లో, లార్డు రిప్పన్)

30. భారత పౌర ఉద్యోగ చట్టం ఎప్పుడు చేయబడింది ? (క్రీ.శ. 1862లో)

31. చట్ట బద్ధ ఉద్యోగ వ్యవస్థను ఎప్పుడు ప్రవేశ పెట్టారు? (క్రీ.శ. 1879లో)

32. ఎర్ర సముద్రం గుండా కేబుల్ ద్వారా ఇంగ్లండ్‌కు వార్తలు పంపే సౌకర్యం తొలిసారిగా ఏ బ్రిటీష్ రాజప్రతినిధి కాలంలో ఏర్పడింది. (లార్డు మేయో)

33. మనదేశంలో పౌర ధర్మశాస్త్రాన్ని ఎప్పుడు ప్రచురించారు ? (క్రీ.శ. 1858లో)

34. మనదేశంలో నేర ధర్మశాస్త్రాన్ని ఎప్పుడు ప్రచురించారు ? (క్రీ.శ. 1860లో)

35. భారతదేశంలో స్థానిక స్వపరిపాలన చట్టాలు ఎప్పుడు చేయబడినవి? (కీ.శ. 1880 - 84)

36. మనదేశంలో స్థానిక పరిపాలనా పితామహుడు ఎవరు? (లార్డు రిప్పన్)

37. భారతీయ మేజిస్ట్రేట్‌కు యూరోపియన్ నిందితులను విచారించటానికి అధికారాన్నిచ్చే బిల్లు ఏది ? (ఇల్బర్టు బిల్లు)

38. ఇల్బర్టు బిల్లును ఎవరు ప్రవేశపెట్టారు ? (లార్డు రిప్పన్)

39. 'ఇల్బర్టు బిల్లు'ను ఎవరు రూపొందించారు ?(గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలోని న్యాయశాఖ సభ్యుడైన ఇల్బర్టు)

40. దేనికి నిరసనగా లార్డ్ రిప్పన్ తన పదవికి రాజీనామా చేశాడు ? (ఇల్బర్టు బిల్లు సవరణకు నిరసనగా)

41. రెండో కర్మాగార చట్టం ఏ గవర్నర్ జనరల్ కాలంలో అమలులోకి వచ్చినది? (లార్డు లాన్స్‌డౌన్)

42. భారతదేశంలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఎప్పుడు నెలకొల్పబడింది? (క్రీ.శ. 1866లో లార్డ్ డఫ్రిన్)

43. ఏ బ్రిటీష్ రాజప్రతినిధి పాలనా కాలం 'కమీషన్ల కాలం' గా పిలువబడింది? (లార్డు కర్జన్)

44. 'రైతబాంధవుడు' అని పేరు పొందిన వైస్రాయ్ ఎవరు.? (లార్డు కర్జన్)

45. ' Do Quick Viceroy 'గా పేరొందిన వైశ్రాయ్ ఎవరు ? (లార్డు కర్జన్)

46. భారతదేశంలో ప్రత్యేక పురావస్తు శాఖను ఏర్పాటు చేసిన వైశ్రాయ్ ఎవరు? (లార్డు కర్జన్)

47. భారత దేశంలో పురావస్తుశాఖ మొట్టమొదటి డైరెక్టర్ జనరల్ ఎవరు? (సర్ జాన్ మార్షల్)

48. బెంగాల్ భూమిశిస్తు చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు ? (క్రీ.శ. 1859)

49. పూనాలో వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఎప్పుడు స్థాపించబడింది ? (క్రీ.శ. 1901)

50. మనదేశంలో ఆధునిక విద్య ప్రవేశపెట్టడానికి ఎవరు సూచన చేశారు ? (లార్డు మెకాలే)

51. మనదేశంలో ఆధునిక విద్యను ప్రవేశపెట్టినది ఎవరు? (విలియంబెంటింక్)

52. దేశ భాషా పత్రికల చట్టాన్ని అమలు జరిపిన గవర్నర్ జనరల్ ఎవరు? (లార్డు లిట్టన్)

53. 1862లో స్వదేశ సంస్థానాదిపతులు బ్రిటీష్ రాజ్యాధిపతి సామంతులని ప్రకటించిన దెవరు ? (లార్డు కానింగ్)

54. విక్టోరియారాణి 'భారత చక్రవర్తి'ని అనే బిరుదు ధరించినదెప్పుడు ? (క్రీ.శ. 1877లో)

55. స్వదేశ సంస్థానాలు ఆంతరంగిక వ్యవహారాలలో చురుకుగా జోక్యం చేసుకొన్నదెవరు? (లార్డు లాన్స్‌డౌన్)

56. శాశ్వత కౌలు పద్ధతి ద్వారా నిజామ్ నుంచి బీరార్ ప్రాంతాన్ని వేరు చేసి బ్రిటీష్ పాలిత ప్రాంతాలలో విలీనం చేసినదెవరు? (లార్డు కర్జన్)

57. ఆఫ్ఘనిస్థాన్ - పాకిస్తాన్ మధ్య నున్న ' డ్యూరాండ్ సరిహద్దు రేఖ ' ఎప్పుడు ఏ రాజ ప్రతినిధి కాలంలో నిర్ణయించబడింది ? (క్రీ.శ. 1892, లార్డు లాన్‌డౌన్)

58. చైనా - భారతదేశం మధ్య నున్న మెక్‌మోహన్ సరిహద్దు రేఖ ఎప్పుడు, ఏ రాజ ప్రతినిధి కాలంలో నిర్ణయింపబడింది? (లార్డు రెండవ హర్డింజ్)

59. వహాబీ తిరుగుబాటును అణచివేసినదెవరు ? (మొదటి ఎల్జిన్)

60. గడతేరిన ఉపేక్షావిధానం లేదా కుశలస్తబ్ద విధానం అనుసరించిన దెవరు? (జాన్ లారెన్స్)

61. భూటాన్ ను ఆక్రమించిన గవర్నర్ జనరల్ ఎవరు ? (జాన్ లారెన్స్)
62. బ్రిటీష్ ఇండియా, భూటాన్‌ల మధ్య జరిగిన సంధి ఏది ? (సించులా సంధి)
63. భారతదేశంలో తొలిసారిగా సి.ఐ.డి. లను ప్రవేశపెట్టినదెవరు? (లార్డు కర్జన్)
64. విశ్వ విద్యాలయాల చట్టాన్ని రూపొందించిన దెవరు? (లార్డు కర్జన్)
65. బెంగాల్ ను విభజించిన బ్రిటీష్ రాజ ప్రతినిధి ఎవరు? (లార్డు కర్జన్)
66. బెంగాల్ విభజన ఎప్పుడు జరిగింది ? (క్రీ.శ. 1905)
67. బెంగాలులోని 'పూసా' ఇంపీరియల్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పింది ఎవరు ? (లార్డు కర్జన్)
68. ప్రత్యేక రైల్వే బోర్డు ఎవరి కాలంలో నెలకొల్పబడింది ? (లార్డు కర్జన్)
69. అఖిల భారత ముస్లింలీగ్ స్థాపన ఎప్పుడు జరిగినది ? (క్రీ.శ. 1906లో)
70. మింటోమార్లే సంస్కరణలు ఎప్పుడు ప్రవేశ పెట్టబడినవి ? (క్రీ.శ. 1909లో)
71. భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పుడు ఆవిర్భవించింది ? (క్రీ.శ. 1885లో)
72. జాతీయ కాంగ్రెసును, ముస్లింలను సంతృప్తి పరచడానికి బ్రిటీష్ ప్రభుత్వం 1909లో ప్రవేశపెట్టిన సంస్కరణ చట్టం ఏది (మింటోమార్లే సంస్కరణలు)
73. విభజించు పాలించు విధానానికి నాంది పల్కిన సంస్కరణలు ఏవి ? (మింటోమార్లే సంస్కరణలు)
74. కలకత్తా నగరం ఏఏ గ్రామాల కలయిక వలన ఏర్పడింది ? (సుతమతి, కాశీ ఘట్టం, గోవిందపూర్‌లు)
75. భారతదేశ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి ఎప్పుడు, ఏ రాజప్రతినిధి కాలంలో మార్చబడింది ? (క్రీ.శ. 1911 లార్డు రెండవ హార్డింజ్)
76. కేంద్ర వ్యవసాయ శాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు ? (క్రీ.శ. 1906లో)
77. దేశ వ్యవసాయాభివృద్దికి అనేక ముఖ్య సూచనలు చేసిన లార్డ్‌లిన్‌బిర్‌గో కమీషన్ ఎప్పుడు నియమించబడింది. (క్రీ.శ. 1923 లో)
78. మింటో మార్లే సంస్కరణలకు గల మరో పేరేమిటి ? (1909 శాసన సభల చట్టం)
79. ఇంగ్లండు చక్రవర్తి ఐదవ జార్జి భారతదేశాన్ని ఎప్పుడు సందర్శించాడు ? నాటి బ్రిటీష్ రాజ ప్రతినిధి ఎవరు. ? (క్రీ.శ. 1911, లార్డు రెండవ హార్డింజ్)
80. ఢిల్లీలోని ఇండియా గేటు ఎందుకు నిర్మించబడింది ? (మొదటి ప్రపంచ యుద్ధ మృత వీరుల స్మారక చిహ్నంగా)
81. ప్రథమ ప్రపంచ యుద్ధ కాలంలో బ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు? (లార్డ్ ఛెమ్స్‌ఫర్డ్)
82. మాంటేగు - ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు దేనికి సంబంధించినవి ? (నూతన రాజ్యాంగ సంస్కరణలు)
83. మాంటేగు - ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు ఎప్పుడు ప్రవేశపెట్టబడినవి ? (క్రీ.శ. 1919)
